



# వుదయం






హైదరాబాద్ | 13-12-2025 శనివారం | సంపుటి : 26 | సంచిక : 276 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | www.voodayam.com

Simultaneously Published from Hyderabad, Adilabad, Karimnagar, Khammam, Guntur & Warangal | Follow us on


## సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు

### నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

- శాశ్వత ప్రాతిపదికన నిర్మాణాలు
- జాతర నాటికి పూర్తి చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**వుదయం, మేడారం / హైదరాబాద్ బ్యూరో :** ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సమ్మక్క- సారలమ్మజాతర జనవరి నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతర కోసం శాశ్వత ప్రాతిపదికన విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ కెఎస్ శ్రీనివాసరాజుతో కలిసి శుక్రవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయ గద్దెల పునరుద్ధరణ అభివృద్ధి పనులను, దేవాలయ ప్రాంగణంలోని పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెల రాతి నిర్మాణాలను, ఆలయ ప్రాంగణ ఫ్లోరింగ్ పనులను, రాతి స్తంభాల స్థాపన నిర్మాణ పనులను,జంపన్న వాగు వద్ద పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు.

తొలుత సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద పూజుల చేశారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు మరో వందేళ్ల వరకు భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూసే విధంగా నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మేడారం దేవాలయం అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ జాతరకు గిరిజనులు, గిరిజనేతరులు దాదాపు కోటి మందికి పైగా హాజరవుతారని,


మిగతా 12లో




## సీఎం రేవంత్ రెడ్డితో అఖిలేష్ యాదవ్ భేటీ

హైదరాబాద్ : నగరానికి వచ్చిన ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో అఖిలేష్ యాదవ్‌తో భేటీ అయ్యారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయిలో రాజకీయ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేష్‌కు రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

### ప్రజావ్యతిరేకతకు నిలువెత్తుకు నిదర్శనం

# పంచాయతీ ఎన్నికలు

### పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ మొదలైంది : కేటీఆర్

### తెలంగాణలో బీజేపీకి స్థానం లేదు



కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు.

**వుదయం, హైదరాబాద్ :**

కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారని పార్టీ శ్రేణులకు కేటీఆర్ ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు చెప్పారు. తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి , తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు.

**పాలన పడకేసింది..** గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

### తెల్లవారక ముందే..

## అనంతలోకాలకు

- అల్లూరి జిల్లాలో ఘోర ప్రమాదం
- 9 మంది దుర్మరణం
- లోయలో పడిన ప్రైవేటు బస్సు..
- బాధితులకు పరిహారం
- రాష్ట్రపతి, ప్రధాని, ఎపి ముఖ్యమంత్రి తీవ్ర విచారం


12




### ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో

## సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్‌రావు




12


## పెరిగిన చలి తీవ్రత

తెలంగాణలో జిల్లాలకు ఎల్లో అలర్ట్




12


## రాజకీయాల్లో ఎత్తుపల్లాలు సహజం

### ఓటమి ద్వారే పునఃసమీక్షించుకునే అవకాశం

- గతంలో మేం కూడా చాలా తక్కువ సీట్లు
- తక్కువ సీట్లు గెలిచినా.. ప్రజలు మా వెంటే నిలిచారు
- కెటిఆర్ తో భేటీలో యూపి మాజీ సిఎం అఖిలేష్ యాదవ్



**వుదయం, హైదరాబాద్ :**


రాజకీయాల్లో జయాపజయాలు సహజమని, ఒక్కోసారి ప్రజలు మన పనితీరును, విధానాలను పునఃసమీక్షించుకునే అవకాశాన్ని ఓటమి ద్వారా కల్పిస్తారని అఖిలేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో తమ పార్టీ ప్రస్థానాన్ని ఉదహరిస్తూ.. "గతంలో మేం కూడా చాలా తక్కువ సీట్లు గెలిచాం. కానీ ప్రజలు మా వెంటే నిలిచారు. వారి మద్దతుతోనే నేడు యూపీలో బీజేపీని రెండో స్థానానికి నెట్టి, 37 మంది ఎంపీలతో లోక్‌సభలో బలంగా ఉన్నాం. ప్రజలు ఎప్పుడు ఎవరికి అండగా నిలబడతారో ఎవరూ ఊహించలేరు. ప్రజల వెంట ఉంటే వారే తమకు అవకాశాన్ని ఇస్తారన్నారు. కచ్చితంగా తెలంగాణలోనూ ప్రజల ఆలోచనలో మార్పు వస్తుందని ఆశిస్తున్నాం" అని అన్నారు.

**దేశానికి ప్రగతిశీల రాజకీయాలు అవసరం**

దేశంలో ప్రస్తుతం విభజన రాజకీయాలు నడుస్తున్నాయని, వాటికి స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని అఖిలేష్ పిలుపునిచ్చారు. రాజకీయాల్లో ప్రతికూలత పోవాలని, అభివృద్ధి, సానుకూల దృక్పథంతో కూడిన ప్రగతిశీల రాజకీయాలు రావాలని ఆకాంక్షించారు. తాము అదే విజన్‌తో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు.

**అఖిలేష్ మాకు స్ఫూర్తి: కేటీఆర్**

అంతకుముందు మాట్లాడిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, అఖిలేష్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికారు. శాసనసభ ఎన్నికల్లో అధికారం కోల్పోయినప్పటికీ, పార్లమెంటు ఎన్నికల్లో అద్భుత విజయం సాధించి దేశంలోనే మూడవ అతిపెద్ద పార్టీగా ఎస్పీని నిలబెట్టిన అఖిలేష్ తీరు తమకు స్ఫూర్తిదాయకమని కేటీఆర్ అన్నారు. అదే స్ఫూర్తితో బీఆర్ఎస్ కూడా బౌన్స్ బ్యాక్ అవుతుందని, మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మా పార్టీ నేతలు అఖిలేష్ గారికి సాధారణంగా స్వాగతం కలిపి ఆయనతో వివిధ అంశాల పైన చర్చించినట్లు కేటీఆర్ తెలిపారు.



### నేడు నగరానికి

## సాకర్ దిగ్గజం మెస్సీ

- నేడు 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి రానున్న అర్జెంటీనాఫుట్ బాల్ స్టార్
- టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలి: సీపీ
- 2500 మంది పోలీసులతో భద్రత
- 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు


12







### దమ్ముంటే నా ఆరోపణలకు

## సమాధానం ఇవ్వండి

- వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ
- జాగ్రత్త మాధవరం కృష్ణారావు.. చాలా చిన్న వ్యక్తి
- ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది
- పార్టీ నుంచి వెళ్లగొట్టారు.. కళ్లు చల్లబడలేదా?:
- జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్





12


### కేంద్ర హోం శాఖా మాజీ మంత్రి

## శివరాజ్ పాటిల్ కన్నుమూత

- సంతాపం తెలిపిన నరేంద్రమోడీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, పలువురు కేంద్రమంత్రులు
- విచారం వ్యక్తం చేసిన సిఎం రేవంత్ రెడ్డి




12


## విద్యార్థులకు అస్వస్థత

- మాదాపూర్ చందానాయక్ తండ ప్రభుత్వ పాఠశాలలో ఘటన
- మధ్యాహ్న భోజనం తిన్న 44 మంది విద్యార్థులకు అస్వస్థత


12




## వుదయం సంపాదకీయం

# గ్లోబల్ సమ్మిట్ దేశానికి మార్గదర్శకం!

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025 విజయవంతమైంది. ఫ్యూచర్ సిటీ వేదికగా జరిగిన ఈ సదస్సు రాష్ట్ర అభివృద్ధికి చిహ్నంగా నిలిచింది. ముఖ్యమంత్రి నేతృత్వంలో విడుదలైన 'తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ 2047' రాష్ట్రాభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ ప్రగతికి కూడా తోడ్పడనుంది. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థ ఎదగడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ 2047' నినాదంతో దూసుకుపోతోంది.. విద్య, యువతకు ఉపాధి, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, ఉద్యోగులకు భరోసా ఇలా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర సుస్థిర సమగ్ర అభివృద్ధికి తెలంగాణ విజన్ డాక్యుమెంట్లో ప్రత్యేక లక్ష్యాలను నిర్దేశించుకుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047తో వందేళ్లు పూర్తవుతాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. 2047లో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలంటే పరిశ్రమలు, వ్యవసాయం, సేవా రంగం పట్ల సమగ్రమైన ప్రణాళికలు అవసరం. ప్రస్తుత జీఎస్డీపీ రూ.16.41 లక్షల కోట్ల నుండి ట్రిలియన్ దిశగా, అక్కడి నుండి 3 ట్రిలియన్ దిశగా చేరు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం రంగాల వారీగా పెట్టుబడులను లక్ష్యంగా నిర్దేశించుకుంది. విజన్ డాక్యుమెంట్లో ఈ రంగాలను ప్రభుత్వం సెక్టార్ల వారీగా విభజించింది. ఈ డాక్యుమెంట్ను 4 లక్షల మంది ప్రజల సూచనలు, ఐఎస్బీ నిపుణులు, నీతి అయోగ్ సహకారంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ప్రణాళిక రూపొందింది. పారి శ్రామికాభివృద్ధికి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా మాన్యుఫ్యాక్చర్ హబ్లు, ఏరోస్పేస్, సెమికండక్టర్లు, గ్రీన్ హైడ్రోజన్ హబ్స్, లైఫ్ సైన్స్, రేడియల్ హైవేలు, విద్యుత్తు వాహనాల తయారీ అంటూ జిల్లాల వారీ సమతుల్య అభి వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు యువతకు ఉన్నత స్థాయి ఉద్యోగాల కోసం మానవ పెట్టుబడి, డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ రూపొందించింది. రెండు రోజుల పాటు జరిగిన ఈ గ్లోబల్ సమ్మిట్లో రూ.5,75,000 కోట్ల పెట్టుబడులకు ఎంవోయూలు కుదరడం తెలంగాణ అభివృద్ధి దిశగా గొప్ప అడుగు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక వసతులను అందిస్తూ ప్రభుత్వం నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ' ఈ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మారింది. ఐటీ రంగంలో ప్రముఖ కంపెనీలతో పాటు విద్యుత్, రియల్ ఎస్టేట్, పర్యాటకం, ఫార్మా, ఆటోమొబైల్, డేటా సెంటర్లు పెట్టుబడి పెట్టేందుకు భారీగా ముందు కొచ్చాయి. ఈ ఫ్యూచర్ సిటీలో వేల కోట్ల పెట్టుబడులతో పాటు ఎన్నో వేల ఉద్యోగ అవకాశాలు ఉండనున్నాయి. అలాగే ప్రభుత్వం ఈ సిటీలో పారిశ్రామిక అభివృద్ధితో పాటు పర్యావరణానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లాలో 30,000 ఎకరాల భారత్ ఫ్యూచర్ సిటీ కార్బన్ రహిత ప్రాంతంగా రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇక వ్యవసాయంలో అధికోత్పత్తి, ఆహార ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు రైతు సంఘాలు, గిడ్డంగులు, మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నారు. దాంతో పాటు సంక్షేమం, సామాజిక న్యాయానికి ప్రాధాన్యత ఇచ్చారు. వచ్చే ఐదేళ్లలో మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.1 లక్ష కోట్ల రుణాలు, 60 ఏళ్ల వారికి ఆరోగ్యం అందుతుంది. ఇక ప్రజారోగ్యానికి రూ.30,000 కోట్లు కేటాయించనున్నారు. మరోవైపు విద్యా వ్యవస్థలో అప్రెంటిషిప్ విధానం తీసుకొచ్చి తెలంగాణ స్కిల్ మిషన్, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో యువతకు అవకాశాలు మెరుగుపర్చేందుకు విజన్ డాక్యుమెంట్లో ప్రాధాన్యతిచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ కేంద్రకంగా జరిగినప్పటికీ హైదరాబాద్ సాంకేతిక కేంద్రంగా మారుతూ పరిసర జిల్లాలకు కూడా విస్తరిస్తోంది. అభివృద్ధిని కేవలం గ్రేటర్కు మాత్రమే పరిమితం చేయకుండా జహీరాబాద్, నిజామాబాద్, కాకతీయ టెక్స్టైల్ పార్క్, కొడంగల్ క్లస్టర్లతో ప్రాంతీయ అభివృద్ధికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రులు, అధికారుల కృషితో ఈ సమ్మిట్ విజయవంతంగా ముగిసి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రాంగణాన్ని సందర్శించడానికి ప్రభుత్వం మూడు రోజుల పాటు అవకాశం కల్పించింది. గ్లోబల్ సమ్మిట్కు ఊహించిన దానికంటే భారీ స్పందన రావడంతో తెలంగాణ 'అన్స్టాపబుల్', 'అన్బీటబుల్'గా మారడం ఖాయం. తెలంగాణ ప్రభుత్వ సంకల్పం, ప్రజల సహకారంతో వికసిత్

## ఇండిగో గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు




ఇటీవల ఇండిగో విమానాల సంఘటన భారతదేశంలో ప్రపంచీకరణ, పెట్టుబడిదారీ వర్గం పాలక వ్యవస్థల పనితీరుపై అనేక ప్రశ్నలను మరోసారి లేవనెత్తింది. గత దశాబ్దాలలో ప్రయాణీకులు ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదు. లగేజీ కౌంటర్లలో లగేజీని అప్పగించిన తర్వాత కూడా ఫ్లైట్లు రద్దు కావడం, ఆపై ప్రయాణీకు లకు తమ లగేజీ దొరక్కపోవడం లాంటి సంఘటనలు ప్రజలకు నోట్ల రద్దు నాటి అస్తవ్యస్తతను మరోసారి గుర్తు చేశాయి. ఎక్కడి వారు అక్కడే గప్చుప్ అయ్యే పరిస్థితి దాపురించింది. ఇది కేవలం ఒక్క విమాన సంస్థ వైఫల్యం అని గానీ, ప్రస్తుత పాలకవర్గం గత విధానాలపై నింద వేసి తప్పించుకు నేంత చిందనే చర్చ కొనసాగుతుంది.

అయితే ఎల్ఐసీ ఆ విమర్శను తిప్పికొట్టినప్పటికీ, ప్రజల మెదళ్లలో సందేహాలు లేకపోలేదు. జియో ఉచిత సేవలతో టెలిఫోన్ రంగం ఒకటి రెండు సంస్థల చేతుల్లోకి వెళ్లినట్టుగానే, 'పెద్ద చేప చిన్న చేపను తినేసే' గుత్తాధిపత్యం ప్రతి రంగంలోనూ మొదలైంది. చివరకు లేబర్ కోడ్లలో మార్పులతో మొత్తం పారిశ్రామిక వాతావరణం కూడా పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మారబోతోంది. శ్రమ దోపిడీ ఏ స్థాయిలో కొనసాగించినా సరే, శ్రామికుడిని 12 గంటలు పని స్థలాల్లో పనిచేయించినా సరే సమ్మెలను అంగీకరించేది లేదనే పరిస్థితి మెల్లమెల్లగా శిలాశాసనం కాబోతుందా? అనే ప్రశ్న కార్మికుల్లో మెదులుతూనే ఉంది.. నేడు విమాన

ధనవంతులు, మధ్యతరగతి వర్గం ప్రయాణం చేసే విమానాల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పుడు, రైల్వేల వంటి సాధారణ ప్రజలు ప్రయాణించే సంస్థలనైనా, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, లేదా పబ్లిక్ సెక్టార్ ఇన్సూరెన్స్ కంపెనీలనైనా ఇలాంటి ప్రైవేటు సంస్థలకు పూర్తిగా అప్పగిస్తే, పరిస్థితులు ఇంకా ఎంత దారుణంగా ఉంటాయో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సర్వీసైనా ప్రైవేటీకరణ అయిన వెంటనే అది ఉన్నతంగా మారిపోతుందని నాయకులు భారత ప్రజల చెవుల్లో పూలు పెడుతుంటారు. ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగించిందనే చర్చ కొనసాగుతుంది.లగేజీ కౌంటర్లలో లగేజీని అప్పగించిన తర్వాత కూడా ఫ్లైట్లు రద్దు కావడం, ఆపై ప్రయాణీకులకు తమ లగేజీ దొరక్కపోవడం లాంటి సంఘటనలు ప్రజలకు నోట్ల రద్దు నాటి అస్తవ్యస్తతను మరోసారి గుర్తు చేశాయి ఆ తర్వాత డిసెంబర్ 6న 1600 ఫ్లైట్లు, డిసెంబర్ 7న 850 ఫ్లైట్లను రద్దు చేయడం చూస్తే, ఇంతటి అధిక స్థాయిలో సర్వీస్ లోపాలు, నియంత్రణలో వైఫల్యాలు భారత ప్రజలు గతంలో ఎప్పుడూ విన్నది లేదు.

తేలికైన సమస్య కాదు. ఒక్క నవం

ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగించిందనే చర్చ కొనసాగుతుంది.

బర్లోనే దాదాపు 900 కంటే ఎక్కువ విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఆ తర్వాత డిసెంబర్ 6న 1600 ఫ్లైట్లు, డిసెంబర్ 7న 850 ఫ్లైట్లను రద్దు చేయడం చూస్తే, ఇంతటి అధిక స్థాయిలో సర్వీస్ లోపాలు, నియంత్రణలో వైఫల్యాలు భారత ప్రజలు గతంలో ఎప్పుడూ విన్నది లేదు. సాధారణ ప్రజలు, మధ్యతరగతి ఇప్పటికే భారతీయ రైల్వేలపై ఆశలు వదులుకున్నారు. గత బాలసోర్ రైలు సంఘటన గాయం ఇంకా ప్రజల జ్ఞాపకాల నుండి చెరిగి పోలేదు. రైల్వే సేవలలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత దిగువ స్థాయిలో ఉన్నాయనేది ప్రయాణీకులందరికీ అనుభ వమే. ఒక్కొక్క సేవను కార్పొరేట్ కాంట్రాక్టుల గుప్పెట్లో పెట్టిన తర్వాత రైల్వే సేవలు మరింత దారుణంగా మారిపోయాయి. రైలు బోగీల్లో

కంపుకొట్టే దుర్గంధాన్ని భరించక తప్పని పరిస్థితి. దానికి తోడు గంటల కొద్దీ రైళ్ల ఆలస్యం వర్ణనాతీతం. తక్కువ జీతాలు తెచ్చుకునే కార్మికులకు రైల్వే తప్ప మరో మార్గం లేదు.. ఈ విపత్కర సంధి దశలో మధ్యతరగతి ప్రజలు, కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చి అయినా సరే, విమాన సేవల్ని కొనుగోలు చేయాలని ఆశించారు. ఒకప్పుడు ధనిక వర్గానికి మాత్రమే పరిమితమైన విమాన ప్రయాణాన్ని, ఇండిగో వంటి కంపెనీలు చవకగా అందించడంతో, రైల్వేలపై అసంతృప్తితో ఉన్న మధ్యతరగతి వర్గం విమానాలపై ఆధారపడటం మొదలుపెట్టింది. సరిగ్గా ఇదే సమయంలో, ఇలాంటి వర్గంతో భారతదేశంలో వ్యాపారం చేసి భారీ లాభాలను ఆర్జించవచ్చని భావించిన ఇండిగోకు మార్గం సుగమం అయింది. ఈ రెండు అంశాలు కలసి ఇండి

గోకు గోల్డెన్ ఏజ్ను అందించాయి.. 1990లో ప్రారంభమైన ప్రపంచీకరణతో, పాలకవర్గాలు దేశ ఆర్థిక విధానాలను పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మార్చడం మొదలుపెట్టాయి. ఇటీవల అది వేగం అందుకుంది. ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగిం


సేవల్లో దాదాపు 60 శాతం మార్కెట్ను ఒక్క ఇండిగో ఆక్రమించింది. విరామం లేకుండా రైళ్లను నడిపే పైలట్ల మాదిరిగానే, లాభాల వేటలో విమాన సర్వీస్ల లో కూడా పైలట్లకు సరైన విరామం కలిగించకుండా కార్పొరేట్లు సేవలందిస్తున్నట్టు తెలుస్తోంది. అందుకే ప్రభుత్వ సంస్థలు పైలట్లకు సరైన విరామం కలిగించడానికీ, ఇతర సేవల్లో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మార్పులు చేయడానికీ ప్రయత్నించడం హర్షించదగ్గ విషయం. అయితే, ఈ మార్పులకై కంపెనీలకు సంవత్సరం కంటే ఎక్కువ సమయం ఇచ్చినప్పటికీ, వారు ఆ సర్వీసులను అందించలేకపోవడం, దాంతో పాటు బుకింగ్లను తీసుకుంటూ

ప్రయాణికులను ఇబ్బంది పెట్టడం ఏ మాత్రం సమంజసం కాదు. సర్వీస్ అందించలేని పరిస్థితుల్లో బుకింగ్లను తీసుకోకూడదు. ఒకవేళ తీసుకున్నా, కనీసం రెండు రోజుల ముందు అయినా సరే రద్దు వార్తలను ప్రయాణికులకు అందించి ఉంటే, ఎయిర్పోర్ట్లో లగేజీలు జమ అయిన తర్వాత ఫ్లైట్లు అందకపోయే దారుణమైన పరిస్థితి తప్పేది. ధనవంతులు, మధ్యతరగతి వర్గం ప్రయాణం చేసే విమానాల పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నప్పుడు, రైల్వేల వంటి సాధారణ ప్రజలు ప్రయాణించే సంస్థలనైనా, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు, లేదా పబ్లిక్ సెక్టార్ ఇన్సూరెన్స్ కంపెనీలనైనా ఇలాంటి ప్రైవేటు సంస్థలకు పూర్తిగా అప్పగిస్తే, పరిస్థితులు ఇంకా ఎంత దారుణంగా ఉంటాయో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఏ సర్వీసైనా ప్రైవేటీకరణ అయిన వెంటనే అది ఉన్నతంగా మారిపోతుందని నాయకులు భారత ప్రజల చెవుల్లో పూలు పెడుతుంటారు.

భజనలో కూరుకుపోయిన కొంత భాగం మధ్యతరగతి వర్గం కూడా ఇదే భావించడం చూస్తున్నాం. కానీ, అది అన్ని వేళలా నిజం కాదని ఈరోజు ఇండిగో సంఘటన బహిర్గతం చేసింది. ప్రభుత్వాలను సైతం శాసించగలిగే స్థాయికి ఇలాంటి

గుత్తాధిపత్య సంస్థలు రాకముందే, ప్రభుత్వాలు ప్రజల కోణంలో ఆలోచించి, ప్రజలకు పనికొచ్చే ఆర్థిక విధానాలు అవలంబించగలిగితేనే, ఇలాంటి విపత్కర పరిణామాల నుండి ప్రజలకు విముక్తి లభిస్తుంది.

# స్వాతంత్ర్య సమరయోధుడు కె.ఎస్. శాస్త్రి



కొల్లూరు సత్యనారాయణ శాస్త్రి (కె.ఎస్.శాస్త్రి) ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు. గాంధీ సెంటర్ వ్యవస్థాపకుడు. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి నాటి స్వాతంత్ర్య పోరాట అగ్ర నేత లకు సన్నిహితులు. బులుసు, దువ్వూరి, దుర్గాబాయి వంటి వారితో కలిసి ఉద్యమాలలో పాల్గొన్నారు. ముఖ్యంగా ఆయన ''విశాఖ గాంధీ''గా సుపరిచితుడు. కొల్లూరు సత్యనారాయణశాస్త్రి తూర్పు గోదావరి జిల్లా లోని పెద్దాపురం లో నవంబరు 1922 లో జన్మించాడు. పాఠశాల విద్యను రాజమండ్రిలోనూ, కళాశాల విద్యను విజయనగరం లోనూ పూర్తిచేసాడు. ఆయన తండ్రి బ్రహ్మజీ రామశర్మ దేశభక్తుల కుటుంబానికి చెందినవాడు. బాల్యంలో శాస్త్రి ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల ప్రభావానికి లోనయ్యాడు. బాల్యం నుండే స్వాతంత్ర్యోద్యమాలలో పాల్గొన్నాడు. బులుసు సాంబమూర్తి, దుర్గాబాయి దేశ్ముఖ్, దువ్వూరి సుబ్బమ్మ వంటి వారితో తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించిన ఉద్యమాలలో కలసి పనిచేసాడు. ఆయన క్విట్ ఇండియా ఉద్యమంలో చేసిన పోరాట క్రమంలో కరండ్లీపూర్ క్యాంపు వద్ద నాలుగు మాసాలు జైలు శిక్ష అనుభవించాడు. తరువాత జైలు నుండి విడుదలై జనవరి 1944లో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ను స్థాపించాడు. దాని ఫలితంగా అయన గృహంపై పోలీసు రైడింగ్ జరిగి ఆ యూనియన్ నిషేధించబడింది. ఏప్రిల్ 1944 లో ఆయన స్టేట్ స్టూడెంట్స్ కాంగ్రెస్ ను స్థాపించారు. ఆయన మహాత్మా గాంధీ కంటే నేతాజీ సుభాష్ చంద్రబోస్ నే ఎక్కువగా ఇతర యువకుల వలెనే యిష్టపడే వాడు. కాలానుగుణంగా ఆయన మహాత్మాగాంధీ అహింసా పోరాటానికి దగ్గరయ్యాడు. పట్టుదల కలిగిన కాంగ్రెస్ సభ్యుల ప్రభావంతో ఆయన మార్క్సిజం పై దృష్టి సారించారు. కాంగ్రెస్ లో సోషలిస్టుగా మారారు. స్వాతంత్ర్యం తరువాత ఆయన జయప్రకాష్ నారాయణ యొక్క సోషలిస్టు ఉద్యమాలకు ప్రభావితుడైనారు. సామ్యవాదిగా ఆయన ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనేవారు. ఆయన ఆల్ ఇండియా ఎన్.ఎం.డి.సి వర్కర్స్ ఫెడరేషన్ కు 14 సంవత్సరాల పాటు జనరల్ సెక్రటరీగా పనిచేసారు. బొబ్బిలి సీతానగరం చక్కెర ఫాక్టరీ ఉదంతం మూలంగా ఆయన గ్రామీణ ప్రజానీకానికి దగ్గరయ్యాడు. ఆ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ అధ్వర్యంలోని నిజాం షుగర్స్ చే నడపబడి, ప్రైవేట్ వ్యక్తుల పరం చేయడానికి వ్యతిరేకంగా 14 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్షను చేపట్టాడు. ఆయన 1985 లో గాంధీ సెంటర్ స్థాపించడంతో గుర్తింపు పొందాడు. ఈ సంస్థ పేదరిక నిర్మూలన, గ్రామ స్వరాజ్యం, మత సామరస్యం పై వర్క్ షాపులు, సెమినార్లు నిర్వహించారు. సదరు సంస్థ ద్వారకా నగర్ లోని బాపూ భవన్ లో గాంధీజీ జీవితం, తత్వం పై అనేక పుస్తకాలతో కూడిన గ్రంథాలయాన్ని కూడా నిర్వహించడం జరిగింది. గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లబాయ్ పటేల్ లాంటి గొప్ప స్వాతంత్ర్య సమరయోధులతో ఆయనకు సాన్నిహిత్యం ఉండేది. వారితో కలిసి పని చేశారు. ముఖ్యంగా శాస్త్రిపై గాంధీ ప్రభావం ఎక్కువగా ఉంది. ఏం సాధించాలన్నా గాంధేయ మార్గమే శరణ్యమని ఆయన గట్టిగా నమ్మేవారు. జీవితాంతం అదే మార్గాన్ని ఆయన అనుసరించారు.

అదే మార్గంలో వెళ్లాలని అందరికీ చెప్పేవారు. ఆయన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు మద్దూరి అన్నపూర్ణయ్యకు స్వయాన బావమరిది. విశాఖ నగరంలో గాంధీ సెంటర్ వ్యవస్థాపక కార్యదర్శిగా 40 ఏళ్లుగా ఉన్నారు. వివిధ ట్రేడ్ యూనియన్లకు నాయకుడిగా వ్యవహరించారు. ఆయన 2016 డిసెంబరు 13 న తన 95వ యేట మరణించారు. రాజకీయాల్లో చెరగని ముద్ర తేల్ల లక్ష్మీకాంతమ్మ

రామ కిష్టయ్య సంగన భట్ల,

# ఖాదీ పరిశ్రమను కాపాడరా?

'మేక్ ఇన్ ఇండియా–మేడ్ ఇన్ ఇండియా, విదేశీ వద్దు–స్వదేశీ ముద్దు'' ఇదీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్లోగన్. బహిరంగ సభలు, మన్కీ బాత్ లాంటి వేదికలపై ఉత్సాహంగా, ఆకట్టుకునేలా ప్రసంగిస్తారు. మన ప్రధాని మాటలకు అర్థలు వేరులే.అన్నట్లుగా ఆచరణలో కనబడుతుంటుంది. ఇందుకు తెలంగాణలోని ఖాదీ వస్త్ర పరిశ్రమనే ఉదాహరణ. స్వాతంత్రానికి ముందు, ఆ తరువాత 2014 వరకు ఆదరణ లభించిన ఖాదీ పరిశ్రమ..నేడు మూసివేత దిశలో కొట్టుమిట్టాడుతోంది.

చాలాచోట్ల వస్త్ర పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆదరణ, ప్రోత్సాహకాలు లేక ఉత్పత్తులు సాగించలేని దుస్థితికి నెట్టవేయబడ్డాయి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో 1919లో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఖాదీ వస్త్ర పరిశ్రమకు 1948 వరకు మహాత్మా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఖాదీ పరిశ్రమకు అధ్యక్షులుగా ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (కేవీఐసీ), ఖాదీ బోర్డులు ఏర్పాడ్డాయి. వస్త్ర ఉత్పత్తితో గ్రామాల్లో ప్రారంభమైన కుటీర పరిశ్రమ ఇతర రంగాలకు విస్తరించింది. ఖాదీ కమీషన్ కిందనే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాడ్డాయి. వాటికి నలభైశాతం రాయితీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. బడా కార్పోరేట్, విదేశీ వస్త్ర పరిశ్రమలు ఏర్పాడ్డాక..చిన్న, మధ్య తరహా కుటీర వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఇందులో మొదటి వేటు ఖాదీ పరిశ్రమపైనే పడింది. నాణ్యమైన పత్తి నుండి దారంగా (చేతి ద్వారా స్పిన్నింగ్), ఆ తరువాత మగ్గం ద్వారా ఖద్దరు వస్త్రాన్ని ఉత్పత్తి చేసి ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు సాగించే వావిలాల, మెట్పల్లి ఖాదీ సంస్థలు..కార్పోరేట్ పరిశ్రమలతో పోటీ పడలేక, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లేక మూసివేత దశకు చేరుకున్నాయి.కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాలలోని ఖాదీ పరిశ్రమకు దేశ వ్యాప్త చరిత్ర ఉంది. ఈ ఖాదీ సంస్థకు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, మాజీ ఎంపీలు కెప్టెన్ లక్ష్మీకాంతారావు, వొడితెల రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే జనార్దన్ రెడ్డి అధ్యక్షులుగా వ్యవహరిం చారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ, పీవీ కూతురు వాణీదేవి ఛైర్పర్సన్గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇక్కడ ఉత్పత్తి అయిన జాతీయ జెండా ఎర్రకోటపై రెపరెపలాడేది. ఇక్కడి ఖద్దరు వస్త్రాలు ఇరత రాష్ట్రాల్లో ప్రాచుర్యం పొందేవి. గతంలో వేల సంఖ్యలో ఉన్న కార్మికులు..ఇప్పుడు కనీసం యాభై మంది కూడా పని చేయని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రస్తుతం ఈ ఖాదీ పరిశ్రమ మూసివేత దశలో ఉంది. రెండేండ్లుగా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన మార్కెటింగ్ డెవలప్మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) ఇతర నిధులు రావడం లేదని ఇక్కడి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్పల్లి ఖాదీ పరిశ్రమ కూడా బారీష్టాలు ఎదుర్కొంటుంది. స్పిన్నర్, వీవింగ్ కార్మికులకు చేతినిండా పని కల్పించలేని పరిస్థితులు నెలకొన్నాయి. జగిత్యాల జిల్లా మెట్పల్లి, పూడూరు..కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఆస్తులున్నాయి. ఖాదీ పరిశ్రమ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడంతో పూడూరులోని కొంత స్థలం విక్రయానికి పెట్టగా..అది వివాదానికి దారితీసింది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఖాదీ పరిశ్రమను పరిరక్షణకు, అభివృద్ధికి పట్టించుకునే దిక్కులేదు. ఆయా జిల్లా కేంద్రాల్లో పరిశ్రమల కేంద్రం ఉన్నప్పటికీ..ఇక్కడి అధికారులకు ఖాదీ పరిశ్రమపై కనీస అవగాహన లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం పథకాలు, ఇతర నిధులపై జిల్లా స్థాయి అధికారులతో పార్లమెంటు సభ్యులు దిశ సమావేశం నిర్వహిస్తారు. కరీంనగర్, నిజామాబాద్ పార్లమెంట్ల నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బండి సంజరు, ధర్మపురి అరవింద్ వారి పరిధుల్లోని ఖాదీ పరిశ్రమల గురించి ఇప్పటి వరకు పట్టించుకున్న దాఖలాలు లేవు.

వారి పరిధుల్లోని వావిలాల, మెట్పల్లి ఖాదీ పరిశ్రమలను సందర్శించి..కేంద్రం నుండి రావాల్సిన నిధులు, ప్రోత్సాహకాలను అందించేలా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తొలి అధ్యక్షులు మహాత్మా గాంధీ, వారి స్వదేశీ ఉద్యమస్ఫూర్తితో ఏర్పడ్డ వావిలాల, మెట్పల్లి ఖాదీ పరిశ్రమలను కాపాడుకోవాల్సిన అవసరం రాష్ట్ర కాంగ్రెస్ సర్కారుపై ఉంది.

# అలనాటి మేటి భావ కవి అప్పారావు



1921 ప్రాంతంలో ఆంధ్రపత్రిక, భారతికి సహాయ సంపాదకుడుగా పనిచేశాడు.1927 లో బెజవాడలో న్యాయవాద వృత్తి చేపట్టాడు.బసవరాజు అప్పారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో. అప్పారావు సరళ శైలిలో గీతాలు వ్రాస్తే, నండూరి జానపద శైలిలో గేయాలు వ్రాసేవాడు. అందుకే దేవులపల్లి "సుబ్బారావు పాట నిభృత సుందరం, అప్పారావు పాట నిసర్గ మనోహరం" అని అన్నాడు

. దేశాటన మన్నా, వినోద గోష్ఠియన్నా, కవిత్వమన్నా అప్పారావుకు ప్రీతి. అయన దర్శించని మహానగరముగాని, పుణ్యక్షేత్రముగాని లేదు. చవి చూడని సారస్వత విశేషమును గానరాదు. గొప్ప

తెలుగు వారికి అత్యంత ఇష్టమైన వంకాయ పై పద్యాలు పాటలు బహు తక్కువే."వంకాయ వంటి కూరయుపంకజముఖి సీతవంటి భామామణియున్ శంకరునివంటి దైవములం కాధిపు వైరివంటి రాజును గలడే"...వంకాయ కూర లాంటి కూర, సీత వంటి స్త్రీ, శంకరుని లాంటి దైవం, రాముని లాంటి రాజూ ఉన్నా? లేనే లేరని భావం. అంటే పోలిక చెప్పడానికి మరొక టి కాక వంకాయనే ఎంచుకున్నారంటే వంకాయ కూర అంత రుచిగా ఉంటుందని భావం కవిది."గుత్తి వంకాయ కూరోయ్ బావాకోరి వండినానోయ్ బావా గుత్తికూర లోపల నా వలపంతాకూరపె నానోయ్ బావా" జానపద బాణీలో తెలుగు వారికి ప్రియాతి ప్రియమైన గుత్తి వంకాయ కూర మీద ఈ వెర్రి పిల్ల పాట ఆ రోజులలో చాలా ప్రసిద్ధం. బందా కనకలింగేశ్వర రావు విలక్షణ మయిన గళంలో నుంచి జాలువారిన ఈ పాట ఆ రోజుల్లో తెలుగు వారి ప్రతీ నోటా నానేది.

అసంకల్పితంగా బహిర్గతం అయ్యేది.గుత్తి వంకాయ కూరోయ్ బావా ... అన్న పాటను రాసింది బసవరాజు అప్పారావు. దానిని పాడి, రికార్డుగా యిచ్చి ప్రచారం చేసింది: బందా కనక లింగేశ్వరరావు. ఇది నిజం చిత్రంలో కూడా నాగభూషణం, గుమ్మడి, షావుకారు జానకిలపై చిత్రీకరించగా కొన్ని మార్పులతో జిక్కి అలవోకగా జానపద బాణీలో పడింది. అలాగే సూరిబాబు పాడిన "కొల్లాయి గట్టితే నేమి? మా గాంధి మాలడై తిరిగితేనేమి?" అప్పట్లో ప్రతి గొంతుకలో మారుమ్రోగింది. దీనిని రాసింది కూడా బసవ రాజు అప్పారావే. ,"నన్నెవ్వరాపలేరీవేళ నా ధాటికోపలేరీ వేళ.. నోట పలికేదంత పాటగా మోగేను కోటివరహాలెత్తు కెత్తుగా తూగెను.. గుండు తా తా మంటు కొట్టినట్టుగ నేటి పండితులు తారెత్తి పరుగుచ్చుకోవాలి''.. ఇలా ఒక సుడిగాలిలా కవితావేశం కట్టలు తెంచుకునేది. తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియలు ప్రత్యేకతలను సంతరించుకాగా, భావ కవిత్వం కూడా ఒక ప్రత్యేక ప్రక్రియే. దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావు, బసవరాజు అప్పారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో. గురజాడ మరణం తర్వాత పాటగా మోగిన కవి అప్పారావు. కోయిల పాటలకు, గురజాడ తర్వాతి తక్షణ కవి బసవరాజు అప్పారావు. ''కోయిలా కోయిలా కూయబోకే, మామిడి చెట్టును అల్లుకున్నదీ మాధవి లతొకటీ, ఎద మెత్తనోట సొబగొందరా, రాబోకు రాబోకురా చందమామ''.. ఇలా జనం మెచ్చిన గీతాలకు ఊపిరిపోసిన కవి బసవరాజు. కేవలం ముప్పై తొమ్మిదేళ్లు మాత్రమే బతికి, అపార కవిత్వావేశంతో ఎలుగెత్తి పాటలు పాడి చెలరేగిన కవిత్వ జంఝా మారుతం బసవరాజు అప్పారావు."ప్రేమ ఇచ్చిన ప్రేమ వచ్చును, ప్రేమ కలుగక బతుకు చీకటి'' అని గురజాడ రాస్తే, 1920ల్లో ''ప్రేమకన్నను ఎక్కు/ వేముందిరా ఎల్ల/ కామ్య పదవులకన్న/ ప్రేమ ఎక్కువరా... ప్రేమించు సుఖముక్తై/ ప్రేమించు ముక్తికై/ ప్రేమించు ప్రేమకై/ ఏమింక వలయురా'' అని రాసింది అప్పటికి పాతికేళ్ల వయసులోని బసవజు అప్పారావు. భావ కవిగా, జాతీయ గీతాలు రాసిన కవిగా, సహాయ సంపాదకునిగా అలనాడు తెలుగు వారికి సుపరిచితుడైన

బసవరాజు అప్పారావు (1894–1933) ఆంధ్రనియోగి బ్రాహ్మణ కుటుంబీకు లైన, పిచ్చయ్యగారు వెంకమ్మలకు కృష్ణాజిల్లాలో బెజవాడ దగ్గరనున్న పటమట గ్రామంలో, 1894 డిసెంబర్ 13న జన్మించాడు. మేనమామలగు గోవిందరాజులవారి యింట పెరిగాడు.

మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో బి.ఏ. పాసైనాడు. 1916లో రాజ్యలక్ష్మమ్మని వివాహం చేసుకొన్నాడు. గాంధీ ఉద్యమంతో సంబంధం పెట్టుకొని, జాతీయ గీతాలు వ్రాశాడు. 1921 ప్రాంతంలో ఆంధ్రపత్రిక, భారతికి సహాయ సంపాదకుడుగా పనిచేశాడు.1927 లో బెజవాడలో న్యాయవాద వృత్తి చేపట్టాడు.బసవరాజు అప్పారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నండూరి సుబ్బారావులు "భావకవులు" అనబడే వారు ఆ కాలంలో. అప్పారావు సరళ శైలిలో గీతాలు వ్రాస్తే, నండూరి జానపద శైలిలో గేయాలు వ్రాసేవాడు. అందుకే దేవులపల్లి "సుబ్బారావు పాట నిభృత సుందరం, అప్పారావు పాట నిసర్గ మనోహరం" అని అన్నాడు. దేశాటన మన్నా, వినోద గోష్ఠియన్నా, కవిత్వమన్నా అప్పారావుకు ప్రీతి. అయన దర్శించని మహా నగరముగాని, పుణ్యక్షేత్రముగాని లేదు. చవి చూడని సారస్వత విశేషమును గానరాదు. గొప్ప విద్వాంసుడు, విజ్ఞాని, రసికుడు. అయన కవిత్వము భావగర్భితమై, ప్రేమ పూరితమై, హృదయ రంజకముగా ఉండెడిది. అప్పారావు విద్యావంతుడు, కవి, పత్రికా రచయిత, న్యాయవాది, సాహిత్య పరిశీలకుడు. కృష్ణశాస్త్రి మాటల్లో అయితే ''బసవరాజు మొట్టమొదటి భావకవి. అంతేకాదు, సాంఘిక సంస్కరణంతో కూడిన రాజకీయ సాహిత్యం రావడానికి జాతీయోద్యమం సందర్భం అయితే, తెలుగు సాహిత్యంలో ఆ అవసరానికి నిలబడిన కవి బసవరాజు అప్పారావు. నండూరి, కృష్ణశాస్త్రి కన్నా ముందరే కవిత్వ రచన మొదలు పెట్టింది బసవరాజు. 'కుతుబ్ మినార్' అని 1932లో ఢిల్లీలో రాసిన కవిత పాద సూచికలో 'భావకవి సమ్రాట్' అని తనను తానే సంబోధించు కున్నాడు.

అప్పారావు వాయు సందేశమను పద్య కావ్యమును రచించాడు. కాని వ్రాతప్రతి కనపడలేదు. అయన వచన రచనలలో ఆంధ్రకవిత్వ చరిత్ర అచ్చయినది. ఆంధ్రరత్న చరిత్రము, అరేబియన్ నైట్సు కథలు అచ్చుకాలేదు.

ఆయన భార్య రాజ్యలక్ష్మి సౌదామిని కలం పేరుతో కవితలు వెలువరించారు. ఆమె భర్త ప్రముఖ కవి బసవరాజు అప్పారావు సాంగత్యంలో కవిత్వం పట్ల ఆసక్తి పెంపొందించుకుని కవయిత్రిగా ఎదిగానని స్వయంగా చెప్పుకున్నారు. ఈ క్రమంలో ఆమె హృదయాన్ని కదిలించే కవితలు రాశారు. అప్పారావు – నేను పేరుతో ఆత్మకథ రచించారు. బసవరాజు అప్పారావు మరణానంతరం బెజవాడలోని అప్పారావు మెమోరియల్ కమిటీ వారు 1934 సంవత్సరంలో ముద్రించిన "బసవరాజు అప్పారావు గీతములు" పుస్తకంలో ప్రచురించ బడినవి.

అప్పారావు వ్రాసిన పాటలను గూడవల్లి రామబ్రహ్మం తన సినిమా "మాలపిల్ల"లో (1938) పరిచయం చేశాడు. సూరిబాబు పాడిన "కొల్లాయి గట్టితేనేమి? మా గాంధి మాలడై తిరిగితేనేమి?" అప్పట్లో ప్రతి గొంతుకలో మారుమ్రోగింది. కాంచనమాల సుందరమ్మలు పాడిన "నల్లవాడే గొల్లపిల్లవాడే" చాలా ప్రాచుర్యం పొందిన పాట. "గుత్తొంకాయ్ కూరోయ్ బావా, కూరి వండి నానోయ్ బావా" అనే పాటను బందా కనక లింగేశ్వర రావు పాడాడు. తాజ్మహల్ ను దర్శించి నప్పుడే, "మామిడి చెట్టును అల్లుకొన్నదీ మాధవీల తొకటి" అనే పాటను రాశాడు. ఆయన వ్రాసిన లలిత గీతాలను టంగుటూరి బాల మురళీ కృష్ణ, రావు బాల సరస్వతీ దేవి మధురంగా పాడారు. అప్పారావు 1933 జూన్ 20 న మరణించాడు.

## ఉగ్రవాద ఊడల్ని పెకిలించాల్సిందే!



భారతదేశ గుండెకాయ, ''రాజకీయ శక్తి కేంద్రం(పొలిటికల్ పవర్ సెంటర్)'' మన రాజధాని ఢిల్లీ మహానగరం. భరతమాత మెదడు వలె నిటారుగా, సగర్వంగా నిలుస్తున్నది ''దేశ వాణిజ్య కేంద్రం (ఫైనాన్సియల్ క్యాపిటల్)'' ముంబాయి మెగా సిటీ. దేశాన్ని అస్థిరపరచాలనే దుర్బుద్ధితో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలు మార్లు ఈ మహానగరాలపై బాంబు దాడులు జరపడం, ప్రాణ నష్టం జరగడం, భారత్ సత్వరమే స్పందించి ఉగ్ర మూకల మెదలు తెగ్గోయడం జరుగుతూనే ఉన్నది. బలహీనులైన ఉగ్రవాదులు చేపట్టే విధ్వంస రచనలతో ప్రపంచమే ప్రభావితం అవుతున్నది. భారత్లో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో అతి ప్రధానమైనదిగా 13 డిసెంబర్ 2001 రోజు భారత పార్లమెంట్ భవనంపై జరిపిన దాడిని గుర్తించాలి. ఈ బాంబు దాడిలో 09 మంది సైనికులు, పార్లమెంట్ సిబ్బందితో పాటు దాడిలో పాల్గొన్న ఐదుగురు ఉగ్రవాదులు ప్రాణాలు కోల్పోగా, 17 మంది గాయపడడం జరిగింది. మన దేశ గుండెను గాయపరచాలని చూస్తున్న ఐదుగురు ముష్కర మూకలను క్షణాల్లో భారత భద్రతా దళాలు మట్టుపెట్టడం జరిగినప్పటికీ, ఈ దుర్ఘటన మన పార్లమెంట్ చరిత్రలో ఒక చెరగని మరకగా మిగిలిపోయింది. గత దశాబ్ద కాలంగా భారత్లో ఉగ్ర మూకలు చేసిన బాంబు దాడుల్లో మార్చి 1993 ముంబాయిలో జరిపిన సీరియల్ బాంబు విస్ఫోటనాల్లో 250 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా దాదాపు 700 మంది గాయపడడం చూసాం. అనే విధంగా డిసెంబర్ 2000లో న్యూఢిల్లీ ఎర్ర కోట దాడిలో ముగ్గురు మరణించగా, ఆగష్టు 2003లో ముంబాయి బాంబు దాడుల్లో 50 మంది, అక్టోబర్ 2005లో ఢిల్లీ బాంబు దాడుల్లో 50 మంది, జూలై 2006లో ముంబాయి రైలు బాంబు దాడుల్లో 189 మంది, సెప్టెంబర్ 2008లో ఢిల్లీ బాంబు పేలుళ్లలో 25 మంది, నవంబర్ 2008లో ముంబాయి దాడుల్లో 174 మంది, జూలై 2011లో ముంచాయి బాంబు దాడుల్లో 20 మంది, 10 నవంబర్ 2025 రోజు ఢిల్లీ ఎర్ర కోట బాంబు పేలుళ్లలో 10 మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారు. 13 డిసెంబర్ 2001 రోజు పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్–ఏ–తైబా, జైష్–ఈ–మహమ్మదు ఉగ్ర సంస్థలకు చెందిన ఉగ్రవాదులు భారత పార్లమెంట్ దాడిలో ఐదుగురు ఉగ్రవాదులతో పాటు ఆరుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఇద్దరు పార్లమెంట్ సెక్యూరిటీ సిబ్బంది, ఒక తోటమాలి (మొత్తం 14 మంది) తమ ప్రాణాలను కోల్పోయారు. భారత గణతంత్ర ప్రభుత్వ అత్యున్నత శాసన సభ అయిన భారత పార్లమెంట్ భవనం రాజ్యసభ, లోకసభలతో కూడిన ద్విసభగా భరతమాతకు శాంతి సౌభాగ్యాలను అందించే సత్కార్యాలకు పునాదులు వేస్తున్నది.


భారత పార్లమెంట్ ప్రాంగణంలోకి నకిలీ గుర్తింపు స్టిక్కర్లు ధరించిన కారులో భద్రతను ఛేదించుకొని ఐదుగురు ఉగ్రవాదులు చొరబడడం జరిగింది. ఏకే–47 రైఫిల్స్, గ్రెనేడ్ లాంచర్లు, పిస్టల్స్, గ్రెనేడ్స్ లాంటి ఆయుధాలతో ప్రవేశించిన ఉగ్రవాదులు కాల్పులు జరపడం ప్రారంభించగా, సత్వరమే తేరుకున్న భద్రతా సిబ్బంది తగు రీతిలో స్పందించి ఆ ఐదుగురు ఉగ్ర ముష్కరులపై పైచేయి సాధించడంతో తీవ్ర పరిణామాలకు అడ్డుకట్ట పడింది. ఉగ్రవాదుల్లో ఒకరు ఆత్మాహుతి చొక్కా పేలి మరణించగా, మిగిలిన నలుగురు ఉగ్రవాదులు భద్రతా సిబ్బంది చేతుల్లో మరణించారు. ఈ దుర్ఘటనలో దాదాపు 17 మంది గాయపడ్డారు. పాకిస్థానీ ఐఎస్ఐ హింసాత్మక మార్గదర్శకత్వంలో జరిపిన ఉగ్రవాదుల దాడితో దేశ సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి చేసిన ఉగ్ర ప్రయత్నం విఫలం కావడం మరోసారి జరిగింది. ప్రత్యక్షంగా ఏమీ చేయలేని బలహీన పాకిస్థాన్ తరుచుగా ఇలా దొంగచాటుగా అజ్ఞాన ఉగ్ర మృగాలను ఆయుధాలుగా చేసుకొని భారత్ను అస్థిరపరచాలనే పన్నాగాలు ఎన్నటికీ సఫలం కావని తెలుసుకోవాలి.అనే విధంగా డిసెంబర్ 2000లో న్యూఢిల్లీ ఎర్ర కోట దాడిలో ముగ్గురు మరణించగా, ఆగష్టు 2003లో ముంబాయి బాంబు దాడుల్లో 50 మంది, అక్టోబర్ 2005లో ఢిల్లీ బాంబు దాడుల్లో 50 మంది, జూలై 2006లో ముంబాయి రైలు బాంబు దాడుల్లో 189 మంది, సెప్టెంబర్ 2008లో ఢిల్లీ బాంబు పేలుళ్లలో 25 మంది, నవంబర్ 2008లో ముంబాయి దాడుల్లో 174 మంది, జూలై 2011లో ముంచాయి బాంబు దాడుల్లో 20 మంది, 10 నవంబర్ 2025 రోజు ఢిల్లీ ఎర్ర కోట బాంబు పేలుళ్లలో 10 మంది అమాయక ప్రజలు తమ ప్రాణాలను కోల్పోయారు.ప్రతి దాడిలో కొన్ని ప్రాణాలు . 13 డిసెంబర్ 2001 రోజు పాకిస్థాన్ ప్రేరేపిత లష్కర్–ఏ–తైబా, జైష్–ఈ–మహమ్మదు ఉగ్ర సంస్థలకు చెందిన ఉగ్రవాదులు భారత పార్లమెంట్ దాడిలో ఐదుగురు ఉగ్రవాదులతో పాటు ఆరుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఇద్దరు పార్లమెంట్ సెక్యూరిటీ సిబ్బంది, ఒక తోటమాలి (మొత్తం 14 మంది) తమ ప్రాణాలను కోల్పోయారు. కోల్పోవ చ్చు, కాని భరతమాత శాంతి పావురం ఎన్నటికీ చెక్కుచెదరదని ఉగ్రవాదులు, పాకిస్థానీ ఐఎస్ఐ గమనించాలి. తినడానికి తిండి లేదు కాని ఆయుధాలు కొనడానికి ఉత్సాహపడడం పాకిస్థాన్ అనైతిక నైజంగా మారింది. ప్రపంచాన్ని చెదలు రూపంలో పట్టి పీడిస్తున్న ఉగ్రవాద ఊడల్ని నిర్దయగా పెకిలించి బూడిద చేయాల్సిందే. ఉగ్రమూకల ప్రాణాల్ని మట్టుపెట్టాల్సిందే. ఉగ్రవాద ఊడల్ని పెకిలించాల్సిందే !

బుర్ర మధుసూదన్ రెడ్డి

# జపాన్‌లో వరుసగా భూకంపాలు..

సునామీ అలలు ఎగసిపడే అవకాశం జపాన్ దేశంలో భూకంపాలు వరుసగా సంభవిస్తున్నాయి, ప్రజల్లో భయాన్ని కలిగిస్తున్నాయి. శుక్రవారం రాత్రి 6.7 తీవ్రత కలిగిన భూకంపం సంభవించిందని అధికారులు ప్రకటించారు. ఈ భూకంపం ప్రధానంగా ఉత్తర జపాన్ ప్రాంతాల్లో అనుభూతమైంది. ప్రభుత్వం తక్షణమే ప్రజలకు అప్రమత్తత చూపాలని సూచించింది. ఈ సంఘటనలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. భూకంప కేంద్రం కుజి నగరానికి సుమారు 130 కిలోమీటర్ల దూరంలో ఉందని భూకంప శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఉత్తర పసిఫిక్ మహాసముద్రం తీర ప్రాంతాల్లో సునామీ అలలు ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ అలలు ఒక మీటర్ వరకు ఎత్తుగా ఎగసిపడవచ్చని అంచనా. తీర ప్రాంతాల్లో నివాసులు ఉన్నత ప్రదేశాలకు త్వరగా వలసపోవాలని సూచించారు. సునామీ హెచ్చరిక వ్యవస్థలు పూర్తిస్థాయిలో పనిచేస్తున్నాయి. నాలుగు రోజులక్రితం ఇదే ప్రాంతంలో సంభవించిన భూకంపం ప్రభావాలు ఇంకా తగ్గలేదు. ఆ సమయంలో పలు ఇళ్లు దెబ్బతిన్నాయి, 50 మంది పైగా గాయపడ్డారు. పునర్నిర్మాణ పనులు ఇంకా జరుగుతున్న మధ్య మరో భూకంపం రావడం గ్రామీణ ప్రాంతాల్లో భయాన్ని పెంచింది. అధికారులు ప్రజలకు సహాయం అందించడానికి చర్యలు ప్రారంభించారు. ఈ వరుస సంఘటనలు భూమి అస్థిరతను సూచిస్తున్నాయని నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ భూకంపాలు జపాన్ యొక్క భౌగోళిక స్థితి కారణంగా సాధారణమని, అయితే ప్రజల సురక్షితత కోసం అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సలహా ఇస్తున్నారు. ప్రభుత్వం రక్షణ చర్యలు పెంచి, సహాయకేంద్రాలు ఏర్పాటు చేసింది. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనల నివారణకు పరిశోధనలు జరుపుతున్నారు. ప్రజలు భయపడకుండా ధైర్యంగా ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు.ఈ సంక్షోభాన్ని విజయవంతంగా ఎదుర్కొనేందుకు అందరూ సహకరించాలని వాదించారు.

## మాజీ కేంద్ర మంత్రి
# శివరాజ్ పాటిల్ తుదిశ్వాస...




దీర్ఘకాల రాజకీయ జీవితానికి పరిస్థితి న్యూఢిల్లీ: మాజీ కేంద్ర మంత్రి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడైన శివరాజ్ పాటిల్ (91) కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో మహారాష్ట్రలోని లాతూర్ జిల్లా స్వగృహంలో ఉదయం 6.30 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.దీర్ఘకాలంగా రాజకీయాల్లో అసాధారణ ప్రతిభ చూపిన ఈ నాయకుడు, దేశవ్యాప్తంగా అభిమానులను కలిగి ఉన్నారు. వారి మరణం కాంగ్రెస్ పార్టీలోనూ, మహారాష్ట్ర రాజకీయాల్లోనూ భారీ దెబ్బ తీసుకొచ్చింది. ఇటీవల కుటుంబ సభ్యులు మరియు సన్నిహితులతో కలిసి ఉన్నారని, ఆకస్మికంగా ఈ సంఘటన జరిగిందని తెలుస్తోంది. 1972లో రాజకీయాల్లోకి ప్రవేశించిన శివరాజ్ పాటిల్, మొదటి నుంచే ప్రజల మద్దతును సంపాదించుకున్నారు. మహారాష్ట్రలోని లాతూర్ ప్రాంతంలో గట్టి పట్టుదల కలిగిన నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. రెండుసార్లుగా, ఏడుసార్లుగా విజయం సాధించారు, ఇది వారి అచంచలమైన ప్రజాసేవా కృషిని సూచిస్తుంది. ప్రతి ఎన్నికల్లో ప్రజలతో సమీపంగా ఉండి, వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండేవారు. ఈ విజయాలు వారిని కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రముఖ నాయకుడిగా మార్చాయి. కేంద్రంలో ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, మన్మోహన్ సింగ్ ప్రభుత్వాల్లో ముఖ్య మంత్రి పదవులు అలంకరించారు. డిఫెన్స్ మంత్రిగా దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిగా శాస్త్రీయ పురోగతికి దోహదపడ్డారు. తర్వాత హోం మంత్రిగా దేశ భద్రతా విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 10వ లోక్‌సభ స్పీకర్‌గా లోక్‌సభను నడిపినప్పుడు, పార్లమెంటరీ సంప్రదాయాలను గొప్పగా కాపాడారు. పంజాబ్ గవర్నర్‌గా రాష్ట్ర పరిపాలనలో సమతుల్యతను చాటుకున్నారు.

# ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలి..
## రాహుల్ గాంధీ ప్రతిపాదన



న్యూఢిల్లీ: ఢిల్లీ వాయు కాలుష్యంపై చర్చ జరగాలని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో చర్చకు ప్రతిపాదన పెట్టారు. కాలుష్యం కారణంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం ప్రభావం ఉందని చెప్పారు. దుప్పటిలా కప్పుకున్న విషపూరితమైన గాలిలో ప్రజలు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మిలియన్ల కొద్ది చిన్నారులు విషపూరిత గాలి వల్ల ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నారని వాళ్ల జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. చాలా మంది క్యాన్సర్ బారినపడుతున్నారని, వృద్ధులు శ్వాస తీసుకోలేక ఇబ్బందిపడుతున్నారని అన్నారు. ఈ విషయం సభలో ఉన్న ప్రతిఒక్కరూ అంగీకరించాల్సిందేనని వ్యాఖ్యానించారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని చర్చ జరపాలని రాహుల్ కోరారు. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో కాలుష్యం పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా ఢిల్లీలో అయితే దారుణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాలుష్యం నేపథ్యంలో అక్కడ ఆంక్షలు విధించాల్సి వస్తోంది. చలికాలం వచ్చిందంటే ప్రజలు కనీసం ఊపిరి కూడా పీల్చుకోలేని పరిస్థితులు అక్కడ నెలకొన్నాయి.


# ఒడిశా బార్‌లో భారీ అగ్నిప్రమాదం



భువనేశ్వర్: గోవా నైట్‌క్లబ్ విషాదం మరవకముందే ఒడిశాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రాజధాని భువనేశ్వర్‌లోని ఓ బార్‌లో శుక్రవారం ఉదయం మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటల తీవ్రత పెరిగి.. ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. దీంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నగరం లో జనసాంద్రత ఎక్కువగా ఉన్న సత్యవిహార్ ప్రాంతంలో శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడుతుండటంతో అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలు సమీప భవనాలకు వ్యాపించకుండా చర్యలు చేప ట్టారు. తీవ్రంగా శ్రమించి మంటలను అదుపుచేశారు. ఈ ప్రమాదానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడికాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉంటాయని అధికారులు భావిస్తున్నారు. ఈ మేరకు ఘట నపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా, ఆదివారం తెల్లవారుజామున గోవాలోని అర్పోరా నైట్‌క్లబ్‌లో భారీ అగ్నిప్రమాదం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విషాద ఘటనలో 25 మంది మరణించారు. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన మరకవముందే ఇప్పుడు ఒడిశా బార్‌లో ప్రమాదం ఆందోళన కలిగిస్తోంది.

## బావ సర్టిఫికెట్లను వాడుకొని..

తన బావ సర్టిఫికెట్లు వాడుకొని.. ఓ వ్యక్తి నాలుగేళ్లుగా డాక్టర్‌గా చలామణి అవుతున్న ఘటన మహారాష్ట్రలోని లాతూర్‌లో చోటుచేసుకుంది. తన



తమ్ముడు చేస్తున్న అక్రమాలపై అక్క ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లాతూర్‌కు చెందిన అభినవ్ సింగ్ అనే వ్యక్తి అమెరికాలో ప్రాక్టీస్ చేస్తున్న తన బావ డాక్టర్ రాజీవ్‌కుమార్ గుప్తా సర్టిఫికెట్లతో 2022లో జిల్లాలోని ఓ మెడికల్ కాలేజీలో స్పెషలిస్ట్‌గా ఉద్యోగం సంపాదించాడు. దీనిపై అతడి అక్క డాక్టర్ సోనాలిసింగ్ ఉన్నత వైద్యాధికారులకు తాజాగా ఫిర్యాదు చేశారు. అమెరికాలో ప్రాక్టీస్ చేస్తున్న తన భర్త డాక్టర్ రాజీవ్‌కుమార్ గుప్తా సర్టిఫికెట్లు, పేరు దుర్వినియోగం చేసి, తన సోదరుడు అభినవ్ సింగ్ స్పెషలిస్టు డాక్టర్‌గా చలామణి అవుతున్నట్లు డాక్టర్ సోనాలి ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై మెడికల్ కాలేజీప్రిన్సిపల్ డాక్టర్ మయాంక్ శుక్లా మాట్లాడుతూ.. డాక్టర్ సోనాలి ఫిర్యాదు మేరకు ఈ విషయంపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## 42 కంపెనీలకు ఒక్కటే అడ్రస్..



గోవాలో అగ్ని ప్రమాదం జరిగిన నైట్ క్లబ్ ‘బిర్చ్ బై రోమియో లేన్’ యజమానులు, సోదరులైన సౌరభ్ లూథ్రా, గౌరవ్ లూథ్రాల ను థాయ్‌లాండ్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో లూథ్రా బ్రదర్స్ వ్యాపారాలలోని పలు చీకటి కోణాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇతరులతో కలిసి లూథ్రా సోదరులు నిర్వహిస్తున్న 42 కంపెనీలకు దిల్లీలో ఒక్కటే అడ్రస్ ఉన్నట్లు విచారణలో గుర్తించామని అధికారులు వెల్లడించారు. ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలు, ఎల్‌ఎల్‌పీలు సహా 42 వేర్వేరు సంస్థలలో లూథ్రా సోదరులు డైరెక్టర్లు, భాగస్వాములుగా కొనసాగుతున్నట్లు తెలిపారు. అన్ని సంస్థలకు దిల్లీలోని ఓ భవనం చిరునామాగా ఉండడంతో వీరు డమ్మీ కంపెనీలు నిర్వహిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేశారు. పూర్తి వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎదుర్కోవడానికి పాటించాల్సిన కనీస భద్రతా సౌక ర్యాలు కూడా లేకపోవడంతో నైట్ క్లబ్‌లో మంటలు చెలరేగినట్లు అధికారులు వెల్లడించారు. బేస్‌మెంట్‌లో తగినంత వెలుతురు లేకపోవడం, బయటకు వెళ్లడానికి సరైన మార్గం లేకపోవడంతో చాలా మంది అందులోనే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని క్లబ్‌లు, రెస్టరంట్‌లలో తనిఖీలు చేయడానికి గోవా ప్రభుత్వం పలు బృందాలను ఏర్పాటుచేసింది. అక్రమాలు జరుగుతున్నట్లు అనుమానం ఉన్న క్లబ్‌లను ఈ బృందాలు ఇప్పటికే మూసివేసినట్లు అధికారులు వెల్లడించారు. ఆక్రమణదారులను ఖాళీ చేయించడంలో రాష్ట్ర అద్దె చట్టాలపై కేంద్ర శాసనమే చెల్లు తుంది. నవంబర్ 1న బంధువులతో కలిసి తాను గోవాలోని నైట్ క్లబ్ ‘బిర్చ్ బై రోమియో లేన్’కు వెళ్లినప్పుడు అక్కడి సిబ్బంది తమతో అనుచితంగా ప్రవర్తించారని ముంబయికి చెందిన వైభవ్ చందేల్ అనే యువతి పేర్కొన్నా రు. క్లబ్‌లో ఒకే ఎంట్రన్స్, ఎగ్జిట్ ఉండడం వల్ల లోపలికి వెళ్లడం ఇబ్బంది అవడంతో తాము అక్కడి సిబ్బందిని ప్రశ్నించామన్నారు. దీంతో క్లబ్ మేనేజర్ దురుసుగా ప్రవర్తించాడన్నారు. అక్కడి నుంచి వెళ్లిపోవడానికి తాము ప్రయత్నిస్తుండగా తన సోదరుడు ఓ కుర్చీని తన్నడంతో.. బౌన్సర్‌లు తమపై రాడ్లతో దాడి చేశారన్నారు. ఈ విష యంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పాకిస్థాన్ వైఖరిపై మండిపడ్డ భారత్

ఆఫ్ఘనిస్థాన్ విషయంలో పాకిస్థాన్ అనుసరిస్తున్న వైఖరిపై భారత్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పాక్‌పై తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆఫ్ఘనిస్థాన్‌పై పాకిస్థాన్ వైమానిక దాడులు జరపడాన్ని, అమాయక మహిళలు, చిన్నారులు, క్రికెటర్లను పొట్టనబెట్టుకోవడాన్ని తీవ్రంగా ఖండించింది.ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ పాకిస్థాన్ చర్యలను ‘‘ట్రేడ్ అండ్ ట్రాన్సిట్ టెర్రరిజం’’గా అభివర్ణించారు. ‘‘భూపరివేష్టిత దేశమైన ఆఫ్ఘనిస్థాన్‌కు వాణిజ్య, రవాణా మార్గాలను దురుద్దేశంతో మూసివేయడం ద్వారా పాకిస్థాన్ ఆ దేశ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. ఇది అత్యంత గర్హనీయం. ఇప్పటికే అనేక సమస్యలతో సతమతమవుతున్న దేశంపై ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణం’’ అని ఆయన అన్నారు. పాకిస్థాన్ చర్యలు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలకు, ఐరాస చార్టర్‌కు, అంతర్జాతీయ చట్టాలకు పూర్తి విరుద్ధమని హరీశ్ స్పష్టం చేశారు. కష్టకాలంలో నిలదొక్కుకోవడానికి ప్రయత్నిస్తున్న ఒక బలహీన దేశంపై ఇలాంటి బెదిరింపులకు పాల్పడటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఆఫ్ఘనిస్థాన్ సార్వభౌమత్వానికి, ప్రాదేశిక సమగ్రతకు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.

## జెన్–జీ దెబ్బకు కూలిన మరో ప్రభుత్వం..
# బల్గేరియా ప్రధాని రాజీనామా!



జెన్–జీ దెబ్బకు మరో ప్రభుత్వం కూలిపోయింది. అవినీతికి వ్యతిరేకంగా యువత సాగించిన ఆందోళనలతో తన ప్రభుత్వం రాజీనామా చేస్తున్నట్లు బల్గేరియా ప్రధాని రొసెన్ జెలియాజ్‌కోవ్ గురువారం ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది కూడా కాకముందే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్షం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం పార్లమెంట్‌లో ఓటింగ్‌కు రావడానికి ముందుగానే రాజీనామా చేస్తు న్నట్లు బల్గేరియా ప్రధాని ప్రకటించారు. రొసెన్ ప్రభుత్వ అవినీతిని నిరసిస్తూ వేలాది మంది యువ జనులు బుధ వారం బల్గేరియా వ్యాప్తం గా ఆందోళనలు నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన 2026 ముసాయిదా బడ్జెట్‌పై మండిపడిన యువత ఇది అవినీతిని కప్పిపుచ్చేందుకు తయారుచేసిన బడ్జెట్‌గా అభివర్ణిస్తూ రోడ్లపైకి వచ్చింది. ప్రభుత్వం గతవారం ముసాయిదా బడ్జెట్‌ని ఉపసంహరించుకున్నప్పటికీ ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చల్లారలేదు. అధికార పార్టీ నాయకులతో సమావేశమైన అనంతరం ప్రధాని జెలియాజ్‌కోవ్ ప్రభుత్వం నేడు రాజీనామా చేస్తున్నదని ప్రకటించారు.

## వెంటిలేటర్ సపోర్టుపై
# బంగ్లా మాజీ ప్రధానికి కొనసాగుతున్న చికిత్స



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని ఖలిదా జియా ఆరోగ్యం క్షీణిస్తున్నది. ప్రస్తుతం ఆమె వెంటిలేటర్ సపోర్టుపై ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. శ్వాస కోస సమస్యలు పెరిగాయని, ఆమె ఆక్సిజన్ స్థాయి పడిపోయిందని, కార్బన్ డయాక్సైడ్ లెవల్స్ పెరిగినట్లు డాక్టర్లు ఓ ప్రకటనలో తెలిపారు. కార్డియాలజిస్ట్ షాహబుద్దీన్ తాలుక్‌దార్ ఖలిదా ఆరోగ్యంపై స్టేట్మెంట్ విడుదల చేశారు. ఊపిరితిత్తులతో పాటు ఇతర ముఖ్య అవయవాలకు రెస్ట్ ఇచ్చే నేపథ్యంలో వెంటిలేటర్‌పై పెట్టినట్లు డాక్టర్లు చెప్పారు. ఢాకాలోని ఎవర్‌కేర్ ఆస్పత్రిలో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ చైర్మపర్సన్ చికిత్స పొందుతున్నరు. నవంబర్ 23వ తేదీ నుంచి ఆమె చికిత్స కొనసాగుతున్నది. స్థానిక,విదేశీ స్పెషలిస్టుల సమక్షంలో ఆమెకు చికిత్స జరుగుతున్నది. కిడ్నీలు పూర్తిగా పనిచేయడం లేదని, ప్రస్తుతం ఆమెకు రెగ్యులర్‌గా డయాలసిస్ చేస్తున్నట్లు మెడికల్ బోర్డు చెప్పింది.ఆమెకు తక్షణమే రక్తమార్పిడి జరగాలని డాక్టర్లను అడిగింది.

## మూడు దేశాల పర్యటనకు మోడీ..
# ఇథియోపియాలో తొలిసారి పర్యటన

న్యూఢిల్లీ: జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ దేశాల పర్యటనకు ప్రధాని మోడీ వెళ్లనున్నారు. డిసెంబరు 15 నుంచి 18వ తేదీ వరకు మూడురోజుల్లో ఈ మూడు దేశాల్లో మోడీ పర్యటించనున్నారు. మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా దేశాల్లో భారత్‌కు కీలక భాగస్వాములైన ఈ దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు మోడీ ప్రయత్నిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. జోర్డాన్ రాజు అబ్దుల్లా 2 బిన్ అల్ హుస్సేన్ ఆహ్వానం మేరకు ప్రధాని ముందుగా ఆ దేశానికి వెళ్తారని.. ఆయనతో భారత్–జోర్డాన్ బంధాల గురించి చర్చిస్తారని తెలుస్తోంది. ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక బంధాలు మొదలై 75 ఏళ్లు కూడా గడవనున్న నేపథ్యంలో ఈ భేటీ కీలకం కానుంది. అక్కడి నుంచి ఇథియోపియా చేరుకొని, ఆ దేశ ప్రధాని డాక్టర్ అబీయ్ అహ్మద్ అలీని ప్రధాని మోడీ కలుస్తారు. ఇథియోపియాకు వెళ్లడం ప్రధాని మోడీకి ఇదే తొలిసారి కావడం గమనార్హం. అక్కడ చర్చలు ముగిసిన తర్వాత ఒమన్ చేరుకొని, ఆ దేశ రాజు సుల్తాన్ హైతామ్ బిన్ తారిక్‌ను భారత ప్రధాని కలవనున్నారు. ఈ రెండు దేశాల మధ్య 70 ఏళ్ల బంధాన్ని పురస్కరించుకొని ఇరువురు నేతలకు కీలక భేటీ నిర్వహించనున్నారు. ఇది ఒమన్‌లో మోడీకి రెండో పర్యటన కూడా కావడం గమనార్హం. ఈ పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని నేరుగా భారత్‌కు చేరుకుంటారని విదేశాంగ శాఖ తెలిపింది.



# అరుణాచల్‌లో లోయలో పడిన ట్రక్కు

ఇటానగర్ : అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజా జిల్లాలో హయులియాంగ్ చాగ్లగాం మధ్య 40వ నెంబర్ మైలు రాయి వద్ద గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ట్రక్కు లోయలో పడి 22 మంది కార్మికులు మృతి చెందారు. వీరంతా అసోంలోని టిన్సుకియా జిల్లాకు చెందిన వారని టిన్సుకియా జిల్లా కమిషనర్ స్వప్నీల్ పాల్ మీడియాకు వెల్లడించారు. ఉదయం 11 గంటల ప్రాంతంలో అంజా జిల్లాలో ఓ వాహనం లోయలో పడినట్టు తమకు సమాచారం అందిందని తెలిపారు. ఘటనా స్థలానికి ఆర్మీ సహాయక బృందాలు చేరుకుని మృతదేహాలను వెలికితీశాయి. గాయపడిన వారిని సహాయక బృందాలు అతికష్టం మీద రక్షించి.. స్థానిక ఆస్పత్రికి తరలించాయి.

# సుంకాల విధింపు విషయంలో
## అమెరికా బాటలో మెక్సికో

దిగుమతి వస్తువులపై మెక్సికో కూడా అమెరికా బాటలో పయనిస్తోంది. చైనా, భారత్ సహా పలు ఆసియా దేశాలకు చెందిన దాదాపు 1,400 ఉత్పత్తులపై 50 శాతం వరకు సుంకాల విధింపునకు అక్కడి సెనేట్ ఆమోదం తెలిపింది. వచ్చే జనవరి నుంచి అధిక సుంకాలు అమల్లోకి రానున్నాయి. చైనా, భారత్‌తో పాటు దక్షిణ కొరియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా సహా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం లేని ఇతర ఆసియా దేశాల నుంచి దుగుమతి చేసుకునే ఆటోమొబైల్స్, విడిభాగాలు, టెక్స్‌టైల్స్, దుస్తులు, ప్లాస్టిక్, స్టీలు తదితర వస్తువులపై సుంకాలు పెంచాలని మెక్సికో ప్రభుత్వం ప్రతిపాదించింది.ఆ దేశ ఆర్థిక మంత్రి సెప్టెంబరులోనే ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టారు. చట్టసభలో అధికార మోరేనా పార్టీకి మెజార్టీ ఉన్నప్పటికీ మద్దతు లభించలేదు. తాజాగా మద్దతు లభించడం గమనార్హం. అధిక సుంకాల విధింపునకు సెనెట్ ఆమోదం తెలపడంపై అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ స్పందించారు.దేశీయ ఉత్పత్తి పెంచడం, చైనాతో వాణిజ్య సమతౌల్యత సమస్యను పరిష్కరించే లక్ష్యంతో అధిక సుంకాల విధింపు నిర్ణయం తీసుకున్నట్లు క్లాడియా తెలిపారు.

## బ్రిటన్ మ్యూజియంలో దొంగతనం..
# భారతీయ కళాఖండాలు మాయం!



బ్రిటన్‌లోని బ్రిస్టల్ నగరంలో ఉన్న ఒక మ్యూజియంలో భారీ దొంగతనం జరిగింది. దుండగులు 600కు పైగా అత్యంత విలువైన వస్తువులను అపహరించారు. వాటిలో బ్రిటిష్ కాలంనాటి భారతీయ కళాఖండాలు కూడా ఉండటం గమనార్హం. ఈ ఘటనపై స్థానిక పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేసి, ప్రజల సహాయం కోరుతున్నారు. బ్రిస్టల్‌లోని బ్రిటిష్ ఎంపైర్ అండ్ కామన్వెల్త్ మ్యూజియంలో సెప్టెంబర్ 25న తెల్లవారుజామున 1 నుంచి 2 గంటల మధ్య ఈ చోరీ జరిగింది. గల్లంతైన వస్తువులలో ఈస్ట్ ఇండియా కంపెనీ అధికారికి చెందిన నడుము పట్టీ బకిల్, దంతంతో చేసిన బుద్ధుడి విగ్రహం వంటి అమూల్యమైన భారతీయ వస్తువులు ఉన్నాయి. ఈ కళాఖండాలు బ్రిటిష్ చరిత్రకు సంబంధించిన కీలక ఆధారాలని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ఎవాన్ అండ్ సోమర్‌సెట్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నలుగురు అనుమానితులు ఉన్న ఒక సీసీటీవీ ఫుటేజ్‌ను విడుదల చేశారు. ఈ కేసును విచారిస్తున్న డిటెక్టివ్ కానిస్టేబుల్ డాన్ బర్గన్ మాట్లాడుతూ, ‘‘సాంస్కృతికంగా ఎంతో విలువైన ఈ వస్తువుల చోరీ నగరానికి తీరని నష్టం. వీటిలో చాలా వరకు విరాళంగా వచ్చినవే. నిందితులను పట్టుకోవడానికి ప్రజలు స హ క రించాల ని కోరుతున్నాం’’ అని తెలిపారు. ఘటన జరిగి రెండు నెలలు దాటిన తర్వాత పోలీసులు ఈ వివరాలను వెల్లడించడం, ప్రజల సహాయం కోరడం చర్చనీయాంశంగా మారింది. ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్‌ల ఆధారంగా విచారణ కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

# వెనిజులా తీరంలో ఆగని అమెరికా ఆగడాలు

డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని అమెరికా ప్రభుత్వం వెనిజులాపై కయ్యానికి కాలు దువ్వుతోంది. తాజాగా వెనిజులా తీరంలో ఓ ఆయిల్ ట్యాంకర్‌పై దాడి చేసి దానిని స్వాధీనం చేసుకుంది. అధ్యక్ష భవనంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ ‘మేము ఇప్పుడే వెనిజులా తీరంలో ఒక ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్నాము. అది చాలా పెద్ద ట్యాంకర్. ఇప్పటి వరకూ మేము స్వాధీనం చేసుకున్న ట్యాంకర్లలో ఇదే అత్యంత పెద్దది’ అని చెప్పారు. కాగా ట్యాంకర్‌ను స్వాధీనం చేసుకున్న దృశ్యాలతో ఉన్న వీడియోను అటార్నీ జనరల్ పామ్ బాండీ విడుదల చేశారు. ఆంక్షలను ఎదుర్కొం టున్న ట్యాంకర్ వెనిజులా నుంచి ఇరాన్‌కు ముడి చమురును రవాణా చేస్తోందని తెలిపారు. ఎఫ్‌బీఐ, రక్షణ శాఖ, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం, అమెరికా తీరగస్తీ దళం సంయుక్తంగా ఈ దాడి నిర్వహించాయని వివరించారు. ‘వెనిజులా ఆయిల్ ట్యాంకర్ విదేశీ ఉగ్రవాద సంస్థలకు మద్దతుగా అక్రమంగా చమురును రవాణా చేస్తోంది. ఈ ట్యాంకర్‌పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిషేధం విధిస్తోంది’ అని చెప్పారు. ట్యాంకర్‌లోని చమురును ఏం చేస్తారని విలేకరులు అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ దానిని తమ వద్దే ఉంచుకుంటామని చెప్పారు. ఈ ట్యాంకర్ రెండు రోజుల క్రితం గయానా పతాకంతో ప్రయాణించిందని బీబీసీ తెలిపింది. అయితే అది తమ దేశంలో రిజిస్టర్ అయిన నౌక కాదని గయానా స్పష్టం చేసింది.

# పలువురు నేతలతో విందులో పాల్గొన్న డీకే శివకుమార్



బెంగళూరు: కర్ణాటకలో సీఎం మార్పు ప్రచారం జరుగుతున్న వేళ గురువారం ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పలువురు ఎమ్మెల్యేలతో కలిసి డిన్నర్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులు.. మొత్తం 30 మంది ఈ సమావేశంలో పాల్గొన్నట్లు సమాచారం. పార్టీ నేత ప్రవీణ్ కు చెందిన ఫామ్ హౌస్ లో జరిగిన ఈ విందు భేటీలో బీజేపీ నుంచి బహిష్కరణకు గురైన ఎమ్మెల్యేలు ఎస్‌టీ సోమశేఖర్, శివరామ్ హెబ్బార్ కూడా పాల్గొన్నట్లు తెలుస్తోంది. కాగా, అంతకు ముందు రోజు సీఎం సిద్ధరామయ్య కూడా పలువురు ఎమ్మెల్యేలు, మంత్రులతో డిన్నర్ చేయడం గమనార్హం. వారికి బెళగావి నార్త్ ఎమ్మెల్యే ఫిరోజ్ ఆతిథ్యం ఇచ్చారు.ముఖ్యమంత్రి పదవి మార్పునకు సంబంధించి హైకమాండ్ సూచనలమేరకు ఇటీవల సీఎంసిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ లో భేటీ అయి చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సమావేశాల్లో పార్టీ పనితీరు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయతీరాలకు చేర్చ డంపై చర్చించుకున్నట్లు ఇరువురు నేతలు మీడియాకు వెల్లడించారు. ఈ క్రమంలోనే తాజాగా రాష్ట్రంలో విందు రాజకీయాలు సంచలనంగా మారాయి.



# తిమ్మాపూర్‌లో ఎన్నికల ప్రచారం వేగవంతం

### సర్పంచ్ అభ్యర్థి మమత జగదీష్ ప్రచారానికి మంచి స్పందన

**ధర్మపురి డిసెంబర్ 12 (వుదయం విలేకరి):**



గ్రామపంచాయతీ ఎన్నికల వేడి తిమ్మాపూర్‌లో రోజు రోజుకూ పెరుగుతోంది.మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ ఆశీస్సులతో,గ్రామ ప్రజల ముక్తకంఠంతో బల పరిచినసర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న వావిలాల మమత జగదీష్ ప్రచార కార్యక్రమాలను బలోపేతం చేశారు. గ్రామంలోని పలు వాడల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆమె, ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఆమెతో పాటు వచ్చిన స్థానిక కార్యకర్తలు, మద్దతుదారులు ఎన్నికల గుర్తు 'ఫుట్‌బాల్'ను గుర్తుంచుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. అభివృద్ధి కార్యక్ర మాలపై ప్రజలనుంచి వచ్చిన సూచనలు, అవసరాలను పరిశీలిస్తూ వాటిని అమలు చేసే దిశగా కృషి చేస్తామని మమత జగదీష్ తెలిపినట్లు తెలుస్తోంది.

## రాయపట్నం బస్ స్టాప్ వద్ద హైమాస్ లైట్స్ వెలుగులు

### సర్పంచ్ అభ్యర్థి రాందేని మొగిలి పై గ్రామస్తుల ప్రశంసలు

**ధర్మపురి డిసెంబర్ 12 (వుదయం విలేకరి):**



రాయపట్నం గ్రామంలోని బస్సు స్టాప్ వద్ద ఉన్న కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో హైమాస్ లైట్స్‌ను శుక్రవారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి రాందేని మొగిలి తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రాందేని.మొగిలి మాట్లాడుతూ రాత్రివేళల్లో వెలుగులేమితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ హైమాస్ లైట్స్ ఎంతో ఉపయు క్తంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. ప్రజా అవసరాలు గుర్తించి వాటి పరిష్కారానికి సర్పంచ్ అభ్యర్థి రాందేని. మొగిలి ముందుకు వచ్చారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## 1051 ఓట్ల మెజార్టీతో చరిత్ర సృష్టించిన గారే సహేంద్ర బిక్షపతి

**రాయపర్తి డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి):**



రాయపర్తి మేజర్ గ్రామపంచాయతీ లో స్వార్థ సేవకు గ్రామ అభివృద్ధికి చేసిన అకుంఠిత కృషికి ప్రజలు ఏకపక్షంగా తమ మద్దతును ప్రకటించారు. గారే సహేంద్ర బిక్షపతి నీ ఏకంగా 1051 ఓట్ల భారీ మెజార్టీతో సర్పంచిగా ఎన్నుకోవడం ద్వారా ఆమె పట్ల ఉన్న విశ్వాసాన్ని చాటుకున్నారు. ఈ విజయం కేవలం పదవిని గెలిపించుకోవడం మాత్రమే కాకుండా గ్రామానికి సేవ చేయాలన్న తన మామ ఆశయాన్ని కలను సహకారం చేసుకోవడం అని ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. గారే సహేంద్ర బిక్షపతి మాట్లాడుతూ తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం తనపై మరింత బాధ్యతను పెంచిందని పేర్కొంటూ, రాయపర్తి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. తన మేనిఫెస్టోలో ద్వారా ఆమె గ్రామానికి ఒక స్పష్టమైన అభివృద్ధి విజన్ ను ప్రకటించారు. అందులో ముఖ్యంగా, గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిపుణులతో ఉచిత హెల్త్ క్యాంపులు ( వైద్య పరీక్షలు) నిర్వహించడం. విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకుంటున్నారు. అలాగే గ్రామ ప్రజలందరికీ భాగస్వామ్యంతో ప్రతి సోమవారం గ్రామపంచాయతీలో ప్రజావాణి నిర్వహించడం. తద్వారా గ్రామ ప్రజల తమ సమస్యలను పంచాయతీ పాలక మండలి దృష్టికి తెచ్చి పరిష్కారం చేస్తామన్నారు.

సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుతామని ఆమె తెలిపారు. ఈ భారీ మెజార్టీ విజయం రాయపర్తి చరిత్రలో ఒక మైలురాయి గా నిలిచిపోతుందని స్థానికులు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి ప్రచారం జోరు

**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12 (వుదయం జిల్లా ప్రతినిధి):**



కాంగ్రెస్ పార్టీ బొమ్మాపూర్ సర్పంచ్ అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు. మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి చీర్ల చంద్రశేఖర్ రెడ్డి కత్తెర గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి విస్తృతంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఇంటిల్లిపాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుల రుణమాఫీగాని, ఫ్రీ బస్ సౌకర్యంగాని, ఇందిరమ్మ ఇండ్లనుగాని తదితర పథకాలను ప్రతి ఓటర్కు తెలుపుతూ, నా గెలుపుతో గ్రామ రూపురేకలని మారుస్తానని గ్రామస్తులకు తెలుపుతూ, ఈనెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను కోరారు అదేక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను కాంగ్రెస్ పార్టీ కండువలను కాపీ పార్టీ లోకి ఆహ్వానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పీపీరెడ్డి దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,వెంకటి రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు అందుబాటులో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**డిసెంబర్ 12, 2025:**



జిల్లాలోని క్షయ వ్యాధిగ్రస్తులకు, ప్రజలకు కేంద్ర క్షయ నియంత్రణ విభాగం, రాష్ట్ర వైద్య–ఆరోగ్యశాఖ క్షయ నియంత్రణ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి డా॥ ఎస్.అనిత, ప్రోగ్రాం అధికారి డా॥ సుధాకర్ నాయక్ లతో కలిసి పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజల సౌకర్యార్థం 23 లక్షల రూపాయలతో పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, ఈ నెల 21వ తేదీ నుండి జిల్లాలో సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాలలోని 1 లక్షా 76 మందికి పరీక్షలు నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, ఈ పరికరాన్ని ఎ.ఐ.కు అనుసంధానం చేయడం జరిగిందని, పరీక్ష రిపోర్టును రోగికి, సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులకు, వైద్య నిపుణులకు పంపించడం జరుగుతుందని తెలిపారు.

# నేరెళ్లలో బాలగౌడ్ సతీమణి విమల విస్తృత ప్రచారం

**ధర్మపురి డిసెంబర్ 12 (వుదయం విలేకరి):**



ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి కాసారపు బాలగౌడ్ సతీమణి విమల శుక్రవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.గ్రామంలోని వాడ వాడా తిరుగుతూ మహిళలను కలుసుకొని ఉంగురం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ నెరెళ్ల గ్రామ అభివృద్ధి లో భాగంగా రహదారులు,త్రాగునీరు,పరిశుభ్రత,అభివృద్ధి అంశాలపై ప్రగతి పథంలో ముందుకు సాగాలంటే గ్రామ ప్రజలు, యువత, మహిళలు ఐక్యతగా ఉంటేనే సాధ్య మని అన్నారు.ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులతో పాటు చక్రాల రజిత, బొంతల ప్రసన్న, 7వ వార్డు సభ్యురాలు ఎం లత పలువురు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ధర్మపురి రాజకీయాల్లో సంచలనం

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కీలక నిర్ణయం

**ధర్మపురి డిసెంబర్ 12 (వుదయం విలేకరి):**



ధర్మపురి రాజకీయాలు సంచలనం గా మారాయని,మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా అయ్యోరి రాజేష్,పట్టణ బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ గా బండారి రంజిత్ లను నియమించారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూఈ నియామకాల ద్వారా గ్రామ, పట్టణ స్థాయిలో పార్టీ కార్యాచరణ మరింత బలపడనున్నదని,అయ్యోరి రాజేష్ స్థానిక సమస్యల పరిష్కా రానికి, ప్రజల సమస్యలపై పార్టీ దృష్టి మరింతగా పెట్టనున్నారని తెలిపారు. బండారి రంజిత్ పట్టణ ప్రాంతంలో యువతను, సామాజిక కార్యక్రమాలను సమన్వయం చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని ఆశించారు. పార్టీలో యువ, మధ్యతరగతి నేతలను ముందుకు తెచ్చే వ్యూహం దాగి ఉందని చెప్పారు. పార్టీలో కొత్త లీడర్‌షిప్ తీర్మానాలతో స్థానిక రాజకీయాలపై ప్రభావం పడనుంది.దీంతో, ధర్మపురి రాజకీయ వాతావరణం మరింత చురుకుగా మారింది, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు కొత్త అధికారంతో ప్రజలను చేరుకోవడంలో కీలకంగా ఉంటారని భావిస్తున్నారు. నూతన మండల,పట్టణ కన్వీనర్లు మాట్లాడుతూ తమ పై నమ్మకంతో గురుతర బాధ్యతలు అప్పగించినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ పార్టీని పటిష్టపరిచేందుకు ముందుకు సాగుతామని ఈ అవకాశం కల్పించిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ

**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12 (వుదయం జిల్లా ప్రతినిధి):**



ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులకు మహాదేవపూర్ మండలకేంద్రంలో రైతు వేదికలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని మహాదేవపూర్ మండలంలో 17.12. 2025 నాడు సర్పంచులతోపాటు వార్డ్ మెంబర్లకు ఎన్నికల నిర్వహణలో మహాదేవపూర్ మండలంలోని 162 పోలింగ్ స్టేషన్లకు ప్రిసైడింగ్ అధికారులుగా విధులు పడిన ఉద్యోగులకు మరియు 18 గ్రామ పంచాయతీలకు స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు గా డ్యూటీ పడిన ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవీంద్రనాథ్ ఎన్నికల సిబ్బందిని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రిసైడింగ్ అధికారులది ముఖ్య పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలుపుతూ పోలింగ్ నిర్వహణ రోజు ముఖ్యమైందని పోలింగ్ దృష్ట్యా చేయాల్సిన అన్ని అంశాలపై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్కును ప్రతి ప్రిసైడింగ్ అధికారి తప్పకుండా చదవడమే కాకుండా అందులోని అన్ని నియమాలను పాటించాలని సూచించారు. ఎన్నికల పట్ల ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యంగా ఉండవద్దని ఆయన కోరారు, ప్రిసైడింగ్ అధికారిగా విధులు నిర్వహించే వారికి అన్ని అంశాల పట్ల పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ఎన్నికల విధులకు నియమించబడ్డ ఉద్యోగులు ఎలాంటి పార్టీలకు, అభ్యర్థులకు అనుకూలంగా ఉండకూడదని ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం మండల విద్యాధికారి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ ఆఫీసర్ పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సులు, ఓటరు జాబితా కాపీ, ప్రిసైడింగ్ అధికారి డైరీ పోలింగ్ కేంద్రం బయట ప్రదర్శించాల్సిన సామాగ్రి, పోలింగ్ కేంద్రంలోకి అనుమతించే వారు, వంటి అన్ని విషయాలు ఒకటికి రెండుసార్లు చదువుకోవాలని, పోలింగ్ సమయం ముగిసిన తర్వాత క్యూలో ఉన్న ఓటర్లకు స్లిప్పులు ఇవ్వాలని చివరి వ్యక్తి ఓటు వేసిన తర్వాత ప్రిసైడింగ్ అధికారి క్యూ వద్దకు వెళ్లి ఎవరూ లేరని నిర్ధారించుకొని పోలింగ్ స్టేషన్ తలుపులు మూసి ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్‌లను సీలు చేయాలి అని సూచించినారు. అనంతరం తహసిల్దార్ రామారావు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రమునకు వచ్చే ఓటర్లు తమ ఓటర్ స్లిప్ తో పాటు ప్రభుత్వం అనుమతించిన ఏదేని ఫోటో గుర్తింపు కార్డును కూడా చూపమని కోరాలని ఈ విధంగా ఫోటో గుర్తింపు కార్డు కలిగి ఉన్న వారికి మాత్రమే పోలింగ్ కేంద్రంలోనికి ఓటు వేయుటకు అనుమతించాలని సూచించినారు.

పోలింగ్ కేంద్రంలో జరిగిన ప్రతి సంఘటనను ప్రిసైడింగ్ అధికారి తనకు ఇవ్వబడిన డైరీలో రాయాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ రెడ్డి తోపాటు మధుకర్ టీచర్లు టీఓటి లుగా వ్యవహరించారు.

## రాయపర్తి మండలంలో సర్పంచులుగా గెలుపొందిన వారు

**రాయపర్తి డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని జేతురామ్ తండా సర్పంచ్ గుగులోతు స్వప్న విజయ్ (కాంగ్రెస్), ఏకే తండా సోమ్లా నాయక్ కాంగ్రెస్ ఎర్రకుంట తండా , పేర్కవేడు తీగల సాయిలు కాంగ్రెస్, కొండాపురం కనుకుట్ల మంజుల కాంగ్రెస్, గట్టికల్ చెవ్వు హేమలత కాశినాదం, పానిసి తండ భూక్య భూల కాంగ్రెస్, దుబ్బ తండ దేదావత్ గోపాల్ కాంగ్రెస్, జగనాథపల్లి బద్దం సుగుణమ్మ కాంగ్రెస్, రాగన్న గూడెం ఆకుల శోభ కాంగ్రెస్, మహబూబ్ నగర్ పెండ్లి మహేందర్ రెడ్డి, గణేష్ కుంట తండా మునావత్ రఘు కాంగ్రెస్, కొత్తూరు కందికట్ల స్వప్న సంతోష్ కాంగ్రెస్, వెంకటేశ్వర పల్లి సంకినేని సారయ్య కాంగ్రెస్, శివరాంపురం కాంగ్రెస్, వాంకుడోత్ తండా దేవేందర్ కాంగ్రెస్, ఊకల్ బానోతు లాలి కాంగ్రెస్, మైలారం చిర్ర వేణు కాంగ్రెస్, కోలన్ పల్లి వంగాల ఎల్లమ్మ కాంగ్రెస్, కేశవాపురం గుజ సుధాకర్ కాంగ్రెస్, కొండూరు రాయిని యాకన్న కాంగ్రెస్, జింకరం తండా గుగులోతు సునీత శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్, పన్యనాయక తండ హిరానీ కాంగ్రెస్, బుహన్ పల్లి సూదుల ఉమా దేవేందర్ కాంగ్రెస్ రెబల్, ఆరెగూడెం బళ్లారి యాకయ్య బిఆర్ఎస్, జయరాం తండా కే శిల్ప నరేష్ బిఆర్ఎస్, జయరాం తండా ఎస్ గుగులోత్ రమేష్ బిఆర్ఎస్, తేట్టె కుంట తండా సంతోష్ బిఆర్ఎస్, గన్నారం గద్దం విజయ సమ్మయ్య బిఆర్ఎస్, బంధనపల్లి గూగులోతు అక్రి బిఆర్ ఎస్, సన్నూర్ చిన్నపాక రజితరాంబాబు బీఆర్ఎస్, తీర్మాలయపల్లి బరిగలబాబు బిఆర్ఎస్, కాట్రపల్లి రాంపాక పద్మ ఇండిపెండెంట్, కిష్టాపురం కొండ రంగారెడ్డి స్వతంత్ర , పోతిరెడ్డిపల్లి లకావత్ రెడ్డి నాయక్ స్వతంత్ర, బాల్ నాయక్ తండ భూక్య శ్రీదేవి సమ్మయ్య స్వతంత్ర, సూర్య తండ బానిస నాయక్ స్వతంత్ర, మొరిపిరాల నాగరాజు స్వతంత్ర, రాయపర్తి కాంగ్రెస్ రెబల్ సర్పంచులుగా గెలుపొందారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పై జూమ్ సమావేశం

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, 12 డిసెంబర్ (వుదయం ప్రతినిధి):**




శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయం లోని కాన్ఫరెన్స్ హాల్లో గ్రామపంచాయతీ ఎలక్షన్ సంబంధించి ఆర్డీఓ, ఎంపిడిఓ, ఎంపీఓ, తహసీల్దార్లు ఇతర అధికారులు తో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కే. హైమావతి జూమ్ సమావేశం నిర్వహించి అధికారులకు ఎలక్షన్ ప్రక్రియ గురించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో రెండవ విడత 10 మండలాల్లో 182 గ్రామపంచాయతీలకు 1644 వార్డులకు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు తెలిపారు. ఏకగ్రీవం అయిన గ్రామాలు, మరియు వార్డుల మినహాయిస్తూ మిగిలిన పోలింగ్ స్టేషన్ లలో ఏర్పాట్లు చెయ్యాలని తెలిపారు. రేపు ఆయా మండలాల్లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లకు అన్ని ఏర్పాట్లు చేసుకుని సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ ఇతర మెటీరియల్ పంపిణీకి సౌకర్యంగా ఏర్పాట్లు చెయ్యాలి. ఆయా మండలాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను విసిట్ చెయ్యాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ, పిఓ, ఓపిఓ, పోలీస్ మరియు ఇతర సిబ్బంది అందరికీ లంచ్ ఏర్పాట్లు ఎక్కువ కౌంటర్ లు పెట్టుకుని ఎక్కడ కూడా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎంపిడిఓ, తహసిల్దార్ లను ఆదేశించారు. సరిపడిన బస్సులు, పోలింగ్ సిబ్బంది, మెటీరియల్ పంపిణీ చేసుకుని ఆయా జోనల్ ఆఫీసర్ లు కేటాయించిన రూట్లో లంచ్ తర్వాత పోలింగ్ స్టేషన్ లకు వెళ్లేందుకు సిద్ధం కావాలని తెలిపారు. సాయంత్రం వెళ్లగానే పోలింగ్ స్టేషన్ లలో సిబ్బంది ఫర్నిచర్, బ్యాలెట్ బాక్స్, అన్ని సెట్ చేసుకోవాలి. పంచాయతీ సెక్రటరీ పోలింగ్ సిబ్బంది టిఫిన్, లంచ్, అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. 14 వ తేదీన ఉదయం మాక్ పోల్ మొదలు కోని ఉదయం 7 గంటలకు ఓటింగ్ మొదలవ్వాలి మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు ప్రశాంత వాతావరణం ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. మధ్యాహ్నం 1 వరకు ఓటర్లు లైన్ లో ఉంటే వారికి టోకెన్ అందించి వారికి మాత్రమే ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అనుమతించాలని తెలిపారు. 2 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని పోలింగ్ స్టేషన్, కౌంటింగ్ కేంద్రలలో ఎవ్వరికీ ఫోన్ అనుమతి లేదని తెలిపారు.గ్రామాల్లో బిఎల్ఓ లు 100 శాతం ఓటర్ స్లిప్స్ పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, తదితరులు ఉన్నారు.

## ఆదరించి ఆశీర్వదించండి

### సర్పంచ్ అభ్యర్థి కోడిపెల్లి చిన్న మల్లయ్య

**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి):**

ఆదరించి ఆశీర్వదించండి గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తా అని అన్నారం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి



కోడిపెల్లి చిన్న మల్లయ్య అన్నారు శుక్రవారం గ్రామంలో వార్డ్ మెంబర్ అభ్యర్థులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఇంటిల్లిపాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడత ఈనెల 17వ తేదీన జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో నన్ను నా వార్డు సభ్యులను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్రజలను కోరారు. తమ అమూల్యమైన ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల తోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఓటర్కు తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు మంచినీళ్ల దుర్గయ్య,బీరం బాపు,శేఖర్ రెడ్డి, తోపాటు కార్యకర్తలు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ

**ఖానాపురం, డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి):**



మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన పిండి దూడయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా మృతిని చిత్రపటానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జాటోత్ వినోద్ కుమార్ పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆరే సంపత్ కుమార్, నాయకులు వల్లె రవి, ఎమ్మ కొమురయ్య, గోవిందు పెద్ద రవి, గద్దం మల్లేష్, ముద్దునూరు రమేష్, చందు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోలింగ్ స్టేషన్ల..కలెక్టర్

**సిద్దిపేట, 12 డిసెంబర్ (వుదయం ప్రతినిధి)**

జిల్లాలోని రెండవ విడత మండలాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మిరుదొడ్డి తొగుట మండలాల్లో పలు క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దుబ్బాక మండలంలో పెద్ద గుండవెల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, హబ్సీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. అక్బర్ పేట–భూంపల్లి మండలంలో పోతిరెడ్డిపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్బర్ పేట–భూం పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఖాజీపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రుద్రారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మిర్దొడ్డి మండలంలో చెప్యాలా గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్వాల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తోగుట మండలంలో గుడికందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్ద మాసన్ పల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గల సౌకర్యాలను జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిపేందుకు అధికారులు పోలింగ్ స్టేషన్ లలో అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం విద్యుత్ సరఫరా, లైట్స్, ఫాన్స్, ర్యాంపు, మరుగుదొడ్లు, ఫర్నిచర్, తాగునీటివసతి ఇలా ప్రతిది పోలింగ్ స్టేషన్ లో ఉండాలని అధికారులను ఆదేశించారు.

## కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికల సందడి

**డిసెంబర్12 (వుదయం విలేకరి):**



ధర్మపురి పట్టణకేంద్రంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పార్లమెంట్ ఎన్నికలు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. 4 నుంచి 10వ తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఓటు వేశారు. ప్రత్యేక ఓటర్ కార్డులతో బూత్‌లకు చేరుకున్న విద్యార్థుల్లో ఓటింగ్‌పై విశేష ఆసక్తి కనిపిం చింది. ఎన్నికల ప్రచారం గత రెండు రోజులుగా తరగతి గదులు, ప్రాంగణం,గ్రంథాలయాల్లో సందడిగా సాగింది. పోస్టర్లు, నినాదాలు, చిన్న సమావేశాలతో అభ్యర్థులు తమ అజెండాను వివరించారు.పోలింగ్ ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల సమక్షం లో లెక్కింపు జరిపి విజేతలను ప్రకటించారు. పాఠశాల ప్రాంగణం లో జరిగిన సమావేశంలో ప్రధానో పాధ్యాయురాలు విజేతలకు శుభాకాంక్షలు తెలిపి బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య పాఠంగా జరిగిన ఈ ఎన్నికలు విద్యార్థుల్లో నాయకత్వం, కమ్యూనికేషన్, బాధ్యత విలువలను పెంపొందించాయని ఉపాధ్యాయు లు అభిప్రా యప డ్డారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చిలువేరి. శ్యామ్ సుందర్, ప్రిన్సిపాల్ నాగశ్వేత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయ విలువలకు ప్రతిరూపం కామ్రేడ్ సోమరాజన్న

**నర్సంపేట డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి:**



రాజకీయ సైద్ధాంతిక విలువలకు నిలువెత్తు నిదర్శనం కామ్రేడ్ సోమ రాజన్న ఆయన ఆశయ సాధననే ఘనమైన నివాళి అవుతుందని ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఎం సి పి ఐ (యు) వ్యవస్థాపకుల్లో ఒకరైన అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న 11వ వర్ధంతి సందర్భంగా వరంగల్ ఓంకార్ భవన్ లో కామ్రేడ్ సోమరాజన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ నగర కార్యదర్శి మాలోత్ సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాజకీయ విలువలను కోల్పోయిన ప్రస్తుత తరుణంలో అమరజీవి కామ్రేడ్ సోమ రాజన్న లాంటి త్యాగధనులను స్మరించుకోవడం ఎంతో అవసరమని కామ్రేడ్ సోమరాజన్న మార్క్సిజాన్ని అవగతం చేసుకొని సమాజంలో అంతరాలు పోవాలని అందుకు అడ్డుగా ఉన్న దోపిడి వర్గాలైన బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా పీడిత ప్రజలను చైతన్యం చేస్తూ వారికి అండగా నిలబడి పోరాటం చేయడంలో అగ్రగన్యుడిగా నిలబడ్డారని పార్టీలో కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన కాపాడుకునేందుకు శక్తికి మించి ప్రయత్నించేవాడని ప్రభుత్వ యంత్రాంగంతో ముక్కుసూటి తనంతో వ్యవహరించి నిజాయితీగా మాట్లాడేవారని పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు రాజకీయ తరగతులను బోధించడంలో తన వంతు పాత్ర పోషించారని అలాంటి గొప్ప యోధుడు నేటి తరాలకు కార్యకర్తలకు ఎంతో మార్గదర్శకంగా నిలిచాడని ఆయనను స్మరించుకోవడం అంటే ఆయన ఆశయ సాధనకు పూనుకోవడమే అందుకు కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర నాయకులు ఏగ్గని మల్లికార్జున్, మాలి ప్రభాకర్, అప్పనపురి నరసయ్య, ఐతం నాగేష్, సింగారపు దాసు, మహమ్మద్ మహబూబ్ బాషా, పరిమళ గోవర్ధన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

### సర్పంచ్ అభ్యర్థి మేకల శంకరమ్మ

**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి):**



సూరారం గ్రామ సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మేకల శంకరమ్మ అన్నారు శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామంలో జోరుగా ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా నన్ను గెలిపించండి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆశీస్సులతో గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రామానికి అధిక మొత్తంలో నిధులు తీసుకువచ్చి రోడ్డు, డ్రైనేజీ, పారిశుధ్య సమస్యలు లేకుండా చర్యలు చేపడతానని ఇందిరమ్మ గృహాలకు సంబంధించి అర్హులైన వారందరికీ ఇండ్లు వచ్చే విధంగా కృషి చేస్తానని ఈనెల 17వ తేదీన జరిగే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును తన ప్యానెల్ వార్డు మెంబర్ అభ్యర్థులకు సర్పంచ్ గా నాకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, సీనియర్ నాయకుడు మడక ప్రతాప్ రెడ్డి,చల్ల రాజిరెడ్డి, చల్ల రమేష్ రెడ్డి,చల్ల కృష్ణారెడ్డి,చల్ల మోహన్ రెడ్డి, బండం లచ్చిరెడ్డి, బండం శ్రీనివాస్ రెడ్డి, పిట్టల ధర్మయ్య, బాసాని శంకర్, వడ్లకొండ చంద్రం, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తా.. గుర్రపు సుమిత్ర శ్రీనివాస్..

**నిజాంసాగర్, డిసెంబర్ 10 (వుదయం ప్రతినిధి):**



నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఈ సర్పంచు ఎన్నికల్లో బరిలో ఉన్నానని, మరే ఇతర లాభాపేక్ష తమకు లేదని గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం మాగి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ మాట్లాడుతూ గత 6 నెలల క్రీతం ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో తన భర్త అయిన గుర్రపు శ్రీనివాస్ గ్రామం నుండి ఎమ్మెల్యేకు 200ల పైచిలుకు ఓట్లు వేయించారని, తమను సర్పంచుగా గెలిపిస్తే తాము ఎమ్మెల్యే వద్ద నుండి అభివృద్ధి పనులు, అట్టి పనులకు మంజూరు చేయించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఓటర్లకు తెలియజేస్తూ గ్రామ సర్పంచుగా తమను గెలిపించాలని కోరారు.అదేవిధంగా మరో అభ్యర్థిగా బరిలో ఉన్న మెంగారం నాగలక్ష్మీ శ్రీనివాస్(దత్తు) కలెక్టరేట్‌లో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కలెక్టర్‌చే సస్పెన్షన్ ఉత్తర్వులు పొందారని, అలాంటి వ్యక్తి గ్రామాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయగలుగుతారని వారు ప్రశ్నించారు. గ్రామస్థులు, ఓటర్లు ఈ విషయాన్ని గుర్తించి సర్పంచుగా గెలిపించాలని ఆమె కోరారు. వారి వెంట ప్రజాప్రతినిదులు, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో సిబ్బందిని నియమకం

శుక్రవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ రెండవ విడతలో మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ను నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే రెండవ విడత గ్రామ పంచా యతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4458 ప్రిసైడింగ్, అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు.

# కొల్లంపల్లి సర్పంచిగా బి. ఆర్. ఎస్ అభ్యర్థిని గెలిపించండి



**నారాయణపేట టౌన్ డిసెంబర్ 12(ఉదయం ప్రతినిధి):** నారాయణపేట నియోజకవర్గంలో నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామములో భారత రాష్ట్ర సమితి బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సిద్ధి సాయమ్మ వడెప్ప నీ గెలిపించాలని భారత రాష్ట్ర సమితి పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి అన్నారు. వారికి మద్దతుగా మాజీ శాసనసభ్యులు, బి.ఆర్.యస్. పార్టీ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి శుక్రవారం కొల్లంపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఫుట్ బాల్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మాజీ ఎంపీపీ అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ గ్రామ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు అయ్యారు.

## ఉంగరం గుర్తుకు మన ఓటు సర్పంచ్ ఎన్నికల్లో

# ఇంటి ఇంటా ప్రచారం



**అలంపూర్ డిసెంబర్ 12 (ఉదయం ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం అయిజ మండలం సంకాపురం గ్రామంలో అలంపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ బలపరిచిన సంకాపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థి కురువ రామాం జనేయులు తరపున అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటి ఓటర్లతో మామకమై ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, ఓటరు మహాశయులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాయపట్నం సబ్‌స్టేషన్‌లో దొంగతనం ఘటనపై మంత్రి అడ్లూరి సీరియస్

నూతన సామగ్రికి నిధులను వారం రోజుల్లో విడుదలకు ఆదేశాలు



**ధర్మపురి డిసెంబర్12(ఉదయం విలేకరి):** ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలోని గోదావరి లిఫ్ట్ సబ్ స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ కాపర్‌ను గుర్తు తెలియని దుండగులు దొంగిలించిన ఘటనపై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి శుక్రవారం ప్రాంతాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.సంబంధిత విభాగాధికారులతో మాట్లాడి ఘటనకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యంగా ప్రిన్సిపల్ సెక్రటరీ రాహుల్ బొజ్జను ఫోన్‌లో సంప్రదించి, దొంగిలించిన కాపర్ స్థానంలో కొత్త సామగ్రి ఏర్పాటు కోసం అవసరమైన నిధులను వారం రోజుల్లో విడుదల చేయాలని ఆదేశించారు.ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ నాయ కులు రాందేని మొగిలి,ఉయ్యాల. తిరుపతి,ఈర్ల మొండయ్య,కటిక కమ లాకర్,కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# నేరేళ్ల...రాయపట్నం.. గ్రామాల్లో పోలీసులు ఫ్లాగ్‌మార్చ్

- ప్రశాంత ఎన్నికల కోసం పోలీసులు సిద్ధంప్రజలు ఓటు హక్కు వినియోగం చుకోండి సీఐ రామ్ నరసింహారెడ్డి



**ధర్మపురి డిసెంబర్ 12(ఉదయం విలేకరి):**2వ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలపై, జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ పర్యవేక్షణలో ధర్మపురి సర్కిల్ పరిధిలో సీఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్ఐ మహేష్ నేతృత్వంలో సర్కిల్ సిబ్బందితో కలిసి నేరేళ్ల,రాయ పట్నం గ్రామాల్లో ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు,రాజకీయ నాయ కులు సహకరించాలని కోరారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించు కోవా లని సూచించారు.ఈ కార్యక్రమం లో ఎస్సె లు ఉదయ్ కుమార్, కృష్ణా సాగర్ రెడ్డి,ఎస్ఐ సతీష్, ధర్మపురి ఎస్సె-2 రవీందర్ కుమార్, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాన్సర్‌తో పోరాడుతున్న నటి.. సాయం చేయాలంటూ కరాటే కళ్యాణి రిక్వెస్ట్

హైదరాబాద్ : టాలీవుడ్‌లో సహాయ నటిగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న వాహిని అలియాస్ పద్మక్క ప్రస్తుతం తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో పోరాడుతూ ఐసీయూలో చికిత్స పొందుతున్న వార్త పరిశ్రమలో కలకలం రేపుతోంది. 1978లో జన్మించిన వాహిని, టెలివిజన్ ప్రేక్షకులకు 'జయ వాహిని' పేరుతో బాగా దగ్గరైంది. చిన్న పాత్రలతో కెరీర్ ప్రారంభించిన ఆమె అనేక తెలుగు, తమిళ సినిమాలు, టీవీ సీరియల్స్‌లో సహజమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సినిమాల కంటే టీవీ సీరియల్స్‌లో ఆమె ప్రయాణం మరింత బలంగా కొనసాగింది. జెమిని, ఈటీవీ వంటి ప్రముఖ చానెల్స్‌లో ప్రసారమైన అనేక సీరియల్స్‌లో నటిస్తూ మంచి గుర్తింపు సంపాదించారు. ఇటీవల ఆమె 'బహిర్భూమి' అనే సినిమాలో కూడా కనిపించారు.అయితే, ఈ టాలెంటెడ్ నటి ప్రస్తుతం రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. గత కొన్ని నెలలుగా చికిత్స పొందుతున్న ఆమె పరిస్థితి క్షీణించడంతో అవయవాల పనితీరులో లోపాలు కనిపించి ప్రస్తుతం ఐసీయూలో అత్యవసర చికిత్స అందిస్తున్నారు. వైద్యుల ప్రకారం, వాహినికి జరుగుతున్న నిరంతర చికిత్స, కీమోథెరపీ, శస్త్రచికిత్సలు, ఐసీయూ కేర్ కోసం ₹25 లక్షల నుంచి ₹35 లక్షల మధ్య ఖర్చు అవుతుందని తెలిపారు.

# రెండవ విడత ఎన్నికలు ప్రశాంతంగా, స్వచ్ఛందంగా జరుగుటకు ప్రజలు సహకరించాలి రావు



**గద్వాల డిసెంబర్ 12 (ఉదయం ప్రతినిధి):** జిల్లాలో రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికలు మల్దకల్, అయిజ, రాజోలి, వడ్డేపల్లి మండలాల్లో 14-12-2025న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరగనున్న నేపథ్యంలో, ఎన్నికలు శాంతియుతంగా మరియు నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, తెలిపారు. రెండో విడత ఎన్నికల నేపథ్యంలో 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్ ) అమల్లో ఉన్నందున ఎన్నికల కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకన్నా ఎక్కువ వ్యక్తులు గుంపులుగా గుమికూడరాదు. పోలింగ్‌కు ముందు నుండి అనగా 12-12-2025 సాయంత్రం 5:00 గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు, సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుంది. ఈ సమయంలో ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ వినియోగం, ర్యాలీలు, బైక్ ర్యాలీలు పూర్తిగా నిషేధం. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల లోపల, ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లే మార్గంలో లేదా దానికి సంబంధించిన వీధుల్లో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు, ఉద్రేకం లేదా ప్రలోభాలను సృష్టించకూడదు. పోలింగ్ కేంద్రం నుండి 200 మీటర్ల దూరం లోపల ఎలాంటి బూత్‌లను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదు. అభ్యర్థికి లేదా వారి పక్షాన ఒక్క బూత్‌ను మాత్రమే 200 మీటర్ల పరిధికి వెలుపల ఏర్పాటు చేయాలి. ప్రతి బూత్‌కు ఒక టేబుల్ మరియు రెండు కుర్చీలు మాత్రమే అనుమతించబడతాయి. బూత్‌ను టెంట్లు లేదా ఇతర మార్గాల ద్వారా మూసివేయడానికి వీలులేదు. బూత్‌ల ఏర్పాటుకు సంబంధించి రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా తెలియజేయాలి మరియు స్థానిక అధికారుల నుండి లిఖితపూర్వక అనుమతి తప్పనిసరిగా పొందాలి. ఓటు వేయడానికి బూత్ లోకి వచ్చే వారికి ఇచ్చే చీటీ లో వర్డ్ నెంబర్, ఓటరు క్రమ సంఖ్య ను రాసి ఇచ్చే చీటీలపై అభ్యర్థి పేరు లేదా గుర్తు లేదా రాజకీయ పార్టీ పేరు ఉండకూడదు. కేవలం తెల్ల కాగితంపై మాత్రమే రాసి/ ముద్రించాలి. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో లేదా 100 మీటర్ల పరిధి లోపల ఫోన్లు, కార్డ్‌లెస్ ఫోన్‌లు, వైర్‌లెస్ సెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఉపయోగించడానికి లేదా తమ వద్ద ఉంచుకోవడానికి అనుమతి లేదు. ఎన్నికల భద్రత దృష్ట్యా, మద్యం దుకాణాలు (వైన్ షాపులు) డిసెంబర్ 12వ తేదీ సాయంత్రం 05:00 గంటల నుండి 15వ తేదీ ఉదయం 10:00 వరకు పూర్తిగా మూసి ఉంచవలెను. ఎవరైనా మద్యం అక్రమంగా రవాణా చేసినా, నిల్వ చేసినా లేదా తమ వద్ద ఉంచుకున్నా , వారిపై కేసులు నమోదు చేయబడుతుంది.ఓటర్లు పోలింగ్ కేంద్రం లోపలికి గుర్తింపు కార్డ్ ( ఓటర్ కార్డు, ఆధార్ కార్డు మొదలగునవి..) మాత్రమే అనుమతించబడుతుంది. పోలింగ్ కేంద్రంలోకి సిరా (ఇంక్), వాటర్ బాటిళ్లు, కత్తులు లేదా భద్రతా సిబ్బంది అనుమానించే ఇతర ఎలాంటి వస్తువులను కూడా తమ వెంట తీసుకురావడానికి అనుమతి లేదు. పోలింగ్ పూర్తయ్యే వరకు పోలింగ్ కేంద్రాల పరిసరాలలో స్థానికేతరులు లేదా బయటి వ్యక్తులు ఎవరూ ఉండరాదు.ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్న వెంటనే, ఎక్కడా గుమిగూడకుండా వెంటనే తమ నివాసాలకు తిరిగి వెళ్లాలి. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రదర్శనలు నిర్వహించడానికి అనుమతి లేదు. నిషేధాన్ని ఉల్లంఘించి ఎవరైనా ర్యాలీలు నిర్వహించినట్లయితే, వారిపై ఎమ్ సి సి ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎస్పీ కోరడమైనది.

## సింధనూర్ గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

# కాంగ్రెస్ అధ్యక్షుడు మాస్టర్ మదుకుమార్

**అలంపూర్ డిసెంబర్ 12 (ఉదయం ప్రతినిధి)** "



జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం సిందనూర్ గ్రామంలో చివరి రోజు ప్రచారానికి ఐజ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, న్యాయవాది మాస్టర్ మధుకుమార్ హాజరై, కాంగ్రేస్ పార్టి బలపరిచిన అభ్యర్థుల తరపున ఎన్నికల ప్రచారం చేశారు. స్థానిక సర్పంచ్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సింధనూర్ సర్పంచ్ అభ్యర్థి వీరశేఖర్, ప్యానెల్ ప్రచారం ఈరోజు జోరుగా కొనసాగింది.ప్రచారంలో భాగంగా మాస్టర్ మధుకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రభుత్వంలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గుర్తు హ్యాండ్ బ్యాగ్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించి కోరారు. ఇకపై కూడా గ్రామాల అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకే ఓటు వేయాలని, సిందనూర్ సర్పంచ్ అభ్యర్థి వీరశేఖర్, ప్యానల్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు, వార్డు మెంబర్ అభ్యర్థులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతంలో 'రక్షణ సాంకేతికతలో

# పురోగతి'పై చర్చాగోష్ఠి

ఈనెల 18-19 తేదీలలో నిర్వహణ

- ముఖ్య అతిథిగా ఐఐటీహెచ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ డైరెక్టర్

**సంగారెడ్డి జిల్లా, రుద్రారం ,డిసెంబర్ 12 (ఉదయం ప్రతినిధి) :** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఈనెల 18-19 తేదీలలో అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతికతలో పురోగతి అనే అంశంపై రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిని నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకురాలు (కన్వీనర్) ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. అంతరిక్ష శాస్త్రం, రక్షణ సాంకేతిక పరిజ్ఞానాలలో ఉద్భవిస్తున్న ధోరణులు, ఆవిష్కరణలు, సహకార అవకాశాలను చర్చించడానికి నిపుణులు, పరిశోధకులు, విద్యావేత్తలను ఒకచోట చేర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రొఫెసర్ ప్రీతి వివరించారు.ఐఐటీ హైదరాబాదులోని డీఆర్ డీవో-పరిశ్రమ-విద్యా సంస్థ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (డీఐఏ సీవోఈ) డైరెక్టర్ డాక్టర్ జి. రామగురు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలియజేశారు. ఈ సెమినార్ ప్రారంభోత్సవంలో గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి. రామశాస్త్రి తదితరులు పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. ఈ సెమినార్ ను ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎండీ. అక్తర్ ఖాన్ సమన్వయం చేస్తారని కన్వీనర్ తెలిపారు.

## కిర్బీ బస్సు ప్రమాదంలో గాయపడిన కార్మికులను

# పరామర్శించిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే

**సంగారెడ్డి జిల్లా, పటాన్చేరు టౌన్ ,డిసెంబర్ 12 (ఉదయం ప్రతినిధి) :** ఇటీవల జరిగిన కిర్బీ బస్సు ప్రమాదంలో గాయపడిన కార్మికులను నేడు సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గారు,



భాజపా అనుబంధ కార్మిక విభాగం అయిన బి ఎం ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పరామర్శించారు. ప్రమాద వివరాలు తెలుసుకున్న వెంటనే, కార్మికుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలన్న సంకల్పంతో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గారు,బి ఎం ఎస్ కీలక నాయకులు ఆసుపత్రిని సందర్శించారు.సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ గారు, బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రదీప్ కుమార్ గారు, జిల్లా అధ్యక్షులు నరసింహారెడ్డి గారు, నాయకులు మహేష్, సురేంద్ర, వివి శ్రీను, మధు, రవి, నరేందర్ సింగ్ గార్లతో పాటు అనేక మంది బి ఎం ఎస్ అభిమానులు కూడ కలిసి గాయపడిన కార్మికులకు పరా మ ర్శ ల ఒదించారు. కార్మికుల ఆరోగ్యంపై పూర్తిగా సమాచారం తీసుకున్న నాయకులుఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రతి కార్మికును వ్యక్తిగతంగా క లిసిన నాయకులు, వారి ఆరోగ్య స్థితి, డాక్టర్లు అందిస్తున్న చికిత్స, అవసరమైన వైద్య సదుపాయాల గురించి పూర్తి సమాచారం సేకరించారు. కుటుంబ సభ్యులతో కూడా మాట్లాడి ధైర్యం చెప్పారు.

# అట్లకాడతో వాతలు.. చిన్నారిపై ట్యూషన్ టీచర్ దాష్టీకం

**హైదరాబాద్ :** అట్లకాడతో వాతలు.. చిన్నారిపై ట్యూషన్ టీచర్ దాష్టీకం హైదరాబాద్‌లోని ఫిల్మ్‌నగర్‌లో దారుణం చోటుచేసుకున్నది. ఓ చిన్నారిపై ట్యూషన్ టీచర్ దాష్టీకానికి పాల్పడింది. విచక్షణ మరచిన టీచర్ చిన్నారిపై 8 చోట్ల అట్ల కాడతో వాతలు పెట్టింది. దీంతో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. షేక్‌పేటలోని ఓయూ కాలనీకి చెందిన ఏడేండ్ల బాలుడు తేజ నందన్ ఒకటో తరగతి చదువుతున్నాడు. స్థానికంగా ఉన్న మానస అనే టీచర్ వద్దకు అతని తల్లిదండ్రులు ట్యూషన్‌కు పంపుతున్నారు.

## విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర

**మహబూబ్ నగర్ డిసెంబర్ 12(ఉదయం ప్రతినిధి):** విపత్తుల నిర్వహణకు పటిష్ట ప్రణాళిక సిద్ధం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు.వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాల నియంత్రణపై జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ మేజర్ జనరల్ సుధీర్ బాహల్ (రిటైర్డ్) వీడియో సమావేశం ద్వారా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పాల్గొన్నారు.వరదలు వచ్చినప్పుడు, పరిశ్రమలలో ప్రమాదాలు జరిగినప్పుడు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు స్పందించాల్సిన తీరుపై జిల్లాలలో మాక్ ఎక్సర్సైజ్ నిర్వహించాలని, దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సమీక్షించి పలు సూచనలు చేశారు. అనంతరం అధికారులతో స్థానిక



సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ సూచనలు, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వరదలు, పరిశ్రమ ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు సంభవించినప్పుడు అధికార యంత్రాంగం స్పందించాల్సిన తీరుపై మాక్ ఎక్సర్సైజ్ నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో భారీ వరదల సమయంలో నీటి విడుదల కోసం పైనున్న ప్రాంతాలు, దిగువ ప్రాంతాలతో సమన్వయం చేసుకుంటూ ఉండాలని అన్నారు.



విపత్తుల సమయంలో వెంటనే ఎన్.డి.ఆర్.ఎఫ్., ఆర్మీ, ఎస్.డి.ఆర్.ఎఫ్. వంటి ఏజెన్సీలకు సమాచారం వెళ్లేలా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య,అగ్నిమాపక శాఖ అధికారి కిషోర్,పశువంవర్ధక శాఖ అధికారి డా.మధు సూదన్ గౌడ్,డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లాదుర్గం మండలం వ్యాప్తంగా కాంగ్రెస్ కైవసం దక్కించుకుంది

- కాంగ్రెస్ అభ్యర్థులు 12 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు 4 మంది



**అందోల్ డిసెంబర్ 12 (ఉదయంప్రతినిధి):**, మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలంలోని 16 గ్రామ పంచాయతీలో తొలి విడత ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండలం 16వ సర్పంచ్ స్థానాలకు 12 కాంగ్రెస్ స్థానాలు కైవసం చేసుకోగా మిగిలిన 4 సర్పంచ్ స్థానాలు బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ సంబంధించిన అభ్యర్థులే సర్పంచులుగా గెలుపొందారు. అల్లాదుర్గం ముదిరాజ్ సౌమ్య , రెడ్డిపల్లి ఎస్ నరసింహారెడ్డి , వెంకట్రావ్ పేట్ శ్రీనివాస్ రెడ్డి ,కాయిదంపల్లి వంకిడి రేణుక , రాంపూర్ గోపాల్ రెడ్డి , మాందాపూర్ కోర్పోల్ రమ్య ,చిల్వర్ శశిధర్ రెడ్డి , బహిరన్ దిబ్బ వీరప్ప , ముప్పారం నీలకంఠ కవిత , గొల్లకుంట తాండ మన్య నాయక్ ,నడిమి తాండ శంకర్ నాయక్ , గడి పెద్దాపూర్ హరికృష్ణ , అప్పాజీపల్లి గందెలి రవి ,ముస్లాపూర్ పడిగే జ్యోతి , చేవెళ్ల మచ్చేందర్ ,సీతా నగర్ శోభ , మండల వ్యాప్తంగా కాంగ్రెస్ గెలుపుకు నాంది పలికింది. ఎన్నికల పోలింగ్ కౌంటింగ్ ప్రక్రియ రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. గెలుపొందిన అభ్యర్థులు వివరాలు అధికారులు అధికారికంగా ప్రకటించారు

# ఆరోగ్యం అనేది మనందరి ప్రాథమిక హక్కు

- ఆరోగ్యమే మహాభాగ్యం అనే నినాదంతో ముందుకు సాగాలి
- ఆరోగ్యవంతమైన సమాజమే-అభివృద్ధి చెందిన సమాజం
- సీనియర్ సివిల్ జడ్జి పథకాల మీద అవగహన కలిపించారు-- జూనియర్ సివిల్ జడ్జి



**నారాయణపేట టౌన్ డిసెంబర్ 12 (ఉదయం ప్రతినిధి) :** నారాయJనినాదంతో ముందుకు సాగుదాం. అందరికీ సంపూర్ణ ఆరోగ్యం, సురక్షితమైన భవిష్యత్తు అందించేందుకు మన వంతు కృషి చేద్దాం. భారతదేశంలో ఆరోగ్య బీమా, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడం, ప్రైవేట్ రంగాన్ని కలుపుకొని పోవడం ద్వారా అందరికీ ఆరోగ్యం అందించవచ్చు. సుశిక్షితులైన వైద్య సిబ్బంది, మందులు, సౌకర్యాలు అందుబాటులో ఉంచి, ప్రజలపై ఆర్థిక భారం తగ్గించలి. టీబీ, డెంగ్యూ వంటి వ్యాధులు ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన వారిని ఎక్కువగా బాధిస్తాయి. ఈ వ్యాధుల నివారణకు, ప్రజారోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలి. అనారోగ్యం వచ్చినప్పుడు, వైద్య ఖర్చుల భారం వల్ల ఏ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకూడదు. గవర్నమెంట్ నుంచి వచ్చే స్కీమ్స్ గురించి వివరించారు. అందరికీ ఉచిత లేదా తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించడం మన లక్ష్యం.ప్రజారోగ్య వ్యవస్థ బలంగా ఉంటేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. సుశిక్షితులైన వైద్య సిబ్బందిని, అత్యాధునిక వైద్య సదుపాయాలను అన్ని వేళలా అందుబాటులో ఉంచాలి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం ఉండకూడదు. మన ఆరోగ్యం మన చేతుల్లో కూడా ఉంది. పరిశుభ్రత, మంచి అలవాట్లు పాటించడం ద్వారా వ్యాధులను నివారించుకోవచ్చు. ప్రజారోగ్య వ్యవస్థ పటిష్ఠంగా ఉంటే, మిగతా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించవచ్చు అని తెలిపారు . సాధారణ చికిత్సలతో పాటు అత్యవసర సేవలనూ పటిష్ఠపరచే దిశగా వైద్య వ్యవస్థలను అభివృద్ధి చేసుకుంటేనే అందరికీ ఆరోగ్య భద్రత కల్పించలి. ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందలి, అందరం కలిసి ఆరోగ్యకరమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మిద్దాం. 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావోచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కే.సురేష్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ , కే.లక్ష్మి పతి గౌడ్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మరియు విజయ్ కుమార్ (ఎం.పీ.హెచ్.ఈ.ఓ), అశోక్ కుమార్ (ఎం.పీ.హెచ్.ఈ.ఓ), వి.కుర్మన్న ( రురల్ హెడ్ కానిస్టేబుల్), డాక్టర్.ఎస్.బాలాజీ రావు (ఆర్.ఎం.ఓ) పారాలీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో

# అన్న ప్రసాద వితరణ

**మధిర,డిసెంబర్ 12(ఉదయం ప్రతినిధి) :**మధిర శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయడం జరిగినది.అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ పాత్రికేయులు ప్రజాపక్షం ఆర్సీ ఇంచార్జ్ కాకరపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్నిదానాలలో కెల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రతి ఒక్కరూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని,అన్నదాతలను ప్రోత్సహించాలని కోరారు.శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవ్యాలయంలో ప్రతి శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల



దేవాలయ కమిటీని అభినందించారు.చెడే సతీష్,ఈశ్వరి వివాహ దినోత్సవం సందర్భంగా కొల్లా నాగేశ్వరరావు ధర్మపత్ని స్వరాజ్యలక్ష్మి తిధి సందర్భంగా కుమారుడు కృష్ణ ప్రసాదు ధర్మపత్ని స్వాతి, సముద్రాల వెంకటేశ్వరరావు వర్ధంతి సందర్భంగా కుమారుడు సముద్రాల ఉపేంద్ర,ధర్మపత్ని లక్ష్మీ శైలజ ఆర్థిక సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్య క్రమంలో పల్లపోతు ప్రసాదరావు,కుంచం కృష్ణారావు, కపిలవాయి జగన్మోహన్ రావు, దాచేపల్లి రాము,కాజా చక్రధర రావు, చెడే రామ కోటేశ్వరరావు,భవిరిశెట్టిసాంబ శివరావు,వేముల నవీన్ కుమార్,పెరుమాళ్ళవెంకటసత్యనారాయణ,కొత్తమాసురామారావు,కాజా శ్రీనివాసరావు,నేరేళ్ల శ్రీనివాసరావు,సముద్రాల పాపారావు,డోకుపర్తి జగన్మోహిని,పల్ల పోతుకృష్ణ మూర్తి,లీలావతి,కొల్లా శ్రీనివాసరావు,బిక్కి వెంక టెశ్వర రావు,అనిత,వేములపల్లి ప్రసాద్,ఇరుకుళ్ళ సురేష్,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్ తదితరులుపాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక

**జయశంకర్ భూపాలపల్లి ,డిసెంబర్ 12,(వుదయం జిల్లా ప్రతినిధి):**
మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు మహాదేవపూర్ మండలంలోని సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి, మడక ప్రతాపరెడ్డి, రత్న మహేశ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రాజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ చల్ల రమేష్ రెడ్డి ,కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ చల్ల కృష్ణారెడ్డి, మరియు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల మోహన్ రెడ్డి, బండం లచ్చిరెడ్డి, బండం శ్రీనివాస్ రెడ్డి, పిట్టల ధర్మయ్య, బాసాని శంకర్, వడ్ల కొండ చంద్రం లను కాంగ్రెస్ పార్టీలోకి మంత్రి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శబరిమల కు ఆర్టీసీ బస్సుసౌకర్యం

- డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి

**నర్సంపేట ,డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి);**
నర్సంపేట తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట ఆర్టీసీ డిపో నుండి శబరిమళ యాత్ర అయ్యప్ప గురు స్వామి శానబోయిన నరేష్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు 14/12/2025(ఆదివారం )రోజున మధ్యాహ్నం 02 గంటలకు సూపర్ లగ్జరి బస్సు బయలుదేరి శబరిమళ యాత్ర లో వివిధ పుణ్య క్షేత్రాలు దర్శించుకుని తిరిగి 20/12/2025రోజున నర్సంపేట చేరుకుంటుంది అని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకెవరైనా శబరిమల యాత్రకు వెళ్ళదలుచుకుంటే డిపోలో సంప్రదించవలసిందిగా తెలియజేశారు. మరిన్ని వివరాలకు 9704644543,,9989038476 నెంబర్లను సంప్రదించాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది రమేష్,శ్రీనివాస్,గురుస్వామి నరేష్, లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ గోల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# ఇండ్ల పట్టాలు ఇప్పించాలంటూ ఏం సిపిఐ (యు) ఆందోళన



**నర్సంపేట ,డిసెంబర్ 12 వుదయం ప్రతినిధి):**
నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులోని సర్వేనెంబర్ 111 లో ప్రభుత్వ భూమిలో గత ఐదు సంవత్సరాలుగా నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని వారికి ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని తక్షణమే పట్టాలు ఇప్పించి శాశ్వత హక్కులు కల్పించాలని ఎంసిపిఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ఎం సి పి ఐ (యు) పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో డిటి రేణుక కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధా, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్త కొండ రాజమౌళి మాట్లాడుతూ ఐదేళ్లుగా ఇక్కడ పేదలు ఒంటరి మహిళలు అత్యంత దుర్భర పరిస్థితిలో జీవితం గడుపు తున్నారని పాలకవర్గాలు వీరి సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని విమర్శించారు. సరైన మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి వీరికి పట్టాలిచ్చి పేదలను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు జన్ను విజయ, మెరుగు జయ, కాకి కోమల, గొడిశాల లక్ష్మి, పిట్టల పద్మ , బెజ్జంకి పుష్ప , సుమ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలోదూసుకెళ్తున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మాడ్రాజు వెంకన్న

**ఖానాపురం, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి):**
మండలంలోని ధర్మారావుపేట గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మాడ్రాజు వెంకన్న ఉంగరం గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ, నేను ధర్మరావుపేట గ్రామం కోసం శ్రీ పగడాల వెంకటేశ్వరస్వామి నూతన ఆలయాన్ని నిర్మించి స్వామివారిని గ్రామస్తుల సమక్షంలో ప్రతిష్టాపన కార్యక్రమాన్ని చేశామని అలాగే పలు దేవతలను ప్రతిష్టాపన కార్యక్రమాలను గ్రామస్తుల సమన్వయంతో చేశామని తెలుపుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రైతుల పంటలకు కావలసిన



యూరియాను అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని యూరియా బస్తాల టోకెన్ల కోసం యూరియా బస్తాల కోసం రైతుల ధాన్యం బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వం పెడుతున్న బాధలను ఇంటింటికి వివరిస్తూ ఈ నెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న సర్పంచిగా నన్ను నా ప్యానల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులను కార్యకర్తలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జయమ్మవెంకటన్న ప్రచారం జోరు

**ఖానాపురం, డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి):**
మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శివరాత్రి జయమ్మ వెంకటన్న కత్తెర గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి విస్తృతంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఇంటిల్లిపాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుల రుణమాఫీగాని, ఫ్రీ బస్ సౌకర్యంగాని, ఇందిరమ్మ ఇండ్లనుగాని తదితర పథకాలను ప్రతి ఓటర్కు తెలుపుతూ, నా గెలుపుతో గ్రామ రూపురేకలని మారుస్తానని గ్రామస్తులకు




తెలుపుతూ, ఈనెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులు కార్యకర్తలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్, మాజీ సర్పంచ్ భూక్య నరసింహనాయక్ తోపాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు రైతులు ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ పుణ్యక్షేత్రం

# కాలభైరవ దేవస్థానంలో భక్తుల కొలహాలం

- దేవాలయం ప్రాంగణం మొత్తం బంతి పూలతో అలంకరణ..
- తెల్లవారుజామునండి దర్శనాల కోసం క్యూ లైన్ లలో వేచి ఉన్న భక్తులు.
- దర్శనం కోసం రెండు గంటల సమయం
- పెద్ద ఎత్తున తరలివచ్చిన అయ్యప్ప స్వాములు.
- కుటుంబ సమేతంగా వచ్చి కాలభైరవుని దర్శించుకుంటున్న ఓరుగల్లు ప్రజలు.

**హనుమకొండ, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి) :**
హనుమకొండలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సిద్దులు గుట్టలో స్వయంభుగా వెలసిన కాలభైరవుని దేవస్థానంలో ఈరోజు కాలభైరవ జయంతి సందర్భంగా భైరవష్టమి ఘనంగా నిర్వహించారు. కాలభైరవ దేవాలయ ప్రధాన పూజారి వినయ్ ఆధ్వర్యంలో తెల్లవారుజామున 3 గంటల నుండి కాలభైరవునికి అభిషేకాలు నిర్వహించి, అనంతరం అర్చనలు, అలంకరణ చేసిన తరువాత భక్తుల దర్శనార్థలు ఏర్పాటు చేశారు. కొండపై కొలువైన కాలభైరవుని దర్శించుకోవడానికి ఓరుగల్లు నగర ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. దేవాలయాన్ని పూర్తిగా బంతిపూలతో అద్భుతంగా అలంకరించడమే కాకుండా ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో వేలాది మంది ఈరోజు కాలభైరవుడ్ని దర్శించుకున్నారు. అనగా అష్టమి, భైరవాష్టమి రోజున కలభైరవ జయంతి రోజున జరిగే ప్రత్యేక యజ్ఞాలు కూడా నిర్వహించడంతో భక్తులు యజ్ఞంలో కూడా పాల్గొని స్వామివారి కృపకు పాత్రుల





య్యారు. అనంతరం అక్కడ మహాన్న దానంలో పాల్గొని ప్రసాదాలు కూడా స్వీకరించారు. భక్తులు వేలాదిగా తరలిరావడంతో సిద్ధుని గుట్ట మొత్తం భక్తులతో కిటకిటలాడింది. క్యూలైన్లలో రెండు గంటలకు పైగా వేచి ఉండి కాలభైరవుని దర్శించుకున్నారు. అదేవిధంగా గ్రహదోషాలు, కుజ దోషాలు, ఎలాంటి ఉన్నా కూడా తొలగిపోవాలని భైరవ దీపాన్ని వెలిగించారు. ప్రతి నెల అష్టమి, అమావాస్య పర్వదినాన నిర్వహించే అభిషేక అర్చనలలో ప్రత్యేకంగా భక్తులు పాల్గొని దోషాలు తొలగించుకొని పిల్లలు కుటుంబ సమేతంగా ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో ముందుకు సాగాలని ఆ దేవున్ని ప్రార్థించారు. కాలభైరవి జయంతి ఉత్సవాలలో పెద్ద ఎత్తున మహిళలు కుటుంబ సమేతంగా వచ్చి దర్శనాలు చేసుకొని పూజల్లో పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ రావుల కోమల కిషన్, 53వ డివిజన్ సోదా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఆహారమే ఆరోగ్యకరం

- ప్రిన్సిపాల్ జ్యోతి

**హనుమకొండ టౌన్, డిసెంబర్ 12,(వుదయం ప్రతినిధి) :**
సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న అనారోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని సహజ సేంద్రీయ ఆహార ఉత్పత్తులను వినియోగించడమే ఉత్తమమని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సహజ సేంద్రీయ ఆహార ఉత్పత్తుల ప్రదర్శనను ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారని పేర్కొంటూ దీనికి ప్రధాన కారణం సహజ ఆహారానికి దూరమవడమేనని అన్నారు. రసాయనాలు కలిగిన ఆహార పదార్థాల వల్ల అనేక రకాల వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. సహజ వ్యవసాయ పద్ధతుల ద్వారా ఉత్పత్తి చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల శరీర ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె స్పష్టం చేశారు.



బహిరంగ మార్కెట్లో ఈ ఉత్పత్తులు అధిక ధరలకు లభిస్తున్నప్పటికీ కళాశాలలో నిర్వహిస్తున్న ప్రదర్శనలో తక్కువ ధరలకు నాణ్యమైన సహజ ఆహార ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్లాస్టిక్ సంచుల వినియోగం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరిస్తూ సహజ ఆహార ఉత్పత్తిదారులు తయారు చేస్తున్న బయో ప్లాస్టిక్ సంచులను ఉపయోగించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, సహజ ఆహార ఉత్పత్తుల స్టాల్స్ నిర్మాణ అధికారి బయ్య సారయ్య, మిల్లెట్స్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్, కళాశాల అధ్యాపకులు, స్టాల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**హనుమకొండ, డిసెంబర్ 12, (వుదయం జిల్లా ప్రతినిధి) :**
ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకునేలా చైతన్య పరచడం ద్వారా వారికి వైద్య పరమైన ఖర్చును తగ్గించవచ్చునని హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాది ఎం.కవిత పేర్కొన్నారు.
ఈరోజు యూనివర్సల్ హెల్త్ కవరేజ్ డే సందర్భంగా హనుమకొండ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా లష్కర్ సింగారం పట్టణ ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్థానిక వైద్యాధికారి డాక్టర్ హైదర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశములతో జాతీయ మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతు



న్న వివిధ ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు తెలియజేసేలా అలాగే డాక్టర్లు సిబ్బంది అందిస్తున్న సేవలను వారు సద్వినియోగం చేసుకొని వైద్య పరంగా తమకయ్యే ఖర్చు తగ్గించుకునేలా అవగాహన కలిగించడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితోపాటు పారా లీగల్ వాలంటీర్లు కూడా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వపరంగా అందిస్తున్న ఆరోగ్య కుటుంబ సంక్షేమ సేవలు, ఉచితంగా అందించే డయాగ్నొస్టిక్ సేవలు ,మందులు , వైద్య సలహాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒత్తిడిని అధిగమించడం అలాగే మంచి ఆహారపు అలవాట్ల ద్వారా జీవనశైలి వ్యాధులను నియంత్రించ వచ్చునన్నారువైద్యాధికారి డాక్టర్ హైదర్, జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి 33 జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ద్వారా అందిస్తున్న సేవలు, ఆయుష్మాన్ భారత్, NCD, టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఆరోగ్యశ్రీ, తదితర అంశాలను హాజరైన ప్రజలకు వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ కె రవి లీగల్ సర్వీసెస్ అథారిటీ అందిస్తున్న సేవలను తెలియజేయడంతో పాటుగా క్షేత్రస్థాయిలో డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు.హెల్త్ సూపర్వైజర్లు ఇ బాబు, మరియా థామస్ హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్,ఏఎన్ఎంలు ఆశాలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి వల్లే శ్రీనివాస్ ప్రచారం జోరు

**ఖానాపురం, డిసెంబర్ 12 , (వుదయం ప్రతినిధి):**
కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థిగా నన్ను నా వార్డు సభ్యులను గెలిపించండి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ సర్పంచ్ కత్తెర గుర్తు అభ్యర్థి వల్లే శ్రీనివాస్ గ్రామ ప్రజలకు తెలిపారు. మండలంలోని ధర్మారావుపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుతో వార్డు సభ్యులతో కలిసి విస్తృతంగా గ్రామంలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఇంటి




ల్లిపాదికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను వివరిస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచిని వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను ఓటర్లను కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్ల తోపాటు అనేక సంక్షేమ పథకాలను ప్రతి ఓటర్కు తెలుపుతూ, ఈనెల 17న నిర్వహించే సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నన్ను నా ప్యానెల్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను గ్రామస్తులను నాయకులు కార్యకర్తలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ టీకా హ్యూమన్ పాపిల్లోమా

# వైరస్ పైన వైద్యాధికారులు, సిబ్బందికి శిక్షణ

**వరంగల్, డిసెంబర్ 12 ,(వుదయం జిల్లా ప్రతినిధి) :**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము వరంగల్ మీటింగ్ హాల్లో డాక్టర్ బి సాంబశివరావు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ అధ్యక్షతన నేడు సర్వైకల్ క్యాన్సర్ టీకా (హెచ్ పి వి) హ్యూమన్ పాపిల్లోమా వైరస్ పైన జిల్లా వైద్యాధికారులకు సూపర్వైజర్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ 14 సంవత్సరాల వయసు పూర్తి చేసుకున్న 15 సంవత్సరాల వయసు దాటని బాలికలను గుర్తించి వారి వివరాలను యూవిన్ పోర్టల్ లో నమోదు చేయాలని తెలిపినారు. ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులు,



సిబ్బంది మైక్రో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని హెచ్ పి వి వ్యాక్సిన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉండాలని తెలిపినారు. డిప్యూటీ డిఎంహెచ్వో, డి ఐ ఓ డాక్టర్ ప్రకాష్ మాట్లాడుతూ హెచ్ పి వి వ్యాక్సిన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలో ఆదేశాలు జారీ చేస్తారని దానికి అనుగుణంగా వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని ప్రజలలో అవగాహన కల్పించాలని ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వలన గర్భస్థ ముఖ ద్వారా క్యాన్సర్ వ్యాధి రాకుండా ఉంటుందని వివరించాలని తెలిపినారు. అనంతరం ఈనెల 18 డిసెంబర్ నుండి 31 డిసెంబర్ వరకు కుష్టు వ్యాధి పైన అవగాహన, నిర్ధారణ కార్యక్రమాలు ఇంటింటి సర్వే ద్వారా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ సరిత, డాక్టర్ ఇక్తార్ అహ్మద్ ,ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో , డీపీఎంఓలు, సూపర్వైజర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యవంతులుగా ఎదగాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు

**వరంగల్, డిసెంబర్ 12, (వుదయం జిల్లా ప్రతినిధి) :**
వరంగల్ పోచమ్మ మైదాన్ కెమిస్ట్ భవనంలో శుక్రవారం రోజున జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "అంతర్జాతీయ సార్వత్రిక ఆరోగ్య కవరేజ్ దినోత్సవం డిసెంబర్ 12" పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీనివాసరావు హాజరయ్యారు.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ సాంబశివరావు మాట్లాడుతూ... వరంగల్ జిల్లాలో వైద్య ఆరోగ్య వసతులు పట్టణము నుండి ఆదివాసి పల్లె వరకు ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు ఉన్నాయి జనాభాను దృష్టిలో ఉంచుకొని,అందరికీ ఆరోగ్య సేవలు, సౌకర్యం కల్పిస్తున్నామని అన్నారు.
అందరికీ ఆరోగ్యం పొందే హక్కు ఉంది కాబట్టి అందరం ఆరోగ్య వసతులుసౌకర్యాలు వినియోగించుకొని, ఆరోగ్యవంతులుగా ఎదుగుదామని, "ఆరోగ్యమే మహాభాగ్యము " అని అందరు గ్రహించాలని కోరినారు. వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ




వారు అందించిన సహకారంతో, ఇంకా మా ఆరోగ్య వసతులను మెరుగు పరచుకుంటామని అన్నారు. ఎంజీఎం హాస్పిటల్ సూపరిండెండెంట్ డాక్టర్ హరిచంద్ర రెడ్డి మాట్లాడుతూ
హాస్పిటల్లో అన్ని విభాగాలకు అన్ని వైద్య సేవలు అందిస్తున్నామని, ప్రజలు ఈ సౌకర్యాలను వైద్య సేవలను వినియోగించుకొని సిబ్బందికి సహకరించాలని కోరినారు. వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ డిప్యూటీ చీఫ్ లీగల్ ఏయిడ్ కౌన్సిల్ శ్రీనివాస రావు గారు మాట్లాడుతూ... అంతర్జాతీయ ఆరోగ్య కవరేజ్ దినోత్సవం పురస్కరించుకొని ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటా తిరిగి మహిళల శిశువుల వయోవృద్ధుల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు పరీక్షలు మందుల సౌకర్యం కల్పించాలని కోరినారు, వరంగల్ జిల్లాలో పట్టణ మండల గ్రామ స్థాయిలలో ప్రజలందరికీ ఆరోగ్య సౌకర్యం ఆరోగ్య వసతులు కల్పించాలని కోరినారు. జెన్ను ఆనంద కుమార్ ఎక్స్ ఏ జి పి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో సమస్యలు ఉంటే డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ వరంగల్ గారికి తెలియజేస్తాయి వారికి తగిన సహాయం అందిస్తామని తెలిపినారు.
సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు మల్లారెడ్డి మాట్లాడుతూ... ఎంజిఎం హాస్పిటల్ యందు వయోవృద్ధులకు ఓపి లైను మెరుగుపరచాలని, ఎంజీఎం హాస్పిటల్ నందు జెరియాట్రిక్ వార్డు ఏర్పాటు చేయాలని కోరినారు. కేఎంసి సూపర్ స్పెషాలిటీ యందు అచటనే రిజిస్ట్రేషన్ ఏర్పాటు చేసి, వయోవృద్ధులకు ప్రత్యేక లైన్ ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ప్రత్యేక వయోవృద్ధుల శిబిరం ఏర్పాటు చేసి వయవృద్ధులకు వయసు రీత్యా వచ్చే వ్యాధులను ఎదుర్కోవడానికి ప్రత్యేక వయోవృద్ధుల ఇంజక్షన్ ఇవ్వవలసిందిగా కోరినారు. స్థానిక కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బందితో హెల్త్ క్యాంపు ప్రజల సౌకర్యార్థము నిరంతరము నిర్వహించాలని కోరినారు.
ఈ కార్యక్రమం లో ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట డి సి హెచ్ ఎస్ డాక్టర్ రామ్మూర్తి, ఎంజీఎం సీకేఎం ఆర్ఎంవోలు ,ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, డిప్యూటీ డెమో, వైద్య ఆరోగ్య సిబ్బంది ,వయోవృద్ధులు, ప్రజలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాన్ని తీర్చిదిద్దుతా




- రాగంపేటలో బిజెపి సర్పంచ్ అభ్యర్థి అశోక్ ప్రచారం విస్తృతం.

**ఖానాపురం, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి):**
ఒక్కసారి రాగంపేట ప్రజలు గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థి కత్తెర గుర్తుకు అవకాశం ఇస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మన గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని భారతీయ జనతా పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాదారపు అశోక్ గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామంలోని వార్డు సభ్యులతో గ్రామస్తులతో బిజెపి నాయకులతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా గ్రామానికి వచ్చే నిధుల గురించి ప్రతి ఓటరుకు ప్రతి ఇంటి వ్యక్తులకు వివరిస్తూ, ఈ నెల 17న నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా నాకు నా ప్యానల్ గ్రామస్తులు మంచి మనసుతో ఓటు వేసి గెలిపించాలని గ్రామ స్తులను నాయకులను కార్యకర్తలను మహిళలను రైతులను అనుబంధ సంఘాలను కోరుతున్నట్టు బిజెపి సర్పంచ్ అభ్యర్థి అశోక్ తెలిపారు.

# గ్రామ సుందరీకరణే లక్ష్యం

- అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం సర్పంచ్ అభ్యర్థి హసీనాబానో అక్బర్ ఖాన్

**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి):**
గ్రామ సుందరీకరణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ



సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆశీర్వదించి అవకాశం ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి హసీనా బానో అక్బర్ ఖాన్ కోరారు.శుక్రవారం మహాదేవపూర్ మండలకేంద్రంలో 9, 10 వార్డుల్లో కాంగ్రెస్ వార్డు అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ఆశీస్సులతో మహాదేవపూర్‌ను అభివృద్ధిలో రోల్ మోడల్ గా నిలబెడతామని అన్నారు.గ్రామంలో పూర్తి డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, శుద్ధి నీటి సరఫరా ప్రజలకు అందించేలా ప్రణాళిక సిద్ధం చేశామని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు చేరేలా కృషి చేస్తాం అని హామీ ఇచ్చారు. అదే కాక గ్రామంలో కోతులతో ప్రజలు ఎదురుకునే సమస్యను పరిష్కరించే విధంగా కార్యచరణ చేపడతామని అన్నారు ఇచిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం ,ఫ్రీ కరెంటు,ఫ్రీ బస్సు,రైతు భరోసాతో పాటు సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు.ఈ ప్రచార కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యురాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి శ్రీలతఅశోక్ గ్రామంలో విస్తృత ప్రచారం

**ఖానాపురం, డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి):**
మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆబోతు శ్రీలత అశోక్ ఉంగురం గుర్తుతో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు రైతులకు చేసిన అభివృద్ధి రైతుబంధు రైతు బీమాతో పాటు పలు పథకాలను వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి రైతుల పంటలకు కావలసిన యూరియాను అందించడంలో చేస్తున్న నిర్లక్ష్యాన్ని వివరిస్తూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ప్రాముఖ్యమైన సద్దుల బతుకమ్మ పండుగ రోజు బతుకమ్మను పట్టుకొని మహిళలు బతుకమ్మను ఆడడానికి వెళుతున్న క్రమంలో యూరియా లారీ వస్తుందన్న సమాచారంను గ్రామస్తులకు మహిళలకు సొసైటీ మాజీ డైరెక్టర్ ఆబోతు అశోక్ ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఆబోతు శ్రీలత భర్త సమాచారం ఇవ్వడంతో మహిళలు బతుకమ్మ పండుగ




ఆడేదాన్ని వదిలి యూరియా టోకెన్ల కోసం లైన్ లో మహిళలు వృద్ధులు రైతులు యువకులు విద్యార్థులు యూరియా బస్తాల టోకెన్ల కోసం యూరియా బస్తాల కోసం రాత్రనకా పగలనకా ఎండనక వాననక నిలబడ్డ సంఘటనలను ఓటర్లకు గుర్తుచేస్తూ రైతులకు గ్రామస్తులకు యువకులకు కావలసిన సమాచారాన్ని అందించడంలో నేను ఎంత కృషి చేస్తున్నాను మీ అందరికీ తెలుసు అని గుర్తు చేస్తూ, రైతుల ధాన్యం బోనస్ డబ్బుల కోసం ప్రభుత్వం పెడుతున్న బాధలను ఇంటింటికి వివరిస్తూ, గ్రామంలో నేను సొసైటీ డైరెక్టర్గా ఉన్న సమయంలోనే గ్రామంలో గ్రామస్తులందరి సహకారంతో రైతుల శ్రేయస్సుకోసం యూరియా బస్తాలనుగాని సీడ్ ధాన్యాన్నిగాని నిలువ చేయడానికి గోదామును చైర్మన్ తో కొట్లాడారు

# స్వతంత్ర అభ్యర్థి రాజునాయక్ జోరుగా ప్రచారం

- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా 17న గెలవగానే 18న గ్రామంలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ.
- గ్రామాన్ని అభివృద్ధి చేసే మేనిఫెస్టోను విడుదల.

**ఖానాపురం, డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి):**
మండలంలోని కొత్తూరు గ్రామంలోని ప్రజలందరూ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి అజ్మీర రాజునాయక్ ఉంగరం గుర్తుకే ఓటు వేసి ఈనెల 17న గెలిపియగానే ఈనెల 18 న గ్రామంలోని గ్రామస్తులందరి సమక్షంలో అంబేద్కర్ విగ్రహావి ఊరేగింపు నిర్వహించి గ్రామస్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా అంబేద్కర్ విగ్రహాన్ని ప్రజల సమక్షంలో ఆవిష్కరిస్తామని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి గ్రామస్తులకు అభయమిస్తూ, గ్రామంలో వార్డు సభ్యులతో గ్రామస్తులతో కలిసి గ్రామంలో విస్తృ



తంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థి వార్డు సభ్యులతో కలిసి గణపతి సెంటర్లో ఉన్న మాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి. స్వతంత్ర అభ్యర్థి గ్రామానికి చేసే మంచి పనుల మేనిఫెస్టోను వార్డు సభ్యుల గ్రామస్తుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటి వారికి స్వతంత్ర అభ్యర్థి మేనిఫెస్టోలో పెట్టిన హామీలన్నీ వివరిస్తూ హామీలన్నీ తెలవగానే నెరవేరుస్తానని గ్రామస్తులకు తెలుపుతూ నన్ను నా ప్యానెల్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను నాయకులను కార్యకర్తలను గ్రామస్తులను మహిళలను రైతులను కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి డిసెంబర్ 12(వుదయం జిల్లా ప్రతినిధి):**
రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని శుక్రవారం మహదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని గ్రామ పంచాయతీల వార్డు మెంబర్లుగా సర్పంచులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చు నిర్వహణపై ఒక రోజు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహాదేవపూర్ మండల ఎన్నికల అబ్జర్వేర్ సతీష్ మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే ప్రతి ఒక్కరూ నూతనంగా బ్యాంకులో ఖాతా తీయవలసి ఉంటుందని, వార్డ్ మెంబర్ 30 వేల రూపాయల వరకు ఎన్నికల ఖర్చు చేయాలనీ, అదేవిధంగా సర్పంచి అభ్యర్థులు 2011 జనాభా లెక్కల ప్రకారం 5000 జనాభా లోపు ఉన్న గ్రామపంచాయతీలో 1,50,000 వరకు, 5000 పైన జనాభా ఉన్నచో రెండు లక్షల యాభై వేలు వరకు ఎన్నికలలో ఖర్చు చేయుటకు అవకాశం ఉందని అన్నారు. సంబంధిత అభ్యర్థులు ఎన్నికలు పూర్తి కాగానే మండల పరిషత్ కార్యాలయంలోని ఎన్నికల ఖర్చు అబ్జర్వర్ కి జమ, ఖర్చుల వివరాలు అందజేయాలని అన్నారు అనంతరం మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలపై ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్ర నాథ్,తదితరులు పాల్గొన్నారు.



# అభ్యర్థులు డబ్బు ధారపోసి ఆగం కావద్దు

- కేంద్రం నిధులతోనే పల్లెల్లో ప్రగతి
- బిజెపి మద్దతు దారులను గెలిపించండి 10 లక్షల నిధులు ఇస్తా
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు ఎంపీ డీకే అరుణ

**నారాయణపేట డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి)**

పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు అప్పులు చేసి డబ్బులు ధారపోసి ఆగం కావద్దు అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపి డి కె అరుణ కోరారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండు రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాను రానూ ఎన్నికల్లో డబ్బు ప్రభావం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.మొదటి విడత పంచాయితీ ఎన్నిక ల్లో ఒక్కో పంచాయితీలో ఓటుకు వెయ్యి నుంచి 6 వేల రూపాయలు దారపోధారని అలాగే ఏకగ్రీవ ఎన్నికలకోసం లక్షలు దారపోశారని అన్నారు.అభ్యర్థులు అప్పులు చేసి డబ్బులు ధారపోసి ఆగం కావద్దు అని సూచించారు. రెండవ విడత 14వ తేదీన జరగబోతున్నాయనీ ఇప్పుడైనా అభ్యర్థులు జాగ్రత్త పడాలని కోరారు.ప్రజలు కోరుకునేది గ్రామ అభివృద్ధి, అందుబాటులో ఉండే వ్యక్తిని సర్పంచ్ లుగా ఎన్నుకోండనీ సూచించారు.ప్రస్తుతం డబ్బు ప్రభావం పంచాయతీ ఎన్నిక ల్లో కనిపిస్తుండటం విచార కరమని అన్నారు.డబ్బులు పెట్టీ గెలిచిన నేతలకు, పను లు చేయాలనే ఆలోచన ఉండదనీ అన్నారు.గ్రామ పంచాయతీ లకు కాంగ్రెస్,బి ఆర్ ఎస్ ప్రభుత్వాలు ఇచ్చిన నిధులు శూన్యం అన్నారు.చేసిన పనులకు బిల్లులు కూడా చెల్లించలేదన్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో పిసిసి చీఫ్ హోదాలో సర్పంచ్ లకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారనీ ఇంతవరకు పెండింగ్ బిల్లులు చెల్లించలేదనీ విమర్శించారు.గ్రామాల అభివృద్ధికి నిధులు ఇస్తుంది కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రమే నని అన్నారు.గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతోనే సిసి రోడ్లు మొదలు కొని అనేక పనులు కేంద్రం నిధులతో జరుగుతున్నాయన్నారు.గ్రామ పంచాయ తీలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు కూడా దైవర్షన్ చేస్తున్నారనిఅందుకే నేరుగా సర్పంచ్ ల ఖాతాలలో కేంద్రం నిధులు వేస్తుందని తెలిపారు.

అనేక గ్రామాలకు ఇప్పటికి రోడ్లు లేవనీ నారాయణపేట జిల్లా లో అనేక గ్రామాల్లో రోడ్లకు ప్రతిపాదనలు పెట్టడం జరిగిందనీ చెప్పారు.పలు రోడ్లకు శాంక్షన్ వచ్చిందని తెలిపారు.మిగతా రోడ్లకు మంజూరు తీసుకుంటానని చెప్పారు. అలాగే పి ఎం శ్రీ కింద పాఠశాలల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేంద్రం నుంచి వస్తున్నాయి.వాటి నిర్మాణాలలో కూడా ఆలస్యం వహిస్తున్నారని అన్నారు.రాష్ట్రంలో అమలు చేసే ప్రతి పథకం లో 60శాతం కేంద్రం నిధులు ఉన్నాయనీ అన్నారు.సర్పంచ్,వార్డు మెంబర్లుగా బీజేపీ మద్దతుదారులను




ప్రజలు గెలిపించుకోవాలని కోరారు. ఎంపీ నిధుల నుంచి ఆయా గ్రామాలకు 10లక్షల నిధులు అభివృద్ధికి అందజేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తేనే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని మభ్య పెడుతున్నారని ఆరోపించారు.కేంద్రం నిధులతోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు.హ్యామ్ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల నిర్మా ణం కు టెండర్లు పిలుస్తున్న కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదనీ అన్నారు. దాంతో రాష్ట్ర ప్రభుత్వం పై విశ్వాసం ఎవరికి లేదనీ అన్నారు.భూములు అమ్మి ప్రభుత్వం నడుపుతున్నారనీ విమర్శించారు.పెన్షన్లు, జీతా లు భూములు అమ్మి చెల్లిస్తు న్నారని ఎద్దేవా చేశారు. ప్రతి మహిళకు 2500వందల ఆర్థిక సాయం అని రెండేళ్లలో ఒక్కో మహిళకు 60వేల రూపాయలు బాకీ పడిందన్నారు.ప్రభుత్వం ప్రతి మహిళలకు బాకీ పడిన 60 వేలు ఇవ్వకుండా చీరలు ఇచ్చి మభ్య పెడుతున్నారని విమర్శించారు.గ్రామాల అభివృద్ధి కృషి చేసే కేంద్ర మోదీ సర్కార్ కు అండగా నిలబడాలని కోరారు.ఈ సమావేశంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగురావు నామాజీ,మాజీ జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాసులు,జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ ,ప్రధాన కార్యదర్శులు లక్ష్మీ శ్యామ్ సుందర్ గౌడ్, బలరాం రెడ్డి,జిల్లా కోశాధికారి సిద్ధి వెంకట్ రాములు, మాజీ ప్రధాన కార్యదర్శి రఘు రామయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్లు సుజాత, గోపాల్,సత్య రఘుపాల్, వెంకటయ్య, నారాయణపేట పట్టణ అధ్యక్షులు వినోద్,జిల్లా నాయకులు కృష్ణ, మీడియా కన్వీనర్ కిరణ్ తదితరులు ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు.



## సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**డిసెంబర్ 12, (ధర్మసాగర్ వుదయం ప్రతినిధి);**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని, ఇంకో మూడు సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన ఎంపీ కడియం కావ్య ఉన్నారు, నేను ఎమ్మెల్యేగా ఉన్నానని తెలిపారు. గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరగాలన్న ప్రభుత్వ సహకారం, ఎమ్మెల్యే సహకారం, ఎంపీ సహకారం కావాలని ప్రభుత్వ సహకారం లేకుండా, ఎమ్మెల్యే సహకారం లేకుండా గ్రామములో ఒక చిన్న పని కూడా చేయలేమని తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలందరూ ఆలోచించాలని కోరారు. మీరందరూ ఆశీర్వదించి ఆదివారం జరిగే సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్ గా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే వారికి తోడుగా నేనుంటాను, ఎంపీ ఉంటారని తెలిపారు. దింతో గ్రామాల అభివృద్ధికి సంబంధించిన నిధులు సమకూర్చడానికి అవకాశం ఉంటదని తెలిపారు.

పేదల సంక్షేమం కొరకు రెండు ప్రత్యేకమైన కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అందులో ఒకటి మన ముఖ్యమంత్రి నా తెలంగాణలో ఉన్న పేద వాళ్ళందరికీ కూడా సన్న బియ్యంతో కడుపు నిండా అన్నం పెట్టాలని ఆలోచించి ఉచితంగా సన్న బియ్యం పంపిణి చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో సన్న బియ్యం గాని, ఉచిత కరెంట్ గాని బ్రహ్మాండంగా అమలవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందంటే అందరు కూడా గొప్పగా ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పుకున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజల సొంత ఇంటి కల నిజం చేయాలనే ఉద్దేశంతోచేపట్టిన ఇందిరమ్మ ఇల్లు ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు, సిసి రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాల్లు, బిటీ రోడ్ల తో పాటు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మన అభ్యర్థులు ఏ హామీలు అయితే గ్రామం కొరకు ఇచ్చారో ఆ హామీలను నెరవేర్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. తొందరపడి వేరే పార్టీ అభ్యర్థికి ఓటేస్తే పైస పని కూడా చేయలేదని అన్నారు. ఇప్పుడు వాళ్ళ ప్రభుత్వం లేదు, ఎమ్మెల్యే లేదని మరి మన గ్రామం అభివృద్ధి కావాలంటే నిధులు ఎక్కడి నుండి తీసుకురాగాలదని ప్రశ్నించారు. వేరే పార్టీకి ఓటేస్తే ఊరు ఆగమైతదని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్ గా గెలిపిస్తే మన ఊరు అభివృద్ధిలో ముందుకు పోతున్నదని తెలిపారు. నేను 30 సంవత్సరాలుగా మీతో ఉన్నాను కడియం శ్రీహరి ఏనాడైనా ఎవరి దగ్గరనైనా పని ఇస్తానని పదవి ఇస్తానని సహాయం చేస్తాననో ఒక పదివేల రూపాయలు లంచం తీసుకున్న ఉదాహరణలు ఉన్నాయా అని అడిగారు. ఒకవేళ నేను తీసుకున్నానని ఎవరైనా అంటే ముక్కు నేలకు రాసి వెళ్ళిపోతానని సవాల్ చేశారు. గత ఎమ్మెల్యే దళిత బంద్ ఇస్తానని దళితుల దగ్గర రెండు లక్షల రూపాయలు తీసుకున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యేగా నేనున్నా అభివృద్ధి చేసే బాధ్యత నాదని తెలిపారు. వేరే పార్టీకి ఓటేసి ఊరును ఆగం చేసుకోవద్దని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఊరును బాగు చేసుకుందామని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, వార్డు అభ్యర్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల ఖర్చులపై అవగాహన


- ఎన్నికల ఖర్చుల మండల వ్యయ పరిశీలకుడు కె. రవికుమార్.

**ఖానాపురం, డిసెంబర్ 12 ,(వుదయం ప్రతినిధి):**



మండలంలోని 21గ్రామపంచాయతీల పరిధిలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థుల ఖర్చులపై ఎన్నికల ఖర్చుల మండల వ్యయ పరిశీలకుడు కె రవికుమార్ సర్పంచులుగా వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన కల్పించారు. మండల కేంద్రంలోనీ రైతు వేదిక కార్యాలయంలో మండల ఎన్నికల అసిస్టెంట్ అధికారి ఎంపీడీవో వనపర్తి అద్వైత ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి ముఖ్యఅతిథి ఎన్నికల ఖర్చుల మండల వ్యయ పరిశీలకుడు పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో నిలబడే సర్పంచి అభ్యర్థులుగాని వార్డు సభ్యుల అభ్యర్థుల ఖర్చుల వివరాలపై అవగాహన కల్పిస్తూ, మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో నిర్వహించే సభలకు ర్యాలీలకు తప్పనిసరిగా సంబంధిత శాఖల ద్వారా అనుమతులు తీసుకోవాలని పోటీ చేస్తున్న అభ్యర్థులకు తెలుపుతూ, 5వేల లోపు జనాభా కలిగిన గ్రామాలు సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేలు, వార్డు సభ్యులు 30వేలకు మించి ఖర్చు పెట్టరాదని అలాగే 5 వేలకు పైగా జనాభా ఉన్న గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులు 2 లక్షల 50 వేలు, వార్డు సభ్యులు 50 వేలకు మించి ఖర్చు చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల నోడల్ ఆఫీసర్ తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఎంపీఓ సునీల్ కుమార్ తోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల చిన్న జాతర కను మరు గయ్యేలా చేసేసారు



**గద్వాల ,డిసెంబర్ 12 , (వుదయం ప్రతినిధి):**

గద్వాలలోఎవరూ వ్యాపారం చేయరాదు కానీ ఇక్కడి వారు ఎక్కడికైనా వెళ్లి బ్రతకొచ్చు. ఇదెక్కడి విడ్డురమో ఏమో అనుకుంటున్నారు గద్వాల ప్రజలు కొన్నేళ్ల నుండి ఆనవాయితీగా గద్వాల ప్రజలు చిన్న జాతర చేయడం అలవాటు అలాంటి చిన్న జాతరను కనుమరుగయ్యేలా చేసే సారు కొందరు గద్వాల వ్యాపారస్తులు. కృష్ణవేణి చౌక్ నుండి జూరాల కాలువ వరకు చిన్న జాతర కొనసాగేది గతంలో నాటి నుండి వస్తున్న ఈ ఆనవాయితిని నేడు రోడ్డు అంచున ఉన్న వ్యాపారస్తులు బిల్డింగ్ ఓనర్లు మా వ్యాపారానికి అడ్డం అవు తుంది ఇక్కడ చిరు వ్యాపారుల దుకాణాలు వేసుకొని మాకు అడ్డు తగులుతున్నారని అధికారులకు విన్నవించుకోగ అధికారులు హుకుం జారీ చేశారు ఇక్కడ ఎవరూ దుకాణాలు వేసుకోవదని. బిల్డింగ్ లు లేని రోజుల నుండి జాతర కొనసాగేది బిల్డింగ్ లు వచ్చాక అడ్డం అంటే జాతర పేరుతో రోడ్డుపై బ్రతికే ఎన్నో వందల కుటుంబాల పరిస్థితి ఏంటి?. జాతర అంటేనే ఊర్లో జరిగేది. ఊరి అవతల జరిగేది తినడం తాగడం రోడ్డుపై బ్రతికే వందల కుటుంబాలు గద్వాలకు రావాలా వద్దా అనే ఆలోచనలో పడ్డారని తెలిసింది. బ్రతికే వాణ్ణి చంపడం అంటే ఇదేనేమో అంటూ భాదను వ్యక్తం చేస్తున్నారు చిరు వ్యాపారులు.



## ఓటు వేసిన వారందరికీ ధన్యవాదాలు




**వెల్దండ డిసెంబర్ 12, (వు దయం ప్రతినిధి) :**

మండల పరిధిలోని గానుగట్టు తాండ గ్రామ సర్పంచ్ గా గెలిపించేందుకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ కేతావత్ మౌనిక లచ్చిరాం నాయక్ ధన్యవాదాలు తెలిపారు గ్రామాభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ప్రజలకు తెలియజేశారు గెలుపు ఓటములు సహజమని ఎన్నికల తర్వాత గ్రామ అభివృద్ధికి అందరు సహకరించాలని వారు కోరారు

## ఓటు హక్కు వినియోగించుకున్న ఉద్యోగస్తులు

**మక్తల్ డిసెంబర్ 12, (వుదయం ప్రతినిధి);**



సర్పంచ్ ఎన్నికల మూడో విడత పోలింగ్ సం ద ర్భం గా మక్తల్ నియోజకవర్గానికి చెందిన మక్తల్, కృష్ణ, నర్వ, ఉట్కూరు, మగనూరు మండలాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా 244 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారనీ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. ఇంకా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వినియోగించుకోని ఫేస్ 3 ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు 13 తేదీన, మక్తల్ నియోజకవర్గ పరిధిలోని మక్తల్, కృష్ణ, నర్వ, ఉట్కూరు, మగనూరుమండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటలలోపు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.అందరు సంబంధిత ఉద్యోగులు ఈ అవకాశాన్నివినియోగించుకోవలసిందిగా కలెక్టర్ కోరారు.

## బీహార్‌లో హెచ్ఐవీ పాజిటివ్ కేసులు

**బీహార్ డిసెంబర్12 (వుదయం ప్రతినిధి ):**

బీహార్ రాష్ట్రంలో హెచ్ఐవీ పాజిటివ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఒక్క సీతామర్హి జిల్లాలోనే ఏకంగా 7,400 మందికిపైగా హెచ్ఐవీ పాజిటివ్‌గా తేలింది. వారిలో 400 మందికిపైగా చిన్నారులే ఉండటం గమనార్హం. జిల్లా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఈ షాకింగ్ వాస్తవాలు బయటపడ్డాయి.ఇది చాలా ఆందోళనకరమైన పరిస్థితి అని వైద్య అధికారులు తెలిపారు. తల్లిదండ్రుల్లో ఎవరికి హెచ్ఐవీ ఉన్నా, పుట్టబోయే పిల్లలకు ఈ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ పరిస్థితిపై జిల్లా వైద్యాధికారి డాక్టర్ హసీన్ అక్తర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి నెలా సగటున 50 నుంచి 60 కొత్త హెచ్ఐవీ కేసులు నమోదవుతున్నట్లు చెప్పారు.

## నూతన గ్రామ సర్పంచుల సన్మాన కార్యక్రమం

- ప్రతిపక్షాలు ఎన్ని ప్రలోభాలకు గురిపెట్టిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు...
- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు
- కాంగ్రెస్ పార్టీ సీనియర్
- రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు


**కోరుట్ల డిసెంబర్ 12 , (వుదయం ప్రతినిధి);**



కోరుట్ల పట్టణ జీఎస్ గార్డెన్ లో కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కొంతం రాజం ల ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గంలో నూతనంగా గెలుపొందిన సర్పంచ్లు ఉప సర్పంచులు వార్డు మెంబర్ల ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు విచ్చేశారు ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లను ఉపసర్పంచ్ లను వార్డు మెంబర్ లను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి శాలువాలతో సన్మానించారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలో 78 గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 44 స్థానాల్లో గెలుచుకోవడం జరిగిందన్నారు కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లి అయిలాపూర్ కల్లూరు ధర్మారం వెంకటాపూర్ చిన్న మెట్పల్లి మోహన్ రావు పేట వంటి కీలక గ్రామాలతో పాటు మెట్పల్లి మండలంలోని వెల్లుల్ల బండ లింగాపూర్ రామలచ్చక్క పేట జగ్గాసాగర్ మల్లాపూర్ మండలంలోని పాత దామరాజ్ పల్లి గోధూర్ శ్రీరాంపూర్ వాల్గొండ తండా నడి కొత్త ధర్మాజు పల్లి ఇబ్రహీంపట్నం మండలం పకీర్ కొండాపూర్ వేముల కుర్తి వంటి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగిందని ఇందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు నిదర్శనం అన్నారు వేంపేట గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం కాకుండా ఎల్లమ్మ గుడి వద్దకు రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారానే అక్కడ ప్రత్యర్థి అభ్యర్థులు ఎంత ఖర్చు పెట్టినా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం అభినందనీయం గోధూర్ గ్రామ సర్పంచ్ గా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా 1800 ఓట్ల మెజార్టీతో సమీప బిఆర్ఎస్ అభ్యర్థిపై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం జరిగిందని నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం అనునిత్యం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడమే ధ్యేయంగా పని చేయడం ద్వారానే ఈనాడు ఆయన అంత మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు వేంపేట గ్రామంలో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయడమే కాకుండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయించడం ద్వారానే అక్కడ ఆయన గెలుపొందడం జరిగిందన్నారు కోరుట్ల మండలం తిమ్మయ్యపల్లి గ్రామంలో తల్లి కూతుర్ల మధ్య బిఆర్ఎస్ పార్టీ చిచ్చుపెట్టి తల్లిని బలవంతంగా పోటీ చేయించడం జరిగిందన్నారు అయినా గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించడం జరిగిందన్నారు కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో జనరల్ స్థానం అయినప్పటికీ అక్కడ బీసీ అభ్యర్థిని నిలబెట్టి 570 కోట్ల మెజార్టీతో బీసీ అభ్యర్థి రామకృష్ణ గెలుపొందడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంఘ భవనాలకు నిధుల మంజూరు చేయడమే ఇట్టి గెలుపుకు నిదర్శనం అన్నారు అహంకారం అధికారం పనికిరాదని అహంకారం అధికారంతో రాజ్యాలు అధికారాలు కోల్పోతారన్నారు ముత్యంపేట గ్రామంలో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం గ్రామానికి సంఘ భవనాల నిధులు మంజూరుకు ఎందుకు కారణమన్నారు ఫకీర్ కొండాపూర్ గ్రామంలో 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గ్రామంలోని సంఘ భవనాలకు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ఎందుకు నిదర్శనం అన్నారు రాబోయే స్థానిక సంస్థలు జడ్పిటిసి ఎంపీటీసీ మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల జరిపిన ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ వెల్లుల నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన వ్యక్తి అనునిత్యం గ్రామ అభివృద్ధి సంక్షేమం కోసం తపనపడే వ్యక్తి కాబట్టి ప్రతిపక్షాలు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు పొడిచేసిన ఆయన గెలుపు ఎవరు ఆపలేకపోయారని అభివృద్ధి సంక్షేమము ఎప్పటికీ ప్రజలు గుర్తుంచుకుంటారని కావున ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధి సంక్షేమ ధ్యేయంగా కృషి చేయాలని సూచించారు వేంపేట గ్రామంలో కూడా ప్రతిపక్షాలు ఓటర్లను ఎన్ని ప్రలోభాలకు గురిపెట్టిన అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక్క రూపాయి ఖర్చు చేయకుండానే గెలుపొందడం ఆయన గ్రామానికి చేస్తున్న సేవ ఎందుకు కారణమన్నారు నూతన గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ప్రతి ఒక్కరూ కూడా అవినీతి రహిత పాలన అందించాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ అంటేనే అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కృషి చేస్తుందని కావున ప్రతి ఒక్కరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లు డైరెక్టర్లు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కోరుట్ల డిపో నుండి అయ్యప్ప శబరిమల యాత్రకు మరో బస్ బుకింగ్

**కోరుట్ల డిసెంబర్ 12 , (వుదయం ప్రతినిధి) ;**



టీవీఎస్ ఆర్టీసీ కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణ కంఠేశ్వర సేవా సమితి గురుస్వాములు సాయిరాం గురుస్వామి తోటరాజు గురుస్వామి మరిపెల్లి శంకర్ గౌడ్ గురుస్వామి వెంకన్న గురుస్వామి జితేందర్ గురుస్వామి గాజంగి రాజేందర్ గురుస్వాములు వారి బృందంతో కలిసి అయ్యప్ప శబరిమల యాత్ర బస్సును బుకింగ్ చేసుకున్నారు గత సంవత్సరం కోరుట్ల డిపో నుండి శబరిమల యాత్రకు బస్సులు బుక్ చేసుకుని తీసుకొని వెళ్లడం జరిగింది నాణ్యమైన బస్సులను మంచి నైపుణ్యత కలిగిన డ్రైవర్లను ఇచ్చారు మేము శబరి మల యాత్రకు క్షేమంగా వెళ్లి సురక్షితంగా తిరిగి రావడం జరిగింది కోరుట్ల డిపో సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని అందుకే ఈ సంవత్సరం కూడా శబరిమల యాత్రకు కోరుట్ల డిపో బస్సును బుక్ చేసుకుని తీసుకెళ్లడం జరుగుతుందని అయ్యప్ప గురుస్వాములు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ సుపరెండెంట్ గంగారం ఆఫీస్ డిప్యూటీ సుపరెండెంట్ ఫైనాన్స్ బాబు అసిస్టెంట్ మెకానిక్ ఫోర్ మెన్ షాదిక్ అలీ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ బస్సు పాస్ ఇంచార్జ్ రమేష్ మెకానిక్ పండితు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఉరుకొండ పేట సర్పంచ్ బృందానికి సన్మానం



- మైనార్టీ సోదరులు

**ఊర్కొండ ,న్యూస్12 (వుదయం ప్రతినిధి);**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట గ్రామంలో సర్పంచ్ ఎన్నికైన అబ్దుల్ రషీద్. ఉపసర్పంచ్ రేపాని శీను వార్డ్ మెంబర్స్ మైనార్టీ సోదరులు అందరూ కలిసి శుక్రవారం నాడుమజీద్ ఆవరణలోని ఘనంగా సన్మానించారు మైనార్టీ సర్పంచ్ అవడం అదృష్టమని సర్పంచి గెలిపించినందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఊర్కొండ పేట గ్రామానికి సేవకుడిలా సేవ చేస్తానని ఎవరికి ఎలాంటి ఆపద. ఎవరికి అన్యాయం జరిగినా. నేను ముందుంటానని తెలిపారు

## 30 ఏళ్లకు ఎగిరిన కాంగ్రెస్ జెండా

**వెల్దండ డిసెంబర్ 12 , (వు దయం ప్రతినిధి);**



వెల్దండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పదవిని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ నాయకులు అష్ట కష్టాలు పడ్డారు సర్పంచ్ పదవికై కాంగ్రెస్ మద్దతుదారులు ఎప్పుడు గెలుస్తుందో అని కళ్ళల్లో వత్తులు వేసుకొని ఎదురు చూశారు ప్రతిసారి జనతాదళ్ టిడిపి, బిజెపి, టిఆర్ఎస్ మద్దతుదారులు మాత్రమే వెల్దండ మేజర్ సర్పంచ్ లు గెలుస్తూ చక్రం తిప్పారు గతానికి భిన్నంగా ఈనెల 11న జరిగిన సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మట్ట యాదమ్మ, వెంకటయ్య గౌడ్ విజయదుందుభి మోగించారు మూడు దశాబ్దాల అనంతరం భారీ మెజారిటీ తో గెలుపు సాధించి చరిత్రను తిరగరాశారు మొదటి విడత వచ్చిన ఎన్నికల ఫలితాలలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ దే భారీ మెజారిటీ అని తేలింది ఏకంగా బిజెపి బీఆర్ఎస్ కూటమి అభ్యర్థిపై తిరుగులేని విజయం సాధించి 1249 ఓట్ల మెజారిటీతో గెలిచి రికార్డు సృష్టించారు కాంగ్రెస్ అభ్యర్థిని ఓడ కొట్టేందుకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, బిజెపి నేత ఆచారి ప్రచారం చేసి వ్యూహాలు పన్నిన ఆ వ్యూహాలకు చెక్ పెడుతూ ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని ఆశీర్వదించారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ లు కాంగ్రెస్ అభ్యర్థి మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ లకు వెన్నుదన్నుగా నిలిచి అభ్యర్థి విజయంలో కీలక భూమిక పోషించారు విజయం సాధించిన సర్పంచ్ మట్ట యాదమ్మ మట్ట యాదమ్మ గౌడు, విజయంలో కీలక భూమిక పోషించిన మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ లను గ్రామస్తులు పెద్ద ఎత్తున సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు

## ఈవీఎం గోదాంల తనిఖీ...

- భద్రత ఏర్పాట్లు సిసి కెమెరాల పని తీరులను పరిశీలన...

**జగిత్యాల డిసెంబర్ 12 , (వుదయం ప్రతినిధి):**



జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ బి సత్య ప్రసాద్ శుక్రవారం దరూర్ క్యాంప్ లో ఈవీఎం లను భద్రపరిచిన గోదాముని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ప్రతి నెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత సిసి కెమెరాల పనితీరు సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు గోదాం వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టరేట్ ఏవో హకీమ్ ఎలెక్షన్ సుపరెండెంట్ జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్



**జగిత్యాల ,డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) :**

జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన నలువాల గంగారం రాజన్న శంకర్ ల తల్లి నలువాల లింగవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి గ్రామానికి చెందిన ఈదుల రాములు రోడ్డు ప్రమాదంలో గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్న జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఇట్టి పరామర్శలో ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ తోపాటు నాయకులు అంకం సతీష్ రమేష్ గంగారం శ్రీను దిలీప్ జగదీష్ కుమార్ రాజు వినోద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే పట్టం కట్టిన పొనకల్ ప్రజలు

## పోనకల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా జక్కు సుష్మ భూమేష్



జన్నారం, డిసెంబర్ 12(వుదయం విలేఖరి) పోనకల్ పట్టణ ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో సర్పంచ్, వార్డు మెంబర్ లకు అధికారులు గురువారం ఎన్నికలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోనకల్ పట్టణంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలకు ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉండగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి జక్కు సుష్మ మొత్తం 3466ఓట్లు సాధించారు.తన సమీప అభ్యర్థి పై 2919 ఓట్ల లీడింగ్ తో జిల్లాలో మొదటి విడత పంచాయతీ ఎన్నికలలో భారీ మెజారిటీని సాధించి పోనకల్ గ్రామపంచాయతీ మేజర్ పీఠం ను కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ మాట్లాడుతూ... పోనకల్ పట్టణాన్ని మరింత అభి వృద్ధి చేస్తానని అన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రణాళికబద్ధంగా

## ♦ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



వుదయం, డిసెంబర్ 12, (బెల్లంపల్లి ప్రతినిధి)2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 14వ తేదీన జరగనున్న 2వ విడత పోలింగ్ నిర్వహణ కొరకు ఎన్నికల సామాగ్రిని కేటాయించిన ప్రకారం ప్రణాళికాబద్ధంగా పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని వేమనపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 2వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమారస్వామి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 13వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 2వ విడతలో భాగంగా ఈ నెల 14వ తేదీన జిల్లాలోని బెల్లంపల్లి, భీమిని, కన్నేపల్లి, నెన్నెల, కాసిపేట, తాండూర్, వేమనపల్లి మండలాలలో గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది, సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు.

# ఉప సర్పంచ్,వార్డ్ సభ్యులకు సన్మానం



జన్నారం,డిసెంబర్ 12(వుదయం విలేకరి) జన్నారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులను జామా మజీద్ కమిటీ సభ్యులు శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు.గురువారం రోజున జరిగిన పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన ఉపసర్పంచ్ ఏండి.నయీమ్ తో పాటు వార్డు సభ్యులు మొహమ్మద్ అథర్,అక్తరీ బేగం,నాగేందర్ లను శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ.. గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుటకు కలిసికట్టుగా కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మడుపల్లి పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



మధిర,డిసెంబర్12,(వుదయం ప్రతినిధి) మడుపల్లి హరిజనవాడ పాఠశాలలో ఈరోజు సెమీ క్రిస్మస్ వేడుకలలో ఎంతో వైభవంగా ఆహ్లాదకరంగా ఉత్సాహంగా సంతోషంగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొని చక్కని పాటలకు ఆడి పాడారు. తదనంతరం కేకును, ప్రేమ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు లింగంపల్లి అప్పారావు మాట్లాడుతూ యేసు క్రీస్తు బోధనలు సమాజాన్ని అభివృద్ధికి,చెడుకు దూరంగా ఉండే విధంగా తెలియజేస్తున్నాయని భావించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కటికల కృష్ణారెడ్డి స్వచ్ఛంద వాలంటీర్ అశోక్ కుమార్ అంగనవాడి టీచర్ పిల్లి పద్మ. విజయమ్మ పాఠశాల సిబ్బంది మేకల దానమ్మ కనకపుడి నాగ శేషు తదితరులు పాల్గొన్నారు.

# బీరాపల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా రావూరి జయరావు

## ♦ గెలిపించండి బీరాపల్లి అభివృద్ధి చేస్తాను



వేంసూరు డిసెంబర్ 12 ( వుదయం ప్రతినిధి) వేంసూర్ మండల పరిధిలోని బీరాపల్లి లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ రావూరి జయ రావు ఈ సందర్భంగా తనకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగారావూరి జయరావు మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో బీరాపల్లి గ్రామ అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు

# కిష్టాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పొన్నగంటి జోగారావు

## గెలిపించండి కిష్టాపురం అభివృద్ధి చేస్తాను



సత్తుపల్లి డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టాపురం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పొన్నగంటి జోగారావు ఈ సందర్భంగా తనకు కేటాయించిన క్రికెట్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగా పొన్నగంటి జోగారావు మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో కిష్టాపురం గ్రామ అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# 2వ విడత ఎన్నికలకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు



గద్వాల డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి)గ్రామపంచాయతీ 2వ విడత ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది కేటాయింపు కొరకు మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తెలిపారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, ఎన్నికల సాధారణ పరిశీలకులు గంగాధర్ తో కలిసి రెండవ విడత పోలింగ్ సిబ్బందికి సంబంధించి మూడవ ర్యాండమైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశామని, ఈనెల 14వ తేదీన జిల్లాలోని ఐజ, మల్దకల్, వడ్డేపల్లి, రాజోలి (4) మండలాల్లో కలిపి మొత్తం 716 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఏకగ్రీవాల అనంతరం మిగిలిన 567 పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించడం జరిగిందన్నారు.2వ విడత ఎన్నికలలో 1,34,601 మంది ఓటర్ల తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారని, పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధుల నిర్వహణ విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బందిని కేటాయించినట్లు తెలిపారు. ఎన్నికల సిబ్బంది వివరాలను సంబంధిత మండలాల తహసీల్దార్ లకు వెంటనే అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శ్రీకాంత్, జెడ్పీ డిప్యూటీ సీఈఓ నాగేంద్రం, ఈ.డి.యం. శివ,ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత ఎన్నికలకు పగడ్బందీ ఏర్పాట్లు చేయాలి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్ డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి)గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో రెండవ విడతలో ఎన్నికలు జరుగనున్న నారాయణపేట, దామరగిద్ద, ధన్వాడ, మరికల్ మండలాల పోలింగ్ సిబ్బంది మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకురాలు సీతాలక్ష్మి సమక్షంలో నిర్వహించారు.ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ నిర్వహించిన ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించారు. ఒక్కో మండలం వారీగా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ నాటికే ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు స్థానాలతో కూడిన గ్రామ పంచాయతీలకు పోలింగ్ జరపాల్సిన అవసరం లేకపోవడం వల్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ నుంచి మినహాయింపు కల్పించారు. స్థానికత, విధులు నిర్వర్తిస్తున్న మండలం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని, ర్యాండమైజేషన్ ద్వారా స్థానికేతర సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేశారు. రెండవ విడతలో 828 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఎన్నికల పోలింగ్ జరుగనుండగా, 20 శాతం అదనంగా సిబ్బందిని రిజర్వ్ లో ఉంచుతూ ర్యాండమైజేషన్ జరిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# తాండ్ర సర్పంచ్ ఆశాదీప్ రెడ్డికి సన్మానాల వెల్లువ



కల్వకుర్తి డిసెంబర్ 12 (వు దయం ప్రతినిధి) కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామ సర్పంచిగా మండలంలో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన కాయితి ఆశాదీప రెడ్డి కి గ్రామస్తులు అభిమానులు పార్టీ నాయకులు పెద్ద ఎత్తున వారి నివాసానికి వెళ్లి ఆశాదీప్ రెడ్డికి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా యువ నాయకుడు సర్పంచ్ ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పెద్ద మెజార్టీతో గెలిపించినందుకు గ్రామస్తులకు రుణపడి ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతారని పేర్కొన్నారు


# కిష్టాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా పొన్నగంటి జోగారావు

## ♦ గెలిపించండి కిష్టాపురం అభివృద్ధి చేస్తాను



సత్తుపల్లి డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టాపురం లో ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సహకారంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ పొన్నగంటి జోగారావు ఈ సందర్భంగా తనకు కేటాయించిన క్రికెట్ బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడపగడపకు తిరిగి అభ్యర్థిస్తున్నారు. ఈసందర్భంగా పొన్నగంటి జోగారావు మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే మట్టా రాగమయి దయానంద్ సహకారంతో కిష్టాపురం గ్రామ అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ మంజూరు అయ్యేలా కృషి చేస్తానని, గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.


# ప్రజాభిమానంతో ముందుకు వెళ్తా సింగారం సర్పంచ్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి



నారాయణపేట డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) గ్రామపంచాయతి సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సింగారం గ్రామంలో రాజకీయ కార్యకలాపాలు ఉత్కంఠభరితంగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి బి సుదర్శన్ రెడ్డి పోలీస్ రాజు బరిలో నిలవడం గ్రామ రాజకీయ వాతావరణానికి ఊపునిచ్చింది. సేవా కార్యక్రమాలతో ప్రజల్లో గణనీయమైన ఆదరణ పొందిన సుదర్శన్ రెడ్డి గ్రామంలోని వివిధ వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతోంది.సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశ్వాసం పెంపొందించిన సుదర్శన్ రెడ్డి....గత కొన్నేళ్లుగా గ్రామ ప్రజల కోసం సాగించిన సహాయ కార్యక్రమాల ద్వారా సుదర్శన్ రెడ్డి ప్రత్యేక గుర్తింపును సంపాదించారు.ప్రజల్లో ఆయనపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేశాయి. పని వచ్చినప్పుడు ఎదురుగా నిలబడే నాయకుడు సుదర్శన్ రెడ్డి అని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా స్పష్టమైన ప్రణాళికలు....విజయం సాధించిన పక్షంలో గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ తాగునీటి సమస్యలు, రహదారుల మెరుగుదల, పారిశుద్ధ్య ఏర్పాట్లు, విద్యాసంస్థల అభివృద్ధి వంటి అంశాలపై దృష్టిపెడతానని ఆయన పేర్కొన్నారు.మహిళా సాధికారత, రైతుల సమస్యలు, యువత ఉపాధి అవకాశాల కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతానని ప్రచార యాత్రల్లో ఆయన వెల్లడించారు

# వేంసూరు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే మట్టా జోరుగా ప్రచారం



వేంసూరు డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమాయి దయానంద్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు, వార్డు మెంబర్లకు కేటాయించిన గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలంటూ వేంసూరు మండలం పరిధిలోని భీమవరం దుద్దెపూడి కందుకూరు భరణి పాడు అమ్మపాలెం కుంచపర్తి బీరాపల్లి కేజీ మల్లెల చిన్న మల్లెల, శంభుని గూడెం అడసర్ల పాడు వెంకటాపురం లచ్చనగూడెం మర్లపాడు వేంసూరు లింగపాలెం గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ వార్డు మెంబర్లతో కలిసి జోరుగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి వేంసూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాస చంద్రశేఖర్ రెడ్డి సీనియర్ నాయకులు గడిపర్తి శ్రీనివాసరావు మందపాటి రాఘవరెడ్డి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నరసింహారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కే మోరంపూడి నాగ వెంకట పద్మజ రాంబాబు గొర్ల వెంకట అప్పారెడ్డి కూరపాటి శ్రీనివాసరావు నాని బొంతు మోహన్ రావు పుచ్చకాయల కాంతారెడ్డి పెద్దగౌండ్ల ప్రసన్న అరవపల్లి నరసింహారావు యర్ర నరసింహారావు నెల్లూరి స్పందన నెల్లూరి రాకేష్ కారుమంచి రజిని ప్రసాద్ పుచ్చకాయల రాధమ్మ తదితరులు.

# మాటూరు సర్పంచ్ గా ఎన్నికైన న్యాయవాది పుల్లారావుకి బార్ అసోసియేషన్ సన్మానం.



మధిర,డిసెంబర్12(వుదయం ప్రతినిధి)మధిర మండలం మాటూరు గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, న్యాయవాది రాయబారపు పుల్లారావుకి మధిర బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు బోజడ్ల పుల్లారావు బార్ అస్సోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా రాయబారపు పుల్లారావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగిగా న్యాయవాదిగా కొనసాగుతూ మాటూరు గ్రామసర్పంచ్ గా తనను గెలిచినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ మాటూరు గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు.తనను ఘనంగా సన్మానించినందుకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోజడ్ల పుల్లారావుకి బార్ అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలను తెలియజేశారు.

# మధిర మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన విజేతలు .




మధిర డిసెంబర్ 12 ( వుదయం ప్రతినిధి)గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మధిర మండలంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, టిడిపి, సిపిఎం పార్టీల అభ్యర్థులు గెలుపొంది తమ తమ పార్టీలకి విజయ పరంపరను అందించారు. మండలంలోని మొత్తం 27 పంచాయతీ ఉండగా,రెండు పంచాయతీలను అధికార కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవంగా గెలుపొందగా, ఎన్నికలు జరిగిన అత్యధిక గ్రామాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం కొనసాగగా, కొన్ని కీలక గ్రామాల్లో బిఆర్ఎస్ కూడా గట్టి పోటీ చూపించి విజయాలు నమోదు చేసుకుంది. రేణుకా చౌదరి వర్గం, టిడిపి, సిపిఎం ఒక్కో గ్రామంలో తమ బలం చాటుకున్నాయి.మధిర మండలంలో ఎక్కువ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రభావాన్ని చూపించింది. దెందుకూరు గ్రామంలో పగిడిపల్లి శ్రీనివాసరావు, సిరిపురం గ్రామంలో దుంపా పద్మ దేశినేనిపాలెం లో సోమా అనురాధ, వెంకటాపురంలో పరుచూరి హరినాథ్, బయ్యారంలో చిలకబత్తిని కళ్యాణ్ చక్రవర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుగా పోటీ చేసి విజయాలు సాధించారు. రామచంద్రాపురం గ్రామంలో మేదరమెట్ల లీల గెలుపొందగా,తొండల గోపవరంలో కన్నా సాహెబ్ విజయకేతనం ఎగురవేశారు.కృష్ణాపురంలో భూక్యా నాగేశ్వరరావు, నక్కలగరుబులో సంపసాల రామకృష్ణ, మాటూరుపేటలో చిలివేరు పూర్ణమ్మ విజయం సాధించారు. కాజీపురం గ్రామంలో షేక్ ఆయేషా కమల్, చిలుకూరు గ్రామంలో కుక్కమళ్ళ సునీల్ గెలిచారు. ఖమ్మంపాడు గ్రామంలో బట్టా అంజన బాబు గెలుపొందగా, నిదానపురం గ్రామంలో వెంపటి రత్న కుమారి విజయం సాధించారు.ఇల్లూరు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ నేత రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి వర్గానికి చెందిన చేకూరి ఆదిలక్ష్మి గెలుపొందారు.నాగవరప్పాడు గ్రామంలో భీమనబోయిన ఈశ్వరమ్మ, వంగవీడులో సిద్ధిపోగు ప్రసాద్ కాంగ్రెస్ తరపున విజయం నమోదు చేశారు.బిఆర్ఎస్‌కి గెలుపొందిన గ్రామాలు మహదేవపురం గ్రామంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు గెలుపొందారు. జాలిముడి గ్రామంలో శీలం కోటేశ్వరి, రొంపిమల్ల గ్రామంలో బాజినేని మల్లేశ్వరి,ఆత్కూరు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి రామకృష్ణ మద్దతుతో పోటీ చేసిన ఖమ్మంపాటి స్వాతి గెలుపొందారు.రాయపట్నం గ్రామంలో కంచం గోపి, మాటూరు గ్రామంలో రాయబారపు పుల్లారావు పార్టీకి విజయం సాధించారు.అల్లీనగరం గ్రామంలో కాంగ్రెస్ మద్దతుతో టిడిపి తరపున పోటీ చేసిన ఆవుల కృష్ణకుమారి గెలుపొందగా,మల్లారం గ్రామంలో బిఆర్ఎస్ మద్దతుతో పోటీ చేసిన సిపిఎం అభ్యర్థి మందడపు లక్ష్మి విజయం సాధించారు.

# నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి ఎంఈఓ వై ప్రభాకర్.



మధిర,డిసెంబర్12 (వుదయం ప్రతినిధి) జాతీయస్థాయిలో జవహర్ నవోదయ విద్యాసంస్థల్లో ప్రవేశం కొరకు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించబోయే ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.నవోదయ పరీక్ష ప్రవేశ పరీక్షకు ఇంగ్లీష్ మీడియం నుంచి 138 మంది తెలుగు మీడియం నుంచి 30 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరు కానున్న విద్యార్థుల హాల్ టికెట్ లో పరీక్షా కేంద్రాలను అనుమతించారు కావున ఒక గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.ఈ పరీక్షలకు పాలేరు నవోదయ నవోదయ విద్యాలయ సమితికి చెందిన టీ జ్యోతిర్మయి సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్ గాను మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ బ్లాక్ లెవర్ అబ్జర్వ్ గాను పెన్మత్స భీమరాజు సెంటర్ సూపరింటెండెంట్ గాను వ్యవహరించనున్నారు.

# ఖమ్మంపాడు సర్పంచ్ గా ఎన్నికైన అంజన్ బాబుకి సత్కారం.



మధిర, డిసెంబర్ 12 (వుదయం ప్రతినిధి) ఖమ్మంపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఘన విజయం సాధించిన బట్ట అంజన్ బాబుకి శ్రీనిధి విద్యాసంస్థల స్టాఫ్ మెంబర్స్ అభినందనలు తెలియజేశారు .ఈ సందర్భంగా శ్రీనిధి విద్యాసంస్థల ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయినీలు అంజన్ బాబుని సత్కరించారు.గ్రామ అభివృద్ధి, విద్యారంగ ప్రగతికి తన సేవలను అందించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు.సన్మాన కార్యక్రమంలో శ్రీనిధి విద్యాసంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు,సిబ్బంది సభ్యులు పాల్గొన్నారు.

# పోస్టినా ఫౌండేషన్ ఆద్వర్యం లో 100 మంది పెదలకు బ్లాంకెట్స్ పంపిణీ

హైదరాబాద్ డిసెంబర్ 12);పోస్టినా ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో డాక్టర్ కాకుమాను లూర్దు జ్యోతిఆద్వర్యం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్, మరియు హెయిల్ టాటా మణి .ఈ కార్యక్రం లో పిల్లర్ మాత ఫౌండేషన్ నేషనల్ ఆల్ ఇండియా ఫౌండర్ చైర్మన్ సీఈవో పి.జగదీష్ కుమార్,జి మధుకర్ గౌడ్, ఎం. ఆనంద మురళి, సిహెచ్ .కళ, రూపా దేవి, షరీఫ్ ఉన్నిసా , లావణ్య ,ప్రేమలత, ఉషారాణి, శేషు, లతా, జోస్ఫిన్, సావిత్రి, కవిత, .శశి కుమారి, రాజు, .నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## రోజూ జామకాయ తింటే ఏమవుతుంది?

ఏడాది పొడవునా లభించే పండ్లలో జామకాయ ఒకటి.. జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్ సీ, అధిక ఫైబర్‌తోపాటు.. ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ పండు అంటే.. సహజంగానే చాలా మందికి ఎంతో ఇష్టం. ఏడాది పొడవునా లభించే పండ్లలో జామకాయ ఒకటి.. జామకాయలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. విటమిన్ సీ, అధిక ఫైబర్‌తోపాటు.. ఇతర పోషకాలు, ఖనిజాలు పుష్కలంగా ఉన్న ఈ పండు అంటే.. సహజంగా గానే చాలా మందికి ఎంతో ఇష్టం. అయితే.. ముఖ్యంగా చలికాలంలో జామకాయలు ఎక్కువగా లభిస్తాయి.. ఈ సీజన్‌లో తక్కువ ధరకే జామపండు లభిస్తుంది. పొటాషియంతోపాటు.. అనేక పోషకాలు కలిగిన జామకాయను కనీసం రోజుకు ఒకటి అయినా తినాలంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ముఖ్యంగా ఈ శీతాకాలంలో జామకాయలను తినడం వల్ల మనకు ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది: జామకాయల్లో విటమిన్ సీ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల రోగనిరోధక వ్యవస్థ బలోపేతం అయి.. పటిష్టంగా మారుతుంది.. ఇది .. సాధారణ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ముఖ్యంగా దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం అందిస్తుంది. జీర్ణక్రియ మెరుగుపడుతుంది: జీర్ణక్రియను మెరుగు పరచడంలో జామకాయలు ఎంతో ఉపయోగపడతాయి. ఈ కాయల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును శుభ్రపరిచి.. విరేచనం సరిగ్గా అయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. బరువును తగ్గించి కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది: జామకాయలలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా లైకోపీన్ ఎక్కువగా ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. జామపండులోని తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ బరువు తగ్గడంలో సహాయపడతాయి. గుండెకు మేలు చేస్తుంది: జామ పండులోని పోషకాలు పొటాషియం రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.. లైకోపీన్ ఆక్సీకరణ ఒత్తిడిని కూడా దూరం చేసి.. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. డయాబెటిస్‌లో మేలు చేస్తుంది: డయాబెటిస్ ఉన్నవారికి జామకాయలు ఎంతో మేలు చేస్తాయి.. ఈ జామకాయ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటుంది.. అలాగే.. ఫైబర్ నెమ్మదిగా ఉంటుంది. దీనిని రోజు ఒకటి తినడం వల్ల షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ కూడా నియంత్రణలో ఉంటుంది. ఒత్తిడి నుంచి ఉపశమనం: జామలోని పోషకాలు ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం కలిగిస్తాయి.. దదు చురుకుదనాన్ని పెంచి.. చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచుతాయి.



## ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారం ఆరోగ్యకరమేనా!



ప్రస్తుత ఉరుకులు పరుగుల జీవితంలో ప్రెషర్ కుక్కర్ అనేది ప్రతి కిచెన్‌లో ఒక ముఖ్యమైన పాత్రగా మారిపోయింది. తక్కువ సమయంలో, తక్కువ గ్యాస్‌తో ఆహారాన్ని త్వరగా వండడానికి ఇది ఉపయోగపడుతుంది. ప్రస్తుత ఉరుకులుపరుగుల జీవితంలో ప్రెషర్ కుక్కర్ అనేది ప్రతి కిచెన్‌లో ఒక ముఖ్యమైన పాత్రగా మారిపోయింది. తక్కువ సమయంలో, తక్కువ గ్యాస్‌తో ఆహారాన్ని త్వరగా వండడానికి ఇది ఉపయోగపడుతుంది. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వండిన ఆహారాన్ని తినడం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుందా? పోషకాలు నశిస్తాయా? అనే ప్రశ్నలు తరచూ వినపడుతూనే ఉంటాయి. సంప్రదాయ వంట పద్ధతుల్లో పోషకాలు బయటకు పోతాయి. అయితే, ప్రెషర్ కుక్కర్‌లో వంట చేయడం వల్ల పోషకాలు పూర్తిగా నశించవని నిపుణులు చెబుతున్నారు. ప్రెషర్ కుక్కర్ గాలి చొరబడకుండా, తక్కువ నీటితో పనిచేస్తుంది. దీనివల్ల వంట సమయం తగ్గుతుంది. తక్కువ సమయం ఉడికించడం వల్ల విటమిన్ సి, ఫోలేట్ వంటి సున్నితమైన విటమిన్లు కొంతవరకు మాత్రమే నష్టపోతాయి. ఇది సాధారణ ఉడికించడం కంటే మెరుగైన ఫలితం. అయినప్పటికీ, అధిక ఉష్ణోగ్రత, పీడనం కారణంగా కొన్ని రకాల పోషకాలు ముఖ్యంగా బీన్స్, పప్పుధాన్యాలలో మార్పు చెందే అవకాశం ఉంది. ప్రెషర్ కుక్కర్‌లో అధిక వేడి వద్ద బంగాళదుంపలు, బియ్యం వంటి స్టార్చ్ లేదా పిండి పదార్థాలను వండినప్పుడు అవి అక్రిలమైడ్ వంటి హానికరమైన రసాయన సమ్మేళనాలను ఉత్పత్తి చేయవచ్చని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఈ రసాయనాలు పెద్ద మొత్తంలో తీసుకుంటే ఆరోగ్యానికి హానికరం కావచ్చు. పప్పుధాన్యాలు, చిక్కుళ్ళు ప్రెషర్ కుక్కర్‌లో వండినప్పుడు, వాటిలో ఉండే లెక్టిన్స్ వంటి యాంటీ-న్యూట్రియంట్స్‌ను పూర్తిగా తొలగించకుండానే జీర్ణం చేయవలసి వస్తుంది. దీనివల్ల కొంతమందిలో జీర్ణ సమస్యలు వచ్చి, గట్ హెల్త్ దెబ్బతినే అవకాశం ఉంది. అంతేకాదు, తక్కువ నాణ్యత గల అల్యూమినియం ప్రెషర్ కుక్కర్‌లను ఉపయోగిస్తే, అధిక వేడి వద్ద ఆ లోహం ఆహారంలో కలిసే ప్రమాదం ఉంది. అందుకే, ఫుడ్-గ్రేడ్ స్టెయిన్‌లెస్ స్టీల్ కుక్కర్‌లను ఉపయోగించడం ఉత్తమం. ప్రెషర్ కుక్కర్ అనేది సమయాన్ని ఆదా చేసే ఒక సౌకర్యవంతమైన సాధనం. సరైన జాగ్రత్తలు తీసుకుని వండిన ఆహారాన్ని తినడం వల్ల పెద్దగా సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అయితే, ప్రతిరోజూ ప్రెషర్ కుక్కర్‌పై మాత్రమే ఆధారపడకుండా, సంప్రదాయ వంట పద్ధతులను కూడా అనుసరించడం ఆరోగ్యానికి మరింత మేలు.

## శరీరంలోని ఈ భాగాల్లో నొప్పి వస్తుందా..?



మూత్రపిండాలు శరీరంలో ఫిల్టర్లుగా పనిచేస్తాయి. శరీరంపై హానికరమైన మంది మూత్రపిండాల వ్యాధి సమస్యను మరింత తీవ్రతరం ముఖ్యమైన అవయవాల్లో ఒకటి.. మూత్రపిండాలు స్తాయి. ఏదైనా మూత్రపిండాల ప్రభావితం చేస్తుంది. మూత్రపిం శరీరంలోని కొన్ని భాగాలలో శరీరంలోని కొన్ని ప్రాంతాల్లో చవద్దు.. ఎందుకంటే ఇది మూత్ర లేదా మూత్రపిండాలు విఫలమయ్యే చ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. లను కలిగిస్తుంది. చేతులు – వాపు మూత్రపిండాల వైఫల్యానికి లోని ఇతర భాగాలలో నొప్పి కూడా సంకేతం కావచ్చు. మూత్రపిండాలు వెన్నునొప్పి వస్తుంది. కూర్చోవడం ఉంటే, దానిని విస్మరించవద్దు. నొప్పి ఖచ్చితంగా వైద్యుడిని సంప్రదించాలి. కూడా పక్కటెముకల నొప్పి వస్తుంది. భాగంలో ఉంటాయి.. కాబట్టి పక్కటెము రోజులుగా పక్కటెముకల నొప్పిని ఎదుర్కొం

ఏదైనా మూత్రపిండ సమస్య మొత్తం ప్రభావాన్ని చూపు తుంది. చాలా సంకేతాలను విస్మరిస్తారు.. ఇది చేస్తుంది. శరీరంలోని అతి కిడ్నీలు (మూత్రపిండాలు) శరీరంలో ఫిల్టర్లుగా పనిచే సమస్య మొత్తం శరీరాన్ని డాలు దెబ్బతినడం వల్ల నొప్పి వస్తుంది. అయితే.. నొప్పిని అస్సలు విస్మరిం పిండాలు దెబ్బతిన్నట్లు తీవ్రమైన సంకేతం కావ శరీరంలో అనేక లక్షణా కాళ్ళలో అకస్మాత్తుగా సంకేతం కావచ్చు. శరీరం మూత్రపిండాలు దెబ్బతిన్న దెబ్బతినడం వల్ల తీవ్రమైన లేదా నిలబడటం కష్టంగా చాలా రోజులు కొనసాగితే, మీరు మూత్రపిండాల సమస్యల వల్ల మూత్రపిండాలు శరీరం వెనుక కల నొప్పిని విస్మరించవద్దు. మీరు చాలా టుంటే, దానిని విస్మరించవద్దు.. సకాలంలో చికిత్స తీసుకోవడం వల్ల తీవ్రమైన సమస్యలను నివారించవచ్చు. మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు ఛాతీ నొప్పి అనిపించవచ్చు.. లేదా ఛాతీలో భారంగా అనిపించవచ్చు.. మూత్రపిండాలు దెబ్బతిన్నప్పుడు, గుండె లైనింగ్, వైద్యపరంగా పెరికార్డియం అని పిలుస్తారు.. తీవ్ర వాపునకు గురవుతుంది.. ఇది ఛాతీ నొప్పికి కారణమవుతుంది. ఈ లక్షణాలను విస్మరించవద్దు.. ఈ శరీర భాగాల్లో నొప్పి.. మూత్ర పిండాల సమస్యలను కచ్చితంగా నిర్ధారించలేమని.. కానీ.. మూత్రంలో మార్పులు, సమస్యల తీవ్రత దృష్ట్యా ముందస్తుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది.


## నాన్ వెజ్ మానేస్తున్నారా?

మీరు మాంసాహారం మానేయాలని ఆలోచిస్తున్నారా? ప్రముఖ డయాబెటాలజిస్ట్ ప్రకారం, ఈ నిర్ణయం ఆరోగ్యకరమైన పేగులకు, మెరుగైన గుండె సంబంధిత జీవక్రియ ఆరోగ్యానికి దారి తీస్తుంది. శాకాహారం.. జీర్ణవ్యవస్థలో ఎలాంటి మార్పులు తెస్తుంది, పీచు పదార్థాలు పెరిగితే కలిగే ప్రయోజనాలు ఏమిటో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. మాంసాన్ని పూర్తిగా దూరం చేస్తే మీ పేగుల్లో నిజంగా ఏం జరుగుతుంది? చాలా మంది దీనిని కేవలం డైట్ మార్పు అనుకుంటారు కానీ, ఇది మీ జీర్ణవ్యవస్థను, మీ హృదయాన్ని కొత్తగా మార్చేస్తుంది. మంచి బ్యాక్టీరియా పెరగడం, మంటను అదుపు చేసే ప్రత్యేక ఫ్యాటీ యాసిడ్స్ తయారవ్వడం వంటి అద్భుతాలు లోపల జరుగుతాయి. అయితే, సరైన ప్రణాళిక లేకపోతే విటమిన్ బి12 లోపం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మాంసాహారాన్ని వదిలితే ఆరోగ్యకరమైన జీర్ణాశయం, గుండె సంబంధిత ఆరోగ్యం మెరుగుపడతాయి. అపోలో క్లినిక్ డాక్టర్ యశోధ్ కుమార్ రెడ్డి ఈ విషయం చెబుతున్నారు. శాకాహారం జీర్ణవ్యవస్థలో ఎలాంటి మార్పులు తెస్తుందో డాక్టర్ రెడ్డి వివరించారు. శాకాహారం పీచు పదార్థాలు, మొక్కల పోషకాల వినియోగాన్ని సహజంగా పెంచుతుంది. ఇది జీర్ణక్రియ బాగా సాగడానికి, పేగుల ఆరోగ్యం మెరుగుపరచడానికి కీలకం. మొక్కల ఆధారిత ఆహారం ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా వృద్ధిని ప్రోత్సహిస్తుంది. జీర్ణాశయంలో స్థిరమైన సూక్ష్మజీవుల సమతుల్యతను కాపాడుతుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలలో ఉన్న పీచు పదార్థాలను బైఫిడోబాక్టీరియా, లాక్టోబాసిల్లి వంటి ఆరోగ్యకరమైన సూక్ష్మజీవులు తింటాయి. అలా అవి షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ తయారు చేస్తాయి. ఈ ఎస్.సి.ఎఫ్.ఏలు పేగులలో మంటను గణనీయంగా తగ్గిస్తాయి. పేగు గోడ చుట్టూ రక్షణ కవచం తయారు చేస్తాయి. పీచు పదార్థం పెరగడం వల్ల మలవిసర్జన క్రమంగా జరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. మొక్కల ఆహారాలలో అధికంగా ఉండే పాలీఫెనాల్స్ పేగుల్లో హానికరమైన బ్యాక్టీరియాను తగ్గిస్తాయి. కడుపు ఉబ్బరం తగ్గుతుంది.



## చలి కాలానికి.. చిలగడ దుంప..

చలి కాలం వచ్చిందంటే ఆలస్యంగా నిద్రలేవడం, బద్ధకంగా ఉండటం, ఆకలి తగ్గడం వంటివి కనిపిస్తాయి. అంతేకాదు, బయట పడిపోతున్న ఉష్ణోగ్రతల నుంచి మనల్ని వెచ్చగా ఉంచడానికి మన శరీరం ఎక్కువ శక్తినీ ఖర్చు చేస్తుంది. దాంతో రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే మనం తినే ఆహారం మన శక్తిస్థాయుల్ని పెంచాలి. జీర్ణక్రియను మెరుగుపరిచి, సీజనల్ ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడేదిగా ఉండాలి. ఇందుకు చిలగడ దుంప మంచి ఎంపిక. దీంతో చాలా ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. చిలగడ దుంపలో విటమిన్ ఎ, సి, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. శ్వాసకోశ గోడలకు రక్షణ కల్పించి వైరల్ ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తాయి. దీనిలో ఉండే కార్బోహైడ్రేట్లు మన శరీరానికి కావాల్సిన శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తాయి. దాంతో శీతకాలంలోవచ్చే అలసటను దూరంచేసి చురుకుగా ఉండేందుకు సహకరిస్తాయి. వాతావరణం చల్లగా ఉందని నీరు తక్కువగా తాగుతాం. దాంతో చర్మం పొడి బారుతుంది. అయితే ఇందులో ఎక్కువగా ఉండే నీటిశాతం వల్ల శరీరం డీహైడ్రేషన్‌కి గురికాదు. చిలగడ దుంపలో ఉండే పీచుపదార్థం జీర్ణక్రియను పెంచుతుంది. పేగులో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేసి గట్ హెల్త్‌ను ప్రోత్సహిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఆంథోసైనిన్లు సమృద్ధిగా ఉండే స్వీట్ పొటాటో వృద్ధాప్య ఛాయల్నీ తగ్గిస్తుంది. చర్మాన్ని మృదువుగా చేసి, సహజ మెరుపునిస్తుంది. అందుకే దీన్ని, సూప్‌చేసి లేదా ఉడికించి చిరుతిండిగా తీసుకుంటే మంచిది.



## పెరుగు.. పొట్టకే కాదు.. జుట్టుకీ మంచిదే



పెరుగుతో కలిపి వేసుకునే కొన్ని హెయిర్ ప్యాక్స్ వివిధ జుట్టు సమస్యలను పోగొట్టి వెంట్రుకలకు బలాన్ని, మెరుపునూ ఇస్తాయని సూచిస్తున్నారు. జుట్టు మృదువుగా, బలంగా తయారు కావడానికి ఈ ప్యాక్ ఉపయోగిస్తుందని చెబుతున్నారు. మినుముల్ని రాత్రంతా నానబెట్టుకొని ఉదయాన్నే మెత్తటి పేస్ట్‌లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని పెరుగులో వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు, జుట్టు మొత్తానికీ పట్టించాలి. అరగంట తర్వాత షాంపూతో తలస్నానం చేయాలి. ఈ ప్యాక్ వల్ల జుట్టు దృఢంగా, మృదువుగా, అందంగా తయారవుతుందని చెబుతున్నారు.

ఈ ప్యాక్ వారానికి రెండుసార్లు వేసుకుంటే మెరుగైన ఫలితం ఉంటుంది. జుట్టు చివర్లు చిట్లిపోయి ఎక్కువగా జుట్టు రాలిపోతోందా? అయితే ఈ ప్యాక్ ట్రై చేయచ్చంటున్నారు. ముందుగా మెంతుల్ని మెత్తగా మిక్సీ పట్టుకోవాలి. ఇలా తయారైన పొడిని పెరుగులో వేసి పేస్ట్‌లా అయ్యేంత వరకూ కలుపుతూనే ఉండాలి. ఈ పేస్ట్‌ని జుట్టు మొదళ్ల నుంచి చివర్ల వరకు, మాడుకూ పట్టించి గంట పాటు అలాగే ఉంచుకోవాలి. తర్వాత షాంపూతో తలస్నానం చేసి కండిషనర్ రాసుకోవాలి. ఈ ప్యాక్‌లో ఉపయోగించిన మెంతుల వల్ల జుట్టు ఆరోగ్యంగా ఉండడంతో పాటు చివర్లు చిట్లిపోవడాన్ని తగ్గిస్తుంది. అలాగే జుట్టు ఎక్కువగా రాలిపోవడాన్ని అరికడుతుందని నిపుణులు చెబుతున్నారు.

## చలికాలం ఈ కూరగాయల్ని తినొచ్చా?

చలికాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సీజన్‌లో శరీరం నెమ్మదిగా పనిచేస్తుంది. అనారోగ్య సమస్యలు త్వరగా దరిచేరుతాయి. కాబట్టి, మనం తినే కూరగాయల ఎంపిక చాలా ముఖ్యం. చలికాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. ఈ సీజన్‌లో శరీరం నెమ్మదిగా పనిచేస్తుంది. అనారోగ్య సమస్యలు త్వరగా దరిచేరుతాయి. కాబట్టి, మనం తినే కూరగాయల ఎంపిక చాలా ముఖ్యం. కొన్ని కూరగాయలు శరీరానికి వేడిని అందించి రోగనిరోధక శక్తిని పెంచితే, మరికొన్ని కఫం, జలుబు వంటి సమస్యలను పెంచుతాయి. చలికాలంలో ఏవి అనారోగ్య సమస్యలను తగ్గిస్తాయి. వేటిని తీసుకుంటే ఆరోగ్యం బాగుంటుంది. చలికాలంలో ఏ కూరగాయలు తినాలి, ఏవి తినకూడదు. చలికాలంలో ఆకుకూరలు తినడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. పాలకూర, మెంతికూర, బచ్చలికూర, చుక్కకూర వంటి ఆకుకూరల్లో విటమిన్ ఎ, సి, కె, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి. ముఖ్యంగా పాలకూరలో ఉండే యాంటీఆక్సిడెంట్స్ శరీరాన్ని లోపల నుంచి వేడిగా ఉంచడంలో సహాయపడతాయి. క్యారెట్, బీట్‌రూట్, ముల్లంగి వంటి రూట్ వెజిటెబుల్స్ చలికాలానికి సరైన ఎంపిక అని చెప్పవచ్చు. ఇవి భూమిలో పెరుగుతాయి కాబట్టి సహజంగానే వేడి స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఈ కూరగాయలు శరీరానికి లోపల నుంచి వేడిని అందిస్తాయి. క్యారెట్, బీట్‌రూట్‌లో ఉండే బీటా-కెరోటిన్, ఐరన్ రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. వీటిని సలాడ్లు, సూప్‌లు లేదా కూరల రూపంలో తీసుకోవడం ఉత్తమం. కాలీఫ్లవర్, బ్రోకలీ, క్యాబేజీ వంటి క్రూసిఫెరస్ వెజిటెబుల్స్ కూడా చలికాలంలో శరీరానికి చాలా మేలు చేస్తాయి. వీటిలో ఫైబర్, విటమిన్ సి పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరానికి వేడిని ఇవ్వడంతో పాటు, దేహంలోని టాక్సిన్లను బయటకు పంపుతాయి. విటమిన్ సి చలికాలంలో వచ్చే సాధారణ జలుబు, దగ్గు వంటి సమస్యలను నియంత్రిస్తుంది. దొండకాయ, బెండకాయ వంటివి కూడా తేలికగా జీర్ణమవుతాయి కాబట్టి ఈ సీజన్‌లో తీసుకోవచ్చు. చలికాలంలో కఫం, జలుబు సమస్యలు పెరగకుండా ఉండాలంటే శరీరంలో చలిని పెంచే కొన్ని కూరగాయలకు దూరంగా ఉండటం మంచిది. దోసకాయ, బీరకాయ, కాకరకాయ వంటి కూరగాయల్లో అధికంగా నీరు ఉంటుంది. వీటిని ఉదయం లేదా రాత్రి తీసుకుంటే కఫం, జలుబు సమస్యలు మరింత ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఎందుకంటే ఇవి శరీరంలో చలిని పెంచుతాయి. అలాగే, టమాటను కూడా చలికాలంలో మితంగా తీసుకోవాలి. ఇది కొందరికి కడుపు సంబంధిత సమస్యలను తీసుకురావచ్చు.



## కారం తింటే.. ముక్కు నుంచి నీరు రావడానికి కారణం ఇదే..

కొందరు మిరపకాయలను తినడానికి ఇష్టపడతారు. ఇది తిన తర్వాత కొందరికి ఒకొక్కసారి కళ్లు, ముక్కులో నీరు రావడం మొదలవుతుంది. కారం అధి కంగా తింటే ముక్కు, కళ్లలో నుంచి నీళ్లు రావ డం సర్వసాధారణం. అయితే ఎందుకు ఇలా కళ్లు, నీరు నుంచి నీరు వస్తుందని ఎప్పుడైనా ఆలోచించారా? కొందరు మిరపకాయలను తినడానికి ఇష్టపడతారు. ఇది తిన తర్వాత కొందరికి ఒకొక్కసారి కళ్లు, ముక్కులో నీరు రావడం మొదలవుతుంది. కారం అధికంగా తింటే ముక్కు, కళ్లలో నుంచి నీళ్లు రావడం సర్వసాధారణం. అయితే ఎందుకు ఇలా కళ్లు, నీరు నుంచి నీరు వస్తుందని ఎప్పుడైనా ఆలోచించారా? కారం ఎక్కువైనా సరే.. లేదా మిరపకాయను కొరికిన వెంటనే నోటి నుండి హుస్ అనే శబ్దం చేస్తారు. నోరు మొత్తం మండిపోతుంది. అప్పుడు వెంటనే చేతి నీటి గ్లాసు కోసం వెతుకుతుంది. మరోవైపు ముక్కు, కళ్ళ నుండి నీరు ప్రవహిస్తుంది. ఇలా కారం తిన్న వెంటనే నోరు మండటానికి కారణం చాలా మందికి తేలింది. మీకు ఈ ప్రశ్న కొన్ని సార్లు వచ్చి ఉంటుంది. ఈ విషయంపై అమెరికన్ కెమికల్ సొసైటీ గతంలో ఒక అధ్యయనం చేసింది. ఇందులో ఆసక్తికార విషయాన్ని వెల్లడించింది. మిరపకాయలో కెప్సెసిన్ అనే రసాయనం ఉంటుంది. మిరపకాయకు ఇది ఒక రక్షణ కవచం అని తెలు స్తోంది. ఎందుకంటే జంతువులు, మానవులు ఈ రసాయనాల వలన మిర్చి మొక్కను టచ్ చేయలేరు. ఒక రకంగా కెప్సెసిన్ అనే రసాయనం మిర్చిని కాపాడుతుందన్నమాట.ఈ



రసాయన స్వభావంతో నోటికి తగిలిన వెంటనే శరీరంలో మంటను కలిగిస్తుంది. దీని తర్వాత మన శరీరం రక్షణలోకి వెళుతుంది. కెప్సెసిన్ రసాయనం శరీరాన్ని బయటకు పంపించడానికి ప్రయత్నిస్తుంది. అందుకనే శరీరంలోని ముక్కు, కళ్ల నుంచి ఆ రసాయనాన్ని బయటకు పంపించడానికి ప్రయత్నిస్తుంది. దీని కారణంగా ముక్కు, కళ్ళ నుండి నీరు రావడం ప్రారంభమవుతుంది.


## పాదాలకో మాస్క్..!



చలికాలంలో చర్మంతోపాటూ చేతులూ పొడి బారుతుంటాయి. పాదాలూ, మడమలూ పగిలిపోతుంటాయి. ఎన్ని క్రీములూ, చలికాలంలో చర్మంతోపాటూ చేతులూ పొడిబారుతుంటాయి. పాదాలూ, మడమలూ పగిలిపోతుంటాయి. ఎన్ని క్రీములూ, లోషన్లూ వాడినా ఫలితం లేదంటారా! అయితే ఆ సమస్యలకు పరిష్కారంగా వచ్చినవే శీతకాలంలో పాదాలు పగలడం మనకి సాధారణమే. దీనికితోడు మడమల వద్ద మృతకణాలు పేరుకుపోయి చూడ్డానికీ బాగోవు. ఈ ‘ఫుట్ హీల్ మాస్క్’ వేసి చూడండి. తేమను అందించడంతోపాటు మృతకణాలనూ తొలగిస్తుంది. మడమలు తరచూ పగిలి ఇబ్బంది పెట్టేవారికి ఇది చక్కటి పరిష్కారం. ముందు కాళ్లను బాగా శుభ్రం చేసుకోవాలి. ఆపై మడమకి ప్యాచ్ మాదిరిగా అతికించడమే. నిద్రపోయే ముందు వేసుకుని ఉదయాన్నే తీస్తే సరి. అలా కుదరదంటారా! కాలి మడమ వరకూ మాత్రమే ఉంటుంది కాబట్టి ఆఫీసుకు వెళ్లేటప్పుడు, ఇంట్లో పనిచేసుకుంటున్నప్పుడు వేసుకున్నా సరిపోతుంది. ఈ మాస్క్ మడమలకి స్క్రబ్‌గా పనిచేస్తుంది. డెడ్‌స్కిన్ పొరలుగా రాలిపోయేలా చేస్తుంది. దీంతో మృదువైన మడమలు మీ సొంతం. చలికాలంలో చేతులు పొడిబారాడాన్ని తగ్గించేందుకు వివిధ రకాల క్రీములు, లోషన్లు రాస్తుంటాం కదా! ఇలా చేయడంవల్ల అప్పటికి తాత్కాలిక ఉపశమనం లభించినా, సమస్య పునరావృతం అవుతుంది. అలాకాకూడదంటే ఈ ‘మాయిశ్చరైజింగ్ హ్యాండ్ మాస్క్’ని ప్రయత్నించండి. దీని తయారీలో ఉపయోగించిన సహజ నూనెలు చర్మంలోకి త్వరగా ఇంకి చేతులను రోజంతా తేమగా, మృదువుగానూ ఉంచుతాయి. డెడ్ స్కిన్ తొలగిపోతుంది. నిద్రపోయేముందు గ్లౌజుల మాదిరిగా చేతులకు వేసుకుంటే సరి. ముఖాన్ని పట్టించుకున్నట్లుగా చాలా మంది పాదాలను పట్టించుకోరు. కాబట్టే, అవి నిర్జీవంగా తయారవుతాయి. వాటికి అంతలా సమయం కేటాయించలేం అనిపిస్తే ఈ ‘ఫుట్ మాస్క్’లను వాడొచ్చు. ట్యాన్ తొలగిస్తాయి, నిర్జీవంగా తయారైన పాదాలకు తేమను అందిస్తాయి, మృతకణాలనూ తొలగించడంతో పాటు ఇది అందించే ప్రయోజనాలెన్నో. ఒకరకంగా పార్లర్‌కి వెళ్లకుండానే ఇంట్లోనే పెడిక్యూర్, మానిక్యూర్ అయిపోతుంది.

# ఏఐ విస్తరణకు ప్రముఖ ఐటీ దిగ్గజాలతో

## మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం



టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల భారత పర్యటన సందర్భంగా కీలక ప్రకటనలు చేస్తున్నారు. ఇటీవలే ఏఐ కోసం రూ. లక్షన్నర కోట్ల పెట్టుబడులు ప్రకటించిన తర్వాత గురువారం మరో కీలక ప్రకటన చేశారు. 'ఇండియా ఏఐ టూర్ 'లో భాగంగా ఎజెంటిక్ ఏఐ విస్తరణ కోసం ప్రముఖ ఐటీ దిగ్గజాలు కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టీసీఎస్, విప్రోలతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకుంటున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా ఒక్కో కంపెనీ 50,000 కంటే ఎక్కువ మైక్రోసాఫ్ట్ కోపైలట్ లైసెన్స్‌లను ఉపయోగిస్తాయి. తద్వారా మొత్తంగా 2 లక్షల లైసెన్స్‌లను ఈ కంపెనీలు వినియోగిస్తాయి. దీనివల్ల మైక్రోసాఫ్ట్ ఏఐ విస్తరణకు కొత్త బెంచ్‌మార్క్ ఏర్పడుతుందని సత్య నాదెళ్ల తెలిపారు. భాగస్వామ్యం కుదుర్చుకున్న భారత ఐటీ కంపెనీలు ఏఐని పరీక్షించడం మాత్రమే కాదు, రోజువారీ పనిని వేగవంతం చేస్తుందని కంపెనీ చెబుతోంది. భారత్ డెవలపర్‌లకు ప్రపంచంలోని అగ్ర దేశాలలో ఒకటిగా మారుతోందని కూడా అన్నారు. డెవలపర్లు ఏఐతో విజయం సాధించాలంటే, సరైన నేర్చుకోవాలనే సంకల్పం కలిగి ఉండటం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. ఏఐ ఇంటిగ్రేషన్ ఉద్యోగులు మరింత సమర్థవంతంగా పనిచేయడానికి, కంపెనీ వృద్ధి-అభివృద్ధికి దోహదపడటానికి సహాయపడుతుందని సత్య నాదెళ్ల పేర్కొన్నారు.

## బీఎండబ్ల్యూ కార్ల ధరల పెంపు



యూరోతో పోలిస్తే బలహీన పడిన రూపాయి బలహీనతను భర్తీ చేసేందుకు జర్మన్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ బీఎండబ్ల్యూ తన కార్ల ధరలు పెంచాలని భావిస్తోంది. కొత్త ఏడాది ప్రారంభం నుంచి ఈ పెంపు అమలుకు సన్నాహాలు చేస్తున్నట్టు కంపెనీ అధ్యక్షుడు, సీఈఓ హర్దీప్ సింగ్ బ్రార్ గురువారం తెలిపారు. ఫారెక్స్ హెచ్చుతగ్గులు కొనసాగుతుండటం, ప్రపంచ సరఫరా గొలుసులో నెలకొన్న ప్రతికూల ప్రభావం కారణంగా ఇదివరకు ధరలను 3 శాతం వరకు పెంచుతామని కంపెనీ ప్రకటించింది. అయితేం ఈసారి ఎంత మేర పెంపు ఉంటుందనే దానిపై కంపెనీ స్పష్టత ఇవ్వలేదు. ప్రస్తుతం కంపెనీ దేశీయ మార్కెట్లో రూ. 45.3 లక్షల మొదలుకొని రూ. 2.54 కోట్ల మధ్య ఇంధన వహనాలతో పాటు ఎలక్ట్రిక్ వాహనల(ఈవీ)ను విక్రయిస్తోంది. ఫారెక్స్ హెచ్చుతగ్గులు ఎక్కువ నష్టం కలిగిస్తాయి. ఈ ఏడాది యూరోతో పోలిస్తే రూపాయి మారకం విలువ అధికంగా ఉంది. ఈ ఏడాదిలో మా అంచనాల కంటే 10 శాతం ఎక్కువ క్షీణత కారణంగా కార్ల ధరలు, లాభదాయకతపై ఒత్తిడిని ఎదుర్కొంటున్నామని హర్దీప్ సింగ్ వివరించారు. వాస్తవానికి ఇటీవల కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జీఎస్టీ 2.0 సంస్కరణల కారణంగా ధరలను పెంచాలని అనుకోలేదు. కానీ, రూపాయి బలహీన పడటం లాభదాయకతపై ఎక్కువ ఒత్తిడి వల్ల తప్పట్లేదని పేర్కొన్నారు.

## కొత్త గరిష్టాలకు వెండి ధరలు



భారత కరెన్సీ రూపాయి బలహీనతకు తోడు అమెరికా ఫెడ్ రేట్ల కోత వంటి గ్లోబల్ పరిణామాల మధ్య వెండి ధరలు కొత్త రికార్డు గరిష్టాలకు చేరాయి. గురువారం ఒక్కరోజే వెండి కిలో రూ. 2,400 పెరిగి రూ. 2,09,000(అన్ని పన్నులు కలిపి) చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా ప్రకారం, వెండి ఈ ఏడాది ప్రారంభం నుంచి ఏకంగా 116.72 శాతం పెరిగింది. గతేడాది డిసెంబర్ ఆఖరులో కిలో వెండి దాదాపు రూ. 90 వేల వద్ద ఉంది. రిటైల్ మార్కెట్లో కొనుగోళ్లతో పాటు పెట్టుబడులకు కూడా డిమాండ్ భారీగా పెరగడంతో వెండి కొత్త రికార్డులను చూస్తోంది. దీనికి మార్కెట్ సరఫరా బలహీనంగా ఉండటం, అంతర్జాతీయంగా కూడా వెండి ధరలు అధికంగా మారడం, భారత రూపాయి క్షీణత వంటి అంశాలు ధరలు మరింత పుంజుకునేందుకు దోహదపడ్డాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ విశ్లేషకులు దిలీప్ పర్మార్ అన్నారు. ఈ ఏడాదికి సంబంధించి ప్రధానంగా ప్రపంచ సరఫరా, చైనా నుంచి పెరిగిన గిరాకీ, పారిశ్రామిక వినియోగం వంటి అంశాలు ప్రభావితం చేశాయని ఆయన తెలిపారు. మరోవైపు బంగారం ధరలు కూడా పెరుగుతున్నాయి. గురువారం బులియన్ మార్కెట్లో స్వచ్ఛమైన పది గ్రాముల బంగారం రూ. 4,400 పెరిగి రూ. 1,30,290 వద్దకు చేరింది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పది గ్రాముల పసిడి రూ. 4 వేలు పెరిగి రూ. 1,19,350కి చేరింది.

## జీడీపీలో 25% వాటా తయారీదే

దేశ జీడీపీలో తయారీ రంగ వాటా 2047 నాటికి 25 శాతానికి చేరొచ్చని బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బీసీజీ), జెడ్47 సంయుక్త నివేదిక పేర్కొంది. ప్రస్తుతం జీడీపీలో తయారీ రంగ వాటా దాదాపు 17 శాతంగా ఉంది. 2047కు అంతర్జాతీయ పారిశ్రామికశక్తిగా భారత్ మారనుందని ఈ నివేదిక తెలిపింది. 'డిజిటైజింగ్ మేక్ ఇన్ ఇండియా 3.0' పేరిట ఈ నివేదిక వెలువడింది. 2047కు అయిదు (ఎలక్ట్రానిక్స్, రక్షణ, వాహన-ఈవీ, ఇంధన, ఔషధ) రంగాల్లో 25 లక్షల కోట్ల డాలర్ల (రూ.2,250 లక్షల) విలువైన పారిశ్రామిక అవకాశాలు లభిస్తాయంది. ఈ అయిదు రంగాలు



బలమైన వృద్ధిని, పారిశ్రామిక ప్రోత్సాహం, స్పష్టమైన విధాన/పెట్టుబడుల మార్గాలను కలుపుతాయని తెలిపింది. ఆవిష్కరణలకు ఊతమివ్వడం, వ్యూహాత్మక నిర్ణయాల బలోపేతం, పోటీతత్వాన్ని పెంచుకోవడంతో భారత తయారీ రంగం తదుపరి దశకు చేరుకుంటుందని వివరించింది. లక్ష్యాల సాకారానికి: 2047కు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు రక్షణ, ఈవీ, సెమీకండక్టర్లలోని ప్రాంతీయ తయారీ క్లస్టర్లపై ఆధారపడాల్సి ఉంది. నొయిడా-చెన్నై-హోసూర్, ధోలేరా వంటి కారిడార్లు ఇప్పటికే మంచి ఫలితాలు ఇస్తున్నాయి. ఈ క్లస్టర్లు సరఫరాదార్లు, భాగస్వామ్య ల్యాబ్‌లు, లాజిస్టిక్స్, నైపుణ్యం కలిగిన వారిని ప్రోత్సహిస్తున్నాయి. ఇవి ఖర్చును తగ్గించడంతో పాటు ఆవిష్కరణలను పెంపొందిస్తాయని నివేదిక వెల్లడించింది. 2022లో 33 బిలియన్ డాలర్లు (సుమారు రూ.2.97 లక్షల కోట్లు)గా ఉన్న భారత ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్ల మార్కెట్, 2030కు 117 బి.డాలర్ల (సుమారు రూ.10.53 లక్షల కోట్ల)కు చేరే అవకాశం ఉంది. 2025-26 బడ్జెట్‌లో రక్షణ రంగం కోసం రూ.6.81 లక్షల కోట్లు కేటాయించారు. భారత్‌లో తయారీ కోసం గత దశాబ్దకాలంలో ఈ రంగానికి బడ్జెట్ దాదాపు రెట్టింపైంది.

# బిజినెస్

### సాంకేతికత, పరిశ్రమల్లో

## భారత్ స్వావలంబన సాధించాలి



భారత్ కీలకమైన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తయారీలో సొంతంగా ఎదగాలని బిలియనీర్ ముఖేష్ అంబానీ అన్నారు. దీనివల్ల దేశ భవిష్యత్తు పురోగతికి సవాళ్లుగా మారే భౌగోళిక రాజకీయ పరిస్థితులను ఎదుర్కోవచ్చని తెలిపారు.గురువారం పండిట్ దీన్‌దయాళ్ ఎనర్జీ విశ్వవిద్యాలయానికి చెందిన 13వ స్నాతకోత్సవంలో మాట్లాడిన ఆయన.. మనదేశం 8 శాతం వృద్ధితో వేగంగా దూసుకుపోతున్నది. మిగిలిన ప్రపంచం విశ్వాసం కోల్పోతున్న సమయంలో భారత్ మరింత ఆశ, ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్తోంది. దశాబ్దం క్రితం దేశంలోని అన్ని ప్రాంతాలు వైబ్రంట్ గుజరాత్ గురించి మాట్లాడాయి. ప్రస్తుతం ప్రపంచమంతా వైబ్రంట్ ఇండియా గురించి మాట్లాడుతోంది. భౌగోళిక రాజకీయ పరిస్థితులు భారత్ భవిష్యత్తు పురోగతికి సవాళ్లను సృష్టించాయి. ఇలాంటి సమస్యలు ఎదురైనపుడే మనం కీలక టెక్నాలజీ, పరిశ్రమల విభాగంలో ఆత్మ నిర్భర్, స్వావలంబనగా మారాలని ముఖేష్ అంబానీ అభిప్రాయపడ్డారు. ముఖేష్ అంబానీ నిర్దిష్ట భౌగోళిక సవాళ్లను పేర్కొనకపోయినప్పటికీ, అనేక దేశాలకు ప్రస్తుతం ముఖ్యమైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం పెద్ద సమస్యగా మారింది. ప్రపంచ సరఫరా గొలుసులలో ఎక్కువ భాగాన్ని, అనేక ముఖ్యమైన ఖనిజాల(ఎలక్ట్రానిక్స్, బ్యాటరీలు, చిప్స్ మొదలైన వాటికి ఉపయోగించే వాటి)పై చైనా నియంత్రణ ఉంది. దీనివల్ల ఇతర దేశాలు చైనాపై ఎక్కువగా ఆధారపడక తప్పట్లేదు. దేశాల మధ్య సంబంధాలు ప్రతికూలంగా మారితే ఇది ప్రమాదకరం కావచ్చని అంబానీ పేర్కొన్నారు.

## ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీకి ప్రీ-ఐపీవో జోష్



దేశీయ ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకింగ్ సంస్థ ఐసీఐసీఐకి చెందిన అనుబంధ సంస్థ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ (ఏఎంసీ)లోకి పెట్టుబడులు పోటెత్తాయి. ప్రీ-ఐపీవో ఫండింగ్ రౌండ్‌లో భాగంగా 26 దేశ, విదేశీ మదుపరులు రూ.4,815 కోట్ల పెట్టుబడుల్ని పెట్టారు. దీంతో రూ.10,602 కోట్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో)కు కంపెనీ సమాయత్తమవుతున్నది. శుక్రవారం మొదలయ్యే ఈ పబ్లిక్ ఇష్యూ.. ఈ నెల 16న ముగియనున్నది. షేర్ ధరల శ్రేణి రూ.2,061-2,165గా ఉన్నది. ఐపీవో దృష్ట్యా కంపెనీ విలువను రూ.1.07 లక్షల కోట్లుగా నిర్ధారించారు. ప్రస్తుతం ఈ కంపెనీలో ఐసీఐసీఐకి 51 శాతం వాటా ఉన్నది. బ్రిటన్‌కు చెందిన ప్రుడెన్షియల్ కార్పొరేషన్ హోల్డింగ్స్‌కు మిగతా 49 శాతం వాటా ఉన్నది. ఇక ఈ నెల 19న ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఏఎంసీ స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ అవనున్నది. ఇప్పటికే ఐసీఐసీఐ గ్రూప్‌లో ఐసీఐసీఐ బ్యాంక్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్, ఐసీఐసీఐ లాంబార్డ్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్ సంస్థలు స్టాక్ మార్కెట్లలో ట్రేడ్ అవుతున్న విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ గ్రూప్ నుంచి ఐదో సంస్థ నమోదు కాబోతున్నది.

## కొత్త రికార్డు పతనానికి భారత రూపాయి



భారత కరెన్సీ రూపాయి రోజురోజుకు ఒత్తిడిని ఎదుర్కుంటోంది. గురువారం మరింత పతనం కావడంతో చరిత్రలోనే కనిష్టానికి చేరింది. బడా కార్పొరేట్ కంపెనీలు ఎక్కువగా డాలర్లను కొనుగోలు చేయడం, అమెరికాతో వాణిజ్య ఒప్పందం వైపు స్పష్టమైన పురోగతి లేకపోవడం వంటి కారణాలతో గురువారం భారత రూపాయి రూ. 90.46కి క్షీణించింది. డిసెంబర్ 4 నాటి మునుపటి రికార్డు స్థాయి రూ. 90.42 కంటే ఇది మరింత పతనమైంది. సమీప కాలంలో ఇదే ధోరణి కొనసాగితే రూపాయి రూ. 90.70 స్థాయికి క్షీణించవచ్చని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ విదేశీ మారక ద్రవ్య విశ్లేషకులు దిలీప్ పర్మార్ అన్నారు. రూపాయి పతనమ కొత్త రికార్డులకు పడిపోతుండటంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) రంగం లోకి దిగింది. ఆర్‌బీఐ పరిమితంగానే జోక్యం చేసుకుంటున్నప్పటికీ, పతనమయ్యే వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటుందని రాయిటర్స్ తెలిపారు. ప్రపంచ ఆర్థిక ఒత్తిళ్ల మధ్య రూపాయి స్థిరత్వాన్ని కాపాడేందుకు ప్రయత్నమని పేర్కొన్నారు. ఇందులో భాగంగా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్లను విక్రయించడం ద్వారా రూపాయి విలువను కాపాడేందుకు చూస్తోంది. లండన్, సింగపూర్, దుబాయ్ లాంటి చోట్ల ప్రధాన బ్యాంకులతో కలిసి నాన్-డెలివరబుల్ ఫార్వార్డ్స్ లాంటి డెరివేటివ్ కాంట్రాక్టుల ద్వారా చర్యలు తీసుకుంటోంది.

## ఛాంపియన్స్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌లో ఆడే అవకాశం రాలేదు

ఛాంపియన్స్ ట్రోఫీలో తొలి మ్యాచ్‌లో తనకు ఆడే అవకాశం లభించలేదని తెలిసిన తర్వాత తన గదిలో ఒంటరిగా ఉంటూ బోర్‌గా ఫీలయ్యేవాడినని, ఆ సమయంలోనే యూట్యూబ్ ఛానల్ ప్రారంభించానని టీమిండియా పేస్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ వెల్లడించాడు. అర్ష్ దీప్ తన వీడియోలతో సామాజిక మాధ్యమాల్లో ఆకట్టుకుంటున్నాడు.ఇటీవల విరాట్ కోహ్లీతో కలిసి చేసిన ఇన్‌స్టాగ్రామ్ రీల్ వైరల్ అయింది. అలాగే, జస్ప్రీత్ బుమ్రాతో కలిసి రీల్ చేయాలంటే అతను మరిన్ని వికెట్లు తీయాలని సరదాగా వ్యాఖ్యానించడం నెటిజన్లను విశేషంగా ఆకర్షించింది.తాజాగా జియో హాట్ స్టార్‌తో మాట్లాడుతూ, తాను యూట్యూబ్ ఛానల్ ఎందుకు ప్రారంభించాల్సి వచ్చిందో వివరించాడు. గదిలో ఒంటరిగా ఉంటూ బోర్‌గా ఫీలయ్యే సమయంలో ఈ ఛానల్‌ను ప్రారంభించినట్లు తెలిపాడు. ఛానల్ ప్రారంభించడం తనకు వరంగా మారిందని ఆయన పేర్కొన్నాడు.తాను ఎల్లప్పుడూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగడానికి ప్రయత్నిస్తానని అన్నాడు. ఈ స్థాయిలో ఆడుతున్నందుకు కృతజ్ఞతతో ఉండాలని, కొన్నిసార్లు అవకాశాల కోసం వేచి చూడాల్సి వస్తుందని చెప్పాడు. అవకాశం వచ్చినప్పుడు మాత్రం సద్వినియోగం చేసుకోవాలని వ్యాఖ్యానించాడు.విశాఖపట్నంలో దక్షిణాఫ్రికాతో జరిగిన మూడో వన్డేలో టీమిండియా విజయం సాధించిన తర్వాత అర్ష్ దీప్ సింగ్, విరాట్ కోహ్లీతో కలిసి ఒక రీల్ చేశాడు. దానికి ఒక్కరోజు వ్యవధిలోనే 10 కోట్ల వ్యూస్ వచ్చాయి



## వెస్టిండీస్ టెస్ట్ క్రికెట్‌కు ఆర్థిక సవాళ్లు..

**రోవ్‌మన్ పావెల్ ఆందోళన**



వెస్టిండీస్ క్రికెట్ బోర్డు ఆర్థిక ఇబ్బందులతో టెస్ట్ ఫార్మాట్‌లోని భవిష్యత్తును కాపాడుకోవడానికి కష్టపడుతోందని ప్రముఖ క్రికెటర్ రోవ్‌మన్ పావెల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలు జాతీయ జట్టు ప్రదర్శనకు, ప్రతిభావంతులైన యువకుల అవకాశాలకు పెద్ద సవాలుగా మారాయని అతను పేర్కొన్నారు. పావెల్ మాటల ప్రకారం, ఆర్థిక స్థిరత్వం లేకపోతే టెస్ట్ క్రికెట్‌లో వెస్టిండీస్‌కు మరింత దూరం పడిపోవచ్చు. ఇటీవలి టెస్ట్ మ్యాచ్‌లలో జట్టు పోరాడటం గమనించి, ఈ ఆందోళనలు మరింత పెరిగాయని అతను చెప్పారు. అయితే, విరాట్ కోహ్లీలా ప్రపంచవ్యాప్తంగా క్రికెట్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని కూడా సూచిం చారు. పావెల్ గత కాలంలో వెస్టిండీస్ టెస్ట్ జట్టు ప్రదర్శన గురించి మాట్లాడుతూ, మెరుగుపరచడానికి, కొత్త వ్యూహాలను అమలు చేయడానికి సహాయపడుతుందని పావెల్ విశ్వసిస్తున్నా రు. ఇటీవలి మ్యాచ్‌ల లో కనిపించిన మెరుగుదలను ఆధారంగా చేసుకుని, భవిష్యత్తు లో మరింత బలంగా మారాలని అతను పిలుపునిచ్చారు. ఈ కామెంట్ వెస్టిండీస్ ఫ్యాన్స్‌లో ఆశలు నింపుతోంది, జట్టు మరింత ముందుకు సాగాలని ప్రోత్సహిస్తోంది. ఐపిఎల్ 2026 మెగా ఆక్షన్‌కు ముందుగానే కోల్కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ రూ.1.85 కోట్లకు పావెల్‌ను రిటైన్ చేసుకోవడం ఆత్మవిశ్వాసాన్ని పెంచుతోందని అతను తెలిపారు. ఈ

## ఒకే ఫ్రేమ్ వరల్డ్ కప్ హీరోలు

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మధ్య చండీగఢ్ వేదికగా గురువారం రెండో టీ20 మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే.



ఈ మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన దక్షిణాఫ్రికా విజయం సాధించగా, భారత్ దారుణంగా ఓడిపోయింది.బ్యాటర్లు చేతులెత్తేయడంతో 51 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది భారత్. అయితే ఈ మ్యాచ్ సందర్భంగా ఓ ఆసక్తికర సంఘటన జరిగింది. లోకల్ బాయ్, భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ , భారత క్రికెట్ సభ్యులతో సందడి చేశారు. గ్రౌండ్ లో భారత ప్లేయర్లకు కొన్ని సలహాలు కూడా ఇచ్చారు. ముఖ్యంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తో కాస్త క్లోజ్‌గా కనిపించారు. 2011 వరల్డ్ కప్ లో గౌతమ్ గంభీర్, యువరాజ్ సింగ్ ఆడిన సంగతి తెలిసిందే.

## భారత్ ఓటమికి కారణాలు ఇవే



దక్షిణాఫ్రికాతో జరిగిన రెండవ టి20 మ్యాచ్ లో భారత జట్టు దారుణంగా ఓడిపోయిన సంగతి తెలిసిందే. ఏకంగా 51 పరుగుల తేడాతో భారత్ ఓటమిపాలైంది.ఈ మ్యాచ్ లో భారత్ టాస్ గెలిచి, ముందుగా బౌలింగ్ చేసింది. ఈ తరుణంలో మొదటి బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 213 పరుగులు చేసింది. ఇంకా 214 పరుగుల లక్ష్యాన్ని చేదించే క్రమంలో భారత్ చేతులెత్తేసింది. తిలక్ వర్మ మినహా మిగిలిన

### ఓటమి నుంచి పాఠాలు

## నేర్చుకుని ముందుకెళ్తాం



సౌతాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో 51 పరుగుల తేడాతో భారత్ ఓటమి పాలైంది. ఈ ఓటమికి బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో తమ వైఫల్యమే కారణమని కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అంగీకరించాడు. తమ ప్రణాళికలు విఫలమైనప్పుడు, ప్రత్యామ్నాయ వ్యూహాలు అమలు చేయడంలో వెనుకబడ్డామని స్పష్టం చేశాడు. ఈ ఓటమి నుంచి గుణపాఠాలు నేర్చుకుని మూడో మ్యాచ్‌లో పుంజుకుంటామని ధీమా వ్యక్తం చేశాడు. మ్యాచ్ అనంతరం సూర్యకుమార్ మాట్లాడుతూ మేం మొదట బౌలింగ్ చేశాం. ఈ వికెట్ పై సరైన లెంగ్త్‌లో బంతులు వేయడంలో విఫలమయ్యాం. మా ప్లాన్-ఎ పనిచేయనప్పుడు, మా వద్ద ప్లాన్-బి సిద్ధంగా లేదు. మంచు ప్రభావం ఉన్నప్పటికీ, మేం మరింత మెరుగ్గా బౌలింగ్ చేయాల్సింది. ఈ అనుభవం మాకు ఒక పాఠం అని తెలిపాడు. బ్యాటింగ్ గురించి మాట్లాడుతూ ఛేదనలో మేం తెలివిగా ఆడలేకపోయాం. శుభ్‌మన్ గిల్, నేను జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాల్సింది. ప్రతీసారి అభిషేక్ శర్మపైనే ఆధారపడలేం. శుభ్‌మన్ తొలి బంతికే ఔటయ్యాక, నేను మరింత బాధ్యతగా ఆడి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాల్సింది. కానీ అలా జరగలేదు అని సూర్యకుమార్ తన వైఫల్యాన్ని ఒప్పుకున్నాడు.అక్షర్ పటేల్‌ను మూడో స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై కూడా సూర్య స్పందించాడు.గత మ్యాచ్‌లో అక్షర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ఆ ఫామ్‌ను కొనసాగిస్తాడనే నమ్మకంతోనే అతడికి ప్రమోషన్ ఇచ్చాం. కానీ దురదృష్టవశాత్తు ఆ వ్యూహం ఫలించలేదు అని వివరించాడు. ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ (62) మినహా మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో భారత జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది.


## ఫొగాట్.. రిటైర్మెంట్ నుంచి వెనక్కి



స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ యూటర్న్ తీసుకున్నారు. రిటైర్మెంట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఒలింపిక్ కలను నెరవేర్చుకునేందుకు మళ్లీ రెజ్లింగ్ రింగ్‌లోకి అడుగుపెట్టాలనుకుంటున్నట్లు చెప్పారు. 2028లో లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో పోటీ పడేందుకు సిద్ధమవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె పోస్టు పెట్టారు. 2024లో పారిస్ ఒలింపిక్స్ మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ రజతం ఖాయం చేసింది. కానీ రెండోరోజు బరువు చూసే సమయానికి 100 గ్రాములు అదనంగా ఉండటంతో ఆమెపై అనర్హత వేటు పడిన సంగతి తెలిసిందే. ఈ బాధతోనే రెజ్లింగ్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన ఆమె.. హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి, జులానా నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. మరోవైపు, ఈ జులైలో ఆమె ఒక బాబుకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని కూడా ఆమె పోస్టులో పేర్కొన్నారు. "ఈసారి నేను ఒంటరిగా ప్రయాణించడం లేదు. నా టీమ్‌లో ఇప్పుడు నా కుమారుడు ఉన్నాడు. వాడే నాకు అసలైన ప్రేరణ. నా లాస్‌ఏంజెలెస్ ఒలింపిక్స్ ప్రయాణంలో వాడు నా చిట్టి చీర్‌లీడర్'' అని రాసుకొచ్చారు. వినేశ్ ఇప్పటికి పలుమార్లు ఒలింపిక్స్‌లో పోటీ

# సినిమా

## పెళ్లి తర్వాత ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు



యంగ్ బ్యూటీ శోభిత ధూళిపాళ, అక్కినేని నాగచైతన్య ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కొద్ది కాలంపాటు డేటింగ్‌లో ఉన్న వీరిద్దరు ఎన్ని వార్తలు వచ్చినప్పటికీ రెస్పాండ్ కాకుండా.. ఎంగేజ్‌మెంట్ చేసుకుని అందరికీ షాకిచ్చారు. సింపుల్‌గా అన్నపూర్ణ స్టూడియోస్‌లో వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. పెళ్లి తర్వాత చైతు వరుస చిత్రాల్లో నటిస్తూ హిట్స్ సాధిస్తున్నాడు. కానీ శోభిత మాత్రం కొద్ది రోజులు పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ఆసక్తికర కామెంట్స్ చేసింది. వివాహం జరిగి ఏడాది పూర్తి కావడంతో తొలి వివాహ వార్షికోత్సవం సందర్భంగా పలు విషయాలు వెల్లడించింది. ఇలాంటి రోజు వస్తుందని అనుకోలేదు. చైతుని పెళ్లి చేసుకున్నాక ఎన్నో చేయాలనుకున్నాను. హైదరాబాద్ మొత్తం చుట్టేయాలనుకున్నాను. కానీ కుదరలేదు. 2 సినిమాలతో బిజీ కావడం వల్ల నా కల నెరవేరలేదు. పెళ్లి తర్వాత దాదాపు 160 రోజుల పాటు ఆ చిత్రాల షూటింగ్స్‌లో పాల్గొన్నాను. దాని కోసం ఎక్కువగా తమిళనాడులోనే ఉండాల్సి వచ్చింది. వివాహం తర్వాత నా భర్తను విడిచి ఉండాల్సిన రోజులు పెళ్లి తర్వాత వస్తాయని అస్సలు అనుకోలేదు'' అని చెప్పింది. ఆ తర్వాత యాంకర్ తన వైవాహిక జీవితం గురించి ప్రశ్నించగా..''మనకు ఏదైనా ఒక విషయం నచ్చింది అంటే దానిని ఎలాగైనా సరే సాధిస్తాము. ఇక నచ్చకపోతే ఎంత సులభమైన పనైనా సరే కష్టంగా అనిపిస్తుంది'' అని అన్నారు. శోభిత చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో మారడంతో నెటిజన్లు ఆశ్చర్య పోతున్నారు. కాగా.. నాగచైతన్య సినిమాల విషయానికొస్తే.. కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృష కర్మ' మూవీ చేస్తున్నాడు. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే షూటింగ్ ప్రారంభించగా.. వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## బాలయ్యపై అభిమానంతో వాయిదా

హెచ్ఎన్‌జి సినిమాస్ ఎల్ఎల్‌పి బ్యానర్‌పై ఉదయ్ శర్మ రచన, దర్శకత్వంలో మహదేవ్ గౌడ్, నాగరత్న నిర్మాతలుగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం సఃకుటుంబానాం. రామ్ కిరణ్, మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న ఈ చిత్రంలో నటకిరీటి రాజేంద్రప్రసాద్, హాస్యబ్రహ్మ బ్రహ్మానందం, శుభలేఖ సుధాకర్, సత్య, రాజశ్రీ నాయర్ కీలకపాత్రలో పోషిస్తున్నారు. మణిశర్మ ఈ సినిమాకు సంగీతాన్ని అందించగా మధు దాసరి డిఓపిగా పనిచేశారు. ఎడిటర్ గా శశాంక్ మలి చేశారు. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్‌కు సోషల్ మీడియా ద్వారా మంచి ప్రశంసలు వచ్చాయి. అయితే డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు మేకర్స్. బాలకృష్ణ - బోయపాటి శ్రీను దర్శకత్వంలో వస్తున్న 'అఖండ 2' ఇదే రోజున విడుదల కానుండటంతో.. మా సినిమా వల్ల ఎటువంటి చిన్నపాటి అంతరాయం కలగకూడదనే ఉద్దేశంతో మా సఃకుటుంబానాం చిత్రాన్ని డిసెంబర్ 19వ తేదీన విడుదల చేయడం జరుగుతుందని ప్రకటించారు. అఖండ తాండవం చిత్రం గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొన్ని నిర్ణయాలు వ్యాపారం కోసం కాదు, ఎమోషన్స్ కోసం. అదేవిధంగా ఈ నిర్ణయం కూడా ''జై బాలయ్య'' అనే తెలుగువారి నినాదం కోసం అని చెప్పారు మేకర్స్.



## రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటా

### కానీ ఆ తప్పు మాత్రం చేయను

బ్యూటిఫుల్ శృతి హాసన్ నటిగానే కాదు సింగర్ అండ్ మ్యూజిక్ కంపోజర్‌గా కూడా మంచి మార్కులు కొట్టేసింది. తండ్రి కమల్ హాసన్‌కు తగిన కూతురు అనిపించుకుంది. ముఖ్యంగా ఈ మధ్య 'వారణాసి'లో పాడిన 'సంచారి' సాంగ్‌లో ఆమె వోకల్స్‌కు జనం ఫిదా అయిపోయారు. ప్రొఫెషనల్ కెరీర్‌లో యూనిక్‌గా ఉన్న శృతి.. పర్సనల్ కెరీర్‌లో కూడా డిఫరెంట్‌గానే ఉంది. తల్లి దండ్రులు తన చిన్నప్పుడే విడిపోవడాన్ని తట్టుకోలేకపోయానని.. ఏ స్థితిలోనైనా జీవించే కేపబిలిటీ ఉండాలని డిసైడ్ చేసుకున్నానని తెలిపింది. చిన్నప్పుడు ఏర్పడ్డ పరిస్థితులు ఇందుకు కారణమని చెప్పింది. అంతేకాదు ఓ ఆర్టిస్టుతో బ్రేకప్ కూడా చెప్పేసిన బ్యూటీ.. అసలు పెళ్లి అంటేనే భయమని తెలిపింది. అంతేకాదు జనాలు వివాహానికి పెట్టే ఖర్చు చూస్తుంటే ఆశ్చర్యం అనిపిస్తుందని.. అసలు ఇదంతా అనవసరమని తేల్చేసింది. ఒకవేళ తాను మ్యారేజ్ చేసుకుంటే మాత్రం పక్కా రిజిస్టర్ మ్యారేజ్ మాత్రమేనని.. ఇందులో డౌట్ లేదని, ఇదే బెస్ట్ అని స్పష్టం చేసింది.



## ఎంటర్‌టైన్‌మెంట్ ముసుగులో హింసను చూపిస్తున్నారు

ఇండియన్ సినిమాల్లో హింస అధికమై పోతుందన్న అంశంపై నటి రాధికా ఆప్టే తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే పలు బోల్డ్ పాత్రలు, కంటెంట్‌తో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రాధికా.. గత ఏడాది నుంచి మాత్రం సినిమాలకు కొంత దూరంగా ఉంటోంది. తాను చూసే కంటెంట్, స్క్రిప్టుల ఎంపికపైనా చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. ఈ నేపథ్యంలోనే .. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాధికా చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఉనిత్యం తెరపై హింసను చూపిస్తూ, అదే వినోదమని చెప్పడం చాలా ప్రమాదకరం. ఎంటర్‌టైన్‌మెంట్ ముసుగులో ఊహించలేని స్థాయి హింసను చూపిస్తున్నారు. అది నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. చిన్న పిల్లలూ కూడా ఈ కంటెంట్‌కు చాలా సులభంగా ఎక్స్‌పోజ్ అవుతున్నారు. దీనిపై అందరం ఒక్కసారైనా ఆలోచించాలి'' అని పేర్కొంది. తాను ఫ్యామిలీ ప్రారంభించాలని ఆలోచించే ఈ దశలో.. ఇలాంటి వాతావరణం మరింత భయపెడుతోందని కూడా ఆమె చెప్పింది. ఇలాంటి ప్రపంచంలో తన బిడ్డను పెంచాలనుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే దర్శకుల తీరు కూడా మారాల్సిన అవసరం ఉందని, కథ చెప్పడమే లక్ష్యం అయితే హింసను రెప్పపాటులో చూపడం అవసరం లేదని రాధికా స్పష్టం చేసింది. ఒక హంతకుడి కథ చెప్పాలంటే.. వాడు చేసే హత్యలను క్లియర్ షాట్స్‌లో చూపించాల్సిన అవసరం లేదు. అతని మనస్తత్వం, నేపథ్యం, కథ విశ్లేషణ - ఇవన్నీ కూడా హింస లేకుండా చెప్పవచ్చు. కానీ ఇవాళ చాలామంది దర్శకులు హింసను స్టైల్‌గా చూపించే దిశగా వెళుతున్నారు. అది నన్ను అసహనానికి గురి చేస్తోంది'' అని ఆమె అభిప్రాయపడింది. అలాగే, హింసను చూపడం వల్ల ప్రేక్షకుల భావోద్వేగాలపై పడే ప్రభావం గురించి కూడా ఆమె వివరించింది. ఉహింసను ఎక్కువగా చూసే కొద్దీ.. మన సంభాషణలు, మన తీరు, మన ప్రవర్తన కూడా ప్రభావితం అవుతుంది. ఇది ఒక సైకాలజికల్ విషయం. ఈ సినిమాల వల్లే ఎవరికైనా హింసాత్మక అవతారం రావాలి అని కాదు. కానీ మన మైండ్‌కు ఇవ్వబడే ఇన్‌పుట్ చాలా ముఖ్యం. మనం ఏం చూస్తామో.. మన ఆలోచనలలో, మనం చేసే పనిల్లో ఆ ప్రభావం చూపుతుంది'' అని అన్నారు.



## 'చికిరి చికిరి' ఇండస్ట్రీ రికార్డ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నెక్సట్ ప్రాజెక్ట్ 'పెద్ది'. బుచ్చి బాబు సానా దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన పోస్టర్స్, గ్లింప్స్ అదిరిపోగా.. ఈ మధ్య రిలీజ్ అయిన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' ఇండస్ట్రీ రికార్డు క్రియేట్ చేసింది. ఈ క్రమంలో ఆడియన్స్‌కు థాంక్స్ చెప్తూ నోట్ షేర్ చేసింది మూవీ యూనిట్. 'మీకు థాంక్స్ చెప్పేందుకు మాటలు సరిపోవడం లేదు. చికిరి చికిరిపై మీరు కురిపించిన ప్రేమతో సెన్సేషన్ క్రియేట్ అయింది. 24 గంటల్లో హైయ్యెస్ట్ వ్యూడ్ ఇండియన్ సాంగ్‌గా రికార్డ్ క్రియేట్ చేసింది. 150 మిలియన్ ప్లస్ వ్యూస్, 1.8 మిలియన్ లైక్స్‌తో దూసుకుపోతుంది. యాపిల్ మ్యూజిక్, స్పాటిఫై, గ్లోబల్ యూట్యూబ్ చార్టస్‌లో టాప్‌గా నిలిచింది. మిలియన్‌కుపైగా రీల్స్, షాట్స్ 'చికిరి చికిరి' వైబ్‌ను సెలబ్రేట్ చేసుకున్నామని చెప్పేందుకు ఉదాహరణగా నిలిచాయి. ఈ రికార్డ్‌కు కారణమైన హీరోహీరోయిన్లు, నటీనటులు, టెక్నిషియన్లకు థాంక్స్' అంటూ చెప్పుకొచ్చారు.



## రణ్‌వీర్ సింగ్‌కు బిగ్ షాక్!

ఈ సినిమా డిసెంబర్ 5న విడుదలై సంచలనం సృష్టిస్తోంది. కొందరు ప్రశంసలు కురిపిస్తుంటే.. మరికొందరు మాత్రం విమర్శలు చేస్తున్నారు.అయినప్పటికీ 'ధురంధర్' కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. వారంలోనే రూ. 200 కోట్ల క్లబ్‌లో చేరేందుకు సిద్ధమైంది. ఇప్పటివరకు రూ. 180 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన ఈ యాక్షన్ థ్రిల్లర్ మంచి ఆదరణ సొంతం చేసుకుంటుంది. ఈక్రమంలో.. తాజాగా, ఓ షాకింగ్ వార్త బయటకు వచ్చింది. ఈ సినిమాను ఆరు గల్ఫ్ దేశాల్లో ప్రదర్శనను నిలిపివేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బహ్రెయిన్, కువైట్, ఒమన్, ఖతార్, సౌదీ, అరేబియాతో పాటు యూఏఈలోనూ 'ధురంధర్' చిత్రాన్ని బ్యాన్ చేసినట్లు తెలుస్తోంది. అన్ని చోట్ల విడుదల చేయడానికి నిర్మాతలు ప్రయత్నించినప్పటికీ.. అసలు అనుమతులు కూడా లభించకపోవడంతో కొన్ని థియేటర్స్‌కి మాత్రమే పరిమితం చేశారు. అయితే ఈ సినిమాను బ్యాన్ చేయడానికి కారాణం పాకిస్థాన్‌ను వ్యతిరేకంగా తెరకెక్కించడం వల్లే ఆయా దేశాలు విడుదలను అడ్డుకున్నట్లు తెలుస్తోంది. ఇందులో నిజమెంత అనేది తెలియనప్పటికీ ఈ వార్తలు చూసిన వారు కొందరు ఆశ్చర్యపోతున్నారు. మరికొందరు మాత్రం ఆరు దేశాల్లో బ్యాన్ చేసినా రణ్‌వీర్ బాక్సాఫీసును షేక్ చేస్తాడని అంటున్నారు.




## ఇంటిమేట్ సీన్స్ ఒకే.. కానీ లిప్ లాక్ మాత్రం ఆ ఒక్కడికే ఇస్తా



టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇప్పుడిప్పుడే పాపులారిటీ పెంచుకునే వారిలో కుషిత కల్లపు కూడా ఒకరు.2023లో 'నీతోనే నేను' అనే సినిమాతో సినిరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తెలుగులో చంగురే బంగారు రాజా, మనోహరం వంటి సినిమాల్లో నటించింది. 2024లో బాబు అనే మూవీలో కనిపించింది. ఇక ఇటీవల 'చిరంజీవ'లో నటించిన ప్రేక్షకులను మెప్పించింది. త్వరలో '3 రోజెస్' అనే వెబ్‌సిరీస్‌తో రాబోతుంది. ఈ సిరీస్ ను డైరెక్టర్ మారుతి క్రియేటర్ గా వ్యహరించగా నిర్మించారు. మాగీ దర్శకత్వం వహించారు. మరికొన్ని గంటల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, కుషిత కల్లాపు ప్రమోషన్స్‌లో భాగంగా షాకింగ్ కామెంట్స్ చేసింది. బోల్డ్ సీన్స్ చేయడానికి రెడీగా అని యాంకర్ ప్రశ్నించగా.. ఇంటిమేట్ సీన్స్ అయితే ఓకే కానీ లిప్ టూ లిప్ కిస్ సీన్స్ మాత్రం చేయను. లిప్ లాక్ సీన్స్ చేయడానికి ఇంట్లో వాళ్లు ఒప్పుకోరు. అని కాదు అలా నాకూడా ఇష్టం లేదు. యానిమల్‌లో తృప్తి దిమ్రి చేసిన పాత్రకు ఎంత పేరొచ్చినా..నేను మాత్రం అటువంటి క్యారెక్టర్స్ చేయను. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నా. నా మొదటి ముద్దు అయినా హగ్ అయినా నా భర్తకు మాత్రమే ఇస్తాను. ఈ విషయంలో రాజీ పడేది లేదు. సినిమా అవకాశాల కోసం ఎలా పడితే అలా నటించాలనే ఆలోచన నాకు లేదు'' అని చెప్పింది. మరి కుషిత తన మాటకే కట్టుబడి ఉందా? '3 రోజెస్' కోసం రూల్స్ బ్రేక్ చేసిందా? అనేది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. ఇక కుషిత కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు రకరకాల కామెంట్లు చేస్తున్నారు. ఇలా అన్న వారిని ఎంతోమందిని చూశామని.. ఇలాంటివి చెప్పిన వారే బోల్డ్ సీన్స్‌లో రెచ్చిపోతారని ట్రోల్ చేస్తున్నారు.

## 'మోగ్లీ' నటుడి వ్యాఖ్యలు..

### సెన్సార్ బోర్డుకు సారీ చెప్పిన నిర్మాణ సంస్థ

సెన్సార్ బోర్డుపై నటుడు బండి సరోజ్ కుమార్ చేసిన వ్యాఖ్యలపై నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ స్పందించింది. ఈ మేరకు.. సెన్సార్ బోర్డుకు క్షమాపణలు చెబుతూ ప్రకటన విడుదల చేసింది. అనాలోచితంగా నటుడు కామెంట్స్ చేశారని, వాటిని ఉపసంహరించుకుంటున్నామని తెలిపింది. ''మోగ్లీ' సినిమాపై సెన్సార్ బోర్డు ఆఫీసర్ స్పందన గురించి మా నటుడు బండి సరోజ్ అనుకోకుండా వ్యాఖ్యలు చేశారు. సెన్సార్ కార్యక్రమాల పట్ల మాకు గౌరవం ఉంది. సెన్సార్ బోర్డు మార్గదర్శకత్వానికి మేం ఎంతో విలువ ఇస్తాం'' అని పేర్కొంది. రిలీజ్‌కు మద్రాస్ హైకోర్టు 'నో' హైదరాబాద్‌లో బుధవారం రాత్రి జరిగిన 'మోగ్లీ' ఈవెంట్‌లో సరోజ్ ఈ మూవీ సెన్సార్ గురించి మాట్లాడారు. ''ఈ సినిమాలో అసభ్యత లేదు. కానీ, నా నటనను చూసి సెన్సార్ బోర్డు ఆఫీసర్ భయపడిపోయాడు. అందుకే ఈ చిత్రాన్ని 'ఏ' సర్టిఫికెట్ వచ్చింది'' అని పేర్కొన్నారు. ఈ కామెంట్స్ వివాదాస్పదమవడంతో సంస్థ రియాక్ట్ అయింది. రూ.99కే 'మోగ్లీ' టికెట్ రోషన్ కనకాల హీరోగా సందీప్ రాజ్ తెరకెక్కించిన చిత్రమిది. ఇందులో సరోజ్ పోలీసు అధికారిగా నటించారు. సినిమా ఈ నెల 13న విడుదల కానుంది. ఈ నెల 12న ప్రీమియర్ షో ప్రదర్శించనున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని సింగిల్ స్క్రీన్స్‌లో రూ.99కే ఈ సినిమాని చూడొచ్చని చిత్ర బృందం ప్రకటించింది.



# అల్లూరి జిల్లాలో ఘోర ప్రమాదం

- లోయలో పడిన ప్రైవేటు బస్సు.. 9 మంది మృతి
- తక్షణమే సహాయ చర్యలు చేపట్టాలి
- సీఎం చంద్రబాబు ఆదేశం

**వుదయం, చింతూరు :**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ ప్రైవేటు బస్సు అదుపుతప్పి లోయలో పడింది. శుక్రవారం తెల్లవారుజామున చింతూరు-మారేడుమిల్లి ఘాట్ రోడ్డులో రాజుగారిమెట్ట వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 35 మంది యాత్రికులు ఉన్నారు. వీరిలో 9 మంది మృతిచెందారు. మరికొందరికి గాయాలయ్యాయి. మృతుల్లో ఐదుగురు మహిళలు ఉన్నారు. ఘటనాస్థలికి చింతూరు పోలీసులు చేరుకున్నారు. అన్నవరం నుంచి భద్రాచలం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బస్సులోని ప్రయాణికులను చిత్తూరు జిల్లాకు చెందినవారిగా గుర్తించారు. ఘటనాస్థలంలో 3 అంబులెన్స్‌లు, 5 పోలీసు వాహనాలతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రుల్లో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

**రాష్ట్రపతి, ప్రధాని సంతాపం..**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేలు ఎక్స్ గ్రేషియాను ప్రధాని మోదీ ప్రకటించారు.



**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి...**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు మృతి చెందడం బాధాకరమన్నారు. గాయపడినవారిని చింతూరు ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు ఆయనకు తెలిపారు. ఉన్నతాధికారులు తక్షణమే ఘటనాస్థలికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో బాధితులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు.

**ప్రభుత్వం అండగా ఉంటుంది...**

రోడ్డు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బస్సు లోయలో పడి యాత్రికులు దుర్మరణం చెందడం బాధాకరమన్నారు. గాయపడిన వారికి అవసరమైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

**క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి...**

రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసుల నుంచి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

# కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

- సంతాపం తెలిపిన ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులు, రాహుల్, ప్రియాంక
- విచారం వ్యక్తం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి



**ముంబై :** కేంద్ర మాజీ మంత్రి శివరాజ్ పాటిల్ (90) అనారోగ్యంతో కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. శివరాజ్ పాటిల్ లాతూర్ నుంచి ఏడుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. కాంగ్రెస్ సీనియర్ నేత శివరాజ్ పాటిల్ మరణం తనను కలచివేసిందని ప్రధాని మోడీ అన్నారు. ఎక్స్ వేదికగా ఆయన సంతాపం వ్యక్తం చేశారు. 'శివరాజ్ పాటిల్‌జీ మరణం విచారకరం. ఆయన అనుభవజ్ఞుడైన నాయకుడు. ప్రజా జీవితంలో సుదీర్ఘకాలం పాటు ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రితో సహా అనేక హోదాల్లో సేవలందించారు. సమాజ సంక్షేమానికి ఆయన ఎక్కువ ప్రాధాన్యమిచ్చేవారు. కొన్ని నెలల క్రితమే ఆయన నా నివాసానికి వచ్చారు. ఇంతలోనే ఇలా జరగడం విచారకరం. ఓం శాంతి' అని మోడీ రాసుకొచ్చారు. ఇక, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ కూడా శివరాజ్ పాటిల్ మరణానికి సంతాపం తెలిపారు. 1935లో జన్మించిన పాటిల్.. మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించారు. 1991 నుంచి 1996 వరకు లోక్‌సభలో 10వ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2004-2008 వరకు కేంద్ర హోంమంత్రిగా ఉన్నారు. పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్ర పాలిత ప్రాంతం అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలందించారు.

**సీఎం రేవంత్ సంతాపం..**

మాజీ కేంద్ర మంత్రి శివరాజ్ పటిల్ మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. సీనియర్ నాయకుడైన పాటిల్ మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి పెద్ద నష్టం అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. లోకసభ స్పీకర్, కేంద్ర హోం మంత్రి, పంజాబ్ గవర్నర్‌గా పని చేసిన పటిల్ తన దీర్ఘ రాజకీయ జీవితం మొత్తం నైతిక విలువలను, గౌరవాన్ని నిలబెట్టారని ఆయన అన్నారు. పాటిల్ మరణంపై సంతాపం తెలియజేస్తూ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్‌గౌడ్, ఆయన లోకసభ స్పీకర్, గవర్నర్ సహా పలు కీలక పదవులను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.



# నేడు నగరానికి సాకర్ దిగ్గజం మెస్సీ

- నేడు 4 గంటలకు శంషాబాద్ విమానాశ్రయానికి రానున్న అర్జెంటీనా ఫుట్ బాల్ స్టార్
- టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలి: నగర సీపీ
- 2500 మంది పోలీసులతో భద్రత
- 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు

**వుదయం, హైదరాబాద్ :**

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 13న రాత్రి 7గంటలకు ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. 2500 మంది పోలీసులతో భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ మ్యాచ్‌కు టికెట్లు ఉన్నవాళ్లు మాత్రమే రావాలని సూచించారు. 34 ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. 13వ తేదీ సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో, తర్వాత ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో పాల్గొంటారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఖరారయ్యాయి. 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేయనున్నారు.



# గ్లోబల్ సమ్మిట్ చారిత్రాత్మక విజయం

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అభినందన
- ప్రభుత్వ సలహాదారు, క్యాన్సర్ వైద్యుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 విజయవంతంగా నిర్వహించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు అభినందనలు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ చారిత్రాత్మక విజయమని ముఖ్యమంత్రికి రాసిన లేఖలో పేర్కొన్నారు. డీప్‌టెక్, గ్రీన్‌ఎనర్జీ, లైఫ్ సైన్సెస్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌కు అద్దం పడుతుందని, రూ. లక్షల కోట్ల పెట్టుబడులు రావడం ముఖ్యమంత్రి పాలన, స్థిరత్వం, భవిష్యత్తుపైన ఉన్న విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రపంచ వేదికపై తెలంగాణ పోటీ పడటానికి విజన్ 2047 ఉపయోగపడుతుందని, రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, జీవన ప్రమాణాల పెంపు కోసం చేస్తున్న ప్రయత్నాలు హర్షనీయమని డాక్టర్ నోరి దత్తాత్రేయుడు పేర్కొన్నారు. ప్రజారోగ్యంలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి పెట్టుబడులు ఉపయోగపడుతాయని చెప్పారు. క్యాన్సర్ చికిత్సలో తెలంగాణ గ్లోబల్ లీడర్‌గా నిలబడే అవకాశాలున్నాయని అన్నారు. ప్రపంచ దిగ్గజాలను హైదరాబాద్, ఫ్యూచర్ సిటీకి రప్పించి తెలంగాణను భారత దేశ స్టార్టప్‌గా, మానవ వనరుల అభివృద్ధికి తెలంగాణ ప్రపంచ కేంద్రంగా మారుతుందని రేవంత్‌రెడ్డి రుజువు చేశారని అభినందించారు.



# మధ్యాహ్న భోజనం తిన్న 44 మంది విద్యార్థులకు అస్వస్థత

**వుదయం, హైదరాబాద్ :**

మాదాపూర్ చందానాయక్ తండ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. దీంతో విద్యార్థులను కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఆరుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.



**బాగ్‌లింగంపల్లిలో..**

హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ అయిన ఏడుగురు విద్యార్థులు నిలోఫర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రాత్రి భోజనం చేసిన విద్యార్థులు వాంతులు, విరోచనలు, కడుపునొప్పితో బాధపడుతున్నారని, వెంటనే వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించామని గురుకుల పాఠశాల సిబ్బంది తెలిపారు. పిల్లల ఆరోగ్య ప్రస్తుతం నిలకడగానే ఉందని నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తెలిపారు.



# సమ్మక్క సారలమ్మ జాతరకు విస్తృత ఏర్పాట్లు

**మొదటి పేజీ తరువాత..**

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని మేడారం ప్రాంగణాన్ని మహా అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. జాతర కోసం 50 కిలోమీటర్ల పరిధిలో భక్తుల కోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగా కల్యాణి, పూజారులు, ఆర్ అండ్ బీ, ఇంజినీరింగ్ అధికారులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతాం

- ఆత్మహత్యలు చేసుకోవద్దు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్
- ఈశ్వరాచారి కుటుంబానికి పరామర్శ


**వుదయం, హైదరాబాద్ :**

బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతాం.. ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్ సూచించారు. జగద్గిరిగుట్టలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబాన్ని ప్రభుత్వం తరపున మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ చైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ చైర్మన్లు ఈరవత్రి అనిల్, నూతి శ్రీకాంత్, మెట్టు సాయి తదితరులు పరామర్శించారు. ఈశ్వర్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని మహేష్ గౌడ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు.

# 15న బాలు విగ్రహావిష్కరణ

- రవీంద్రభారతి ప్రాంగణంలో ఏర్పాటు
- ఆవిష్కరించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- సినీ సంగీత దర్శకులు, గాయకులచే బాలు సంగీత స్వర నీరాజనం

**వుదయం, హైదరాబాద్ :**



ది మ్యూజిక్ గ్రూప్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాన గాంధర్వుడు పద్మవిభూషణ్ డాక్టర్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ ఈనెల 15వ తేదీ ఉదయం 10 గంటలకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు ఎన్.అచ్యుత రామరాజు, కార్యదర్శి బి.ఎస్. కృష్ణమూర్తి శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, భారత పూర్వ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు పాల్గొని బాలు విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. ఈ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే దానం నాగేందర్, సంగీత నాటక అకాడమి చైర్ పర్సన్ డాక్టర్ అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ గుమ్మడి వెన్నెల, కార్పొరేటర్ పి. విజయారెడ్డి తదితరులు పాల్గొంటారు. బాలు విగ్రహావిష్కరణ అనంతరం రవీంద్రభారతిలో జరిగే సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు. సాయంత్రం 4 గంటలకు పాడుతా తీయగా బాలు నివాళిగా సినీ సంగీత స్వర నీరాజనం ప్రారంభమవుతుంది. ప్రముఖ సినీ సంగీత దర్శకులు కీరవాణి, తమన్, సినీ నేపథ్య గాయకులు, బాలు కుటుంబ

# దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి

- వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ
- జాగ్రత్త మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి
- ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది
- పార్టీ నుంచి వెళ్లగొట్టారు.. కళ్లు చల్లబడలేదా?
- జాగృతి ఆధ్యక్షురాలు కవిత ఫైర్



**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

కాంగ్రెస్‌తో అంటకాగుతున్నట్లు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. వెకిలి చేష్టలు చేస్తున్న గుంట నక్కలూ.. జాగ్రత్త అని ఆమె హెచ్చరించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడా రు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలపై ఆమె స్పందించారు.

**క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తా..**

"కేసీఆర్‌తో పాటు ఎవరినైనా ఒక్క పనైనా అడిగామా? దమ్ముంటే నా ఆరోపణలకు సమాధానం ఇవ్వండి. నాకు ఎవరితోనూ అవగాహన లేదు.. వ్యాపారాలు లేవు. మాధవరం కృష్ణారావుకు నోటీసులు పంపుతున్నా. వారంలో క్షమాపణ చెప్పకపోతే కోర్టుకు ఈడుస్తాను. ఏవీరెడ్డితో పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి భూలావాదేవీలు ఉన్నాయి. శ్రీనివాస్‌రెడ్డి నిరంతరం కేటీఆర్ వద్ద ఉంటారు. ఆయన ఎవరి బినామీనో చెప్పాలి. మాధవరం కృష్ణారావు చాలా చిన్న వ్యక్తి. ఓ గుంట నక్క ఆయన వెనక ఉండి ఆడిస్తోంది. కృష్ణారావు బాధితులు చాలామంది నాకు ఫోన్లు చేస్తున్నారు. ప్రణీత్, ప్రణవ్ కంపెనీల్లో కృష్ణారావు కుమారుడు డైరెక్టర్. ఆ కంపెనీల విల్లాలన్నీ కబ్జాల్లో కట్టినవే. వెంచర్ మధ్యలోని 10 ఎకరాల చెరువు 6 ఎకరాలకు ఎలా తగ్గింది? సీఎం రేవంత్‌రెడ్డి, హైడ్రా ఆ చెరువు సంగతి చూడాలి. కేటీఆర్ మంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పేరిట చెరువునే మింగేశారు.

**దేవుడి దయతో సీఎం అవుతా..**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో నాకు సంబంధం లేదు. ఎంపీగా ఉన్నప్పుడు దిల్లీ, నిజామాబాద్‌కే పరిమితమయ్యా. పార్టీ నుంచి వెళ్లగొట్టారు కదా.. ఇంకా కళ్లు చల్లబడలేదా? హిల్ట్ పాలసీకి బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే.. కాంగ్రెస్ ద్వారాలు తెరుస్తోంది. నాతో పాటు నా భర్తపై బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తోంది. గత ప్రభుత్వంలో చాలా తప్పిదాలు జరిగాయి. దేవుడి దయతో నేను ముఖ్యమంత్రి అవుతాను. 2014 నుంచి జరిగిన అన్ని అన్యాయాలను వెలికితీస్తాను'' అని కవిత వ్యాఖ్యానించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు స్వల్ప రెమ్యూనరేషన్

- ఈసీఐ, రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తుంగలో తొక్కిన పంచాయతీరాజ్ శాఖ
- రాష్ట్రవ్యాప్తంగా మండిపడుతున్న ఉపాధ్యాయులు!
- తక్షణమే సవరించాలని టీఎస్‌యూటీఎఫ్ డిమాండ్

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాత్రింబవళ్లు కష్టపడి, 10 రోజుల పాటు (8 రోజుల పోలింగ్ + 2 రోజుల శిక్షణ) విధులు నిర్వహించిన వేలాది మంది ఉపాధ్యాయులు, అధికారులకు స్వల్ప మొత్తం రెమ్యునరేషన్ నిర్ణయించడం ద్వారా పంచాయతీరాజ్ శాఖ తీవ్రమైన అవమానానికి గురిచేసిందని, ఈ చర్యను తెలంగాణ రాష్ట్ర యూనైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులుగా పనిచేసిన ఉద్యోగులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన రేట్ల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించకుండా భిక్ష వేసినట్లు రోజుకు రెండు వందలకంటే తక్కువగా నిర్ణయించడం పట్ల ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. 10 రోజులకు గాను స్టేజ్-1 రిటర్నింగ్ అధికారికి 3,500, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారికి రూ.2,200, స్టేజ్-2 రిటర్నింగ్ అధికారికి రూ. 2,000 చొప్పున అందజేయనున్నారు. ఫలితంగా గురువారం పూర్తయిన మొదటి విడత ఎన్నికల్లో పలు గ్రామ పంచాయతీల్లో ఉపాధ్యాయులు ఈ రెమ్యూనరేషన్ ను తిరస్కరించారు. కొన్ని జిల్లాల్లో ఆ రెమ్యునరేషన్ కూడా ఇవ్వలేదు. దాంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనయ్యారు. మిగిలిన రెండు దశల ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగాలంటే.. ఇప్పటికే విధులు పూర్తి చేసిన వారికి తేడా మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చావ రవి, ఎ.వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు, ఇంకా పంచాయతీ రాజ్ ముఖ్య కార్యదర్శికి, పంచాయతీరాజ్ డైరెక్టర్‌కు మెమోరాండం సమర్పించినట్లు వారు తెలిపారు.

# పెరిగిన చలి తీవ్రత

**వుదయం, హైదరాబాద్ :**

తెలంగాణ వ్యాప్తంగా చలిపులి పంజా విసురుతోంది. ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలుల వల్ల రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు పడిపోయినట్లు వాతావరణ శాఖ అధికారిణి శ్రావణి తెలిపారు. ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాల్లో చలి గాలుల ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. శుక్రవారం, శనివారం శీతల, అతి శీతల పవనాలు వీచే అవకాశం ఉన్నందున ఉత్తర, పశ్చిమ, ఈశాన్య జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు చెప్పారు. ఎల్లుండి నుంచి పొగ మంచు పెరిగే అవకాశం ఉందన్నారు. శీతల గాలులు, పొగ మంచు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# సిట్ ఎదుట లొంగిపోయిన ప్రభాకర్‌రావు

**వుదయం, హైదరాబాద్ :**



ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావు సిట్ ఎదుట లొంగిపోయారు. శుక్రవారం ఉదయం జూబ్లీ హిల్స్ పీఎస్‌కు ఆయన వెళ్లారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన సిట్ ఎదుట హాజరయ్యారు. వారం రోజుల పాటు ప్రభాకర్‌రావు కస్టోడియల్ విచారణకు సుప్రీంకోర్టు గురు వారం అనుమతి ఇచ్చింది. దాని తర్వాత వచ్చి న రిపోర్టుపై మళ్లీ విచారణ చేస్తామని పేర్కొం ది. ఆయనకు భౌతికంగా ఎలాంటి హాని జరగకుండా చూడాలంది. చట్ట ప్రకారం దర్యాప్తు చేయాలని ఆదేశించింది.

# ఓపెన్ డేకు భారీ స్పందన

- గ్లోబల్ సమ్మిట్‌కు భారీ సంఖ్యలో సందర్శకుల తాకిడి
- ఆసక్తికరంగా ఎమర్జింగ్ టెక్నాలజీస్ అంశంపై సదస్సు

**వుదయం, హైదరాబాద్ బ్యూరో :**

ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనే థీమ్‌తో కొనసాగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఓపెన్ డేకు మూడో రోజు శుక్రవారం వేలాది మందితో కిటకిటలాడింది. "రియల్ లైఫ్‌లో రిజిలియెన్స్" అనే అంశంపై ప్రారంభమైన నేటి సెషన్‌కు నగరంలోని పలు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు హాజరై చర్చలో పాల్గొన్నారు. ఈ చర్చలో, వేగంగా మారుతున్న టెక్నాలజీ ప్రపంచంలో రిజిలియెన్స్ యొక్క ప్రాముఖ్యత, వ్యక్తిగత, వృత్తి పరంగా ఎదురయ్యే ఒత్తిడులు, సవాళ్లను ఎదుర్కోవడం, కొత్త మార్పులకు త్వరగా అలవాటు పడే నాయకత్వ నైపుణ్యాలు, ఏఐ, ఎంఎల్ వంటి ఆధునిక సాంకేతికతల నేపథ్యంలో భవిష్యత్ సిద్ధత, యువతలో గ్రోత్-మైండ్‌సెట్, సమస్య పరిష్కార దృష్టికోణాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చ జరిగింది. ఈ సదస్సులో జి.సత్యనారాయణ, మాజీ చైర్మన్, ఉడాయ్; మాజీ ఐఏఎస్, జితేంద్ర పుచ్చ, చీఫ్ డెలివరీ ఆఫీసర్, మాస్టెక్ డిజిటల్, శ్రీనివాస్ అత్రేయ, సీటీఓ, అవికా, క్వాలీస్ సీఈఓ కిషోర్ ఉప్పలపాటి పాల్గొన్నారు. ఈ సెషన్‌లో ముఖ్యంగా ఆకర్షణీయమైన అంశం విద్యార్థుల అద్భుతమైన పాల్గొనడం. వేలాది మంది మధ్య జరిగిన ఈ చర్చలో విద్యార్థులు ఎంతో చురుకుగా ప్రశ్నలు అడిగారు, ప్యానెల్‌తో మమేకమయ్యారు.









ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు ఈ సదస్సు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏరోస్పెస్, మూసీ రివర్ డెవలప్మెంట్, హ్యాండీ క్రాఫ్ట్స్, టూరిజం, ఎడ్యుకేషన్, కరీంనగర్ ఇక్కత్, ఫిలిగ్రి,చేర్యాల పెయింటింగ్స్, సైబర్ క్రైమ్ చేదనలో ఉపయోగించే పలు ఆధునాతన పరికరాలు,డ్రోన్స్ , రోబో తదితర 27 కు పైగా స్టాళ్లను సందర్శకులు అత్యంత ఆసక్తిగా తిలకించారు. ప్రధానంగా, ఆధునిక పరికరాలు, వైమానిక అంశాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. కాగా, రేపు చివరి రోజైన శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటలవరకు ఈ గ్లోబల్ సదస్సు ను సందర్శించవచ్చని ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం నాడు అగ్రికల్చర్, రురల్ ట్రాన్స్‌ఫార్మేషన్, ఫార్మర్స్ రైసింగ్ అనే అంశంపై సదస్సు జరుగుతుందని ఆ ప్రకటనలో వెల్లడించారు. శుక్రవారం దాదాపు ఆరువేలు పైగా హాజరు కాగా వీరిలో ఐదు వేళా మంది విద్యార్థులు, వెయ్యి మంది ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.